

ంధ్రసచిత్ర
వార
పత్రిక
9-1-70
Geetha
40
పైసలు
20497
SARASWATA NIKETANAM
VETAPALEM


భాస్కర్ పిక్చర్స్
బందిపోటు భీమన్న
నిర్మాత
దోనేపూడి బ్రహ్మయ్య.
దర్శకత్వం
ఎం. మల్లిఖార్జునరావు
ఆంధ్ర: విజయ పిక్చర్స్. సీడెడ్: నవభారత్ ఫిలింస్. నైజాం: దివ్యరత్నా కంబైన్స్
చూచి ఆనందించండి!
VIJAYA
Roophala

పై వారమే!

సంక్రాంతిప్రత్యేకసంచిక

★

సరికొత్త సినిమా బాలట్ పోటీ

రు. 3250 లు బహుమతులు!

★

తెలంగాణా వ్యాసరచన పోటీ

ఫ లి తా లు!

★

సినిమా తారల వ్యాసాలు

★

కార్టూన్‌లు-ఇంకా ఎన్నో ఇతర ఆకర్షణలు!

ఎక్కువ పేజీలు : వెల మామూలే

ఉత్తరాలు

క థ లు

19—12—69 సంచికలో 3 కథలు బాగున్నాయి. 2 సీరియల్స్ చాలా బాగున్నాయి. వారం ఎప్పుడు వస్తుందా, పత్రిక ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూవుంటాము.

శ్రీమతి సుబ్బలక్ష్మి [శ్రీకాకుళం]

సీ రి య ల్

ఈ మధ్య పత్రికలో ప్రచురిత మవుతున్న రెండు సీరియల్స్ రెండు ఆణిముత్యాలు.

'మనుషులు—మమతలు' నవల పవిత్ర ప్రేమానురాగాలకు నిలువుటద్దం, అన్నా—చెల్లెళ్ళ మమకారానికి మార్గదర్శిని.

జయలక్ష్మిగారి 'లలిత' సీరియల్ చదివేటప్పుడు మాకు కలిగే అనుభూతి వర్ణనాతీతం. కన్నవారి గుండెల మీది బరువును తొలగించటానికి, తనవల్ల చెల్లెళ్ళ కేలాంటి అపకారం కలగకూడదనే వుద్దేశంతో తన సుఖాన్ని కేదించి రెండవ పెళ్ళికి అంగీకరించిన లలిత పాత్ర కన్యలోకానికి మణిపూస. ఓర్పు, సహనం లలితకు పెట్టని ఆభరణాలు.

మేకా సావిత్రీదేవి [సికింద్రాబాద్]

* * *

"మనుషులు— మమతలు," "లలిత" సీరియల్స్ చాలా బాగున్నవి. పిశుపాటి ఉమామహేశ్వరమ్‌గారు రచించిన 'దాలిగుంట' కథ చదువుతుంటె కన్నులకు కట్టినట్లుగా వున్నది. ఈ పత్రికలో కెల్లా ఈ కథ చాలా బాగున్నది. 'ఎంకిగాడు దందాలు' కథ ముగింపు చాలా బాగున్నది.

కార్టూన్లు 28, 39, 37వ పేజీలలోవి ఇంతకు మునుపు ప్రచురింపబడినవే.

ఆత్మకూరి మోహనరావు [ధీరాం]

* * *

ఆశాపరేఖ్ ముఖ చిత్రంతో వెలువడిన 19 వ తేది పత్రికలో 'ఎంకిగాడి దందాలు' కథ చదువుటకు చాలా తమాషాగా ఉంది.

ప్రస్తుతము సీరియల్‌గా ప్రచురించుచున్న యలమంచిలి ఝాన్సీలక్ష్మిగారి 'మనుషులు—మమతలు' చాలా బాగుంది. కానీ రచయిత్రిగారు చిన్న పొరబాటు వ్రాశారని తెలుపుటకు చింతిస్తున్నాము.

శ్రీ కాంత్ అనూరాధతో కూడా మాధవి యింటికి వచ్చినప్పుడు 'యింత మధుర స్నేహము ఉన్నదని ఎప్పుడూ చెప్పనే లేదేమిటి? అనూరాధా ?' అంటాడు. అంత పరిచయము లేని మాధవికి అమెరికా నుండి నెక్లెస్ ఎలా తేగలిగినట్లు ? అదీ గాకుండా అంతకు ముందే మాధవి అనూరాధ యింట్లో ఉండి చదువుకున్నప్పుడు శ్రీ కాంత్‌తో పరిచయమున్నట్లు రచయిత్రిగారే తెలిపియున్నారు.

రచయిత్రిగారు ఈ చిన్న పొరబాటును గమనించ ప్రార్థన.

శాంత, అమృత [మదరాసు]

ముఖచిత్రం

నా అభిమాన నటి ఆశాపరేఖ్ ముఖచిత్రం యీ వారం [19–12–69] నిండుదనాన్ని యిచ్చింది. ఉమెన్ గారి కార్టూన్లు యీమధ్య మరీ పసందుగా వుంటున్నాయేమండి. యీవారం కథలన్నీ బాగున్నాయి.

హరికిషన్ ప్రసాద్ [స్తంభంపల్లి]

సినిమా

26.12.69 సంచికలో హుబ్లీ నుండి శ్రీ సత్యనారాయణగారి లేఖ చూశాక, యీ వుత్తరం వ్రాయాలని పించింది. 'భారతీయ సంస్కృతి, గ్రంథాల విషయం తారలు చెబితే తెలుసుకునేంతగా, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రేక్షకులు వెనుకబడి లేరు' అన్నారు.

క్షమించాలి. అజ్ఞానిని. భారతీయ సంస్కృతి అంటే యేమిటో నాకు తెలీదు. యెవరి వద్ద నుంచి తెలుసుకోమంటారు. నూరు పేజీలు లేని 'పుథూ బుక్స్' ఆరు రూపాయిల ఖరీదు పెట్టినా, కాపీలు యెగిరిపోతున్నాయి. నిర్నిద్ర దీక్షతో ఆ పుస్తకాలను చదువుతున్న సంస్కార వంతుల వద్ద నేర్చుకోమంటారా?

కుచల కుమారి, జ్యోతి వంటి నర్తకీ మణులు వెనుకబడిపోయి, విజయలలిత, జ్యోతిలక్ష్మి వంటి నర్తకీమణులు వెలిగి పోతున్నారు. వాళ్ళు డాన్స్ చేసినప్పుడల్లా చప్పట్లు కొట్టి యీలలు వేసే భరత కళారసికుల నుంచి నేర్చుకోమంటారా?

రెండు రూపాయిల టిక్కెట్లతో ఒక్కసారి చూసే హైక్లాస్ ప్రేక్షకులు సినిమారంగాన్ని పోషించడం లేదనీ, రెండోసారి చూసే పావులా ప్రేక్షకులే పోషిస్తున్నారనీ విజ్ఞులకు తెలియనిది కాదు.

కమిటీల విషయం తెలియని వివేకవంతుడు వుంటాడంటే నమ్మను.

'నటీనటులకి యిష్టం లేకపోతే తప్పుకొంటారు' అన్నారు. నిజమే! కాని, మహేష్‌గారి 'ముగ్గురు మూర్ఖులు' చెప్పిన కథను గుర్తు చేసుకోండి!

ఉత్తరాలు

దేశంలోవున్న యిన్ని ఫిలింఫాన్స్ అసోసియేషన్లను ఒక్కసారి తల్చుకోండి! ఏయన్నార్, ఎన్టీ ఆర్ వంటి వాళ్ల నోటినుంచి 'ముద్దు' గురించి— ఒక్కమాట వస్తే దాని ప్రభావం యెంత వుంటుందో ఆలోచించండి! అయినా, అటువంటి మహాభిమానులు, మహామహాభిమానుల యిష్టాయిష్టాలను బట్టే సినిమారంగం మారిపోతూంది! మనం నిస్సహాయులమే!

కాని, సంస్కృతీ గ్రంథాల విషయం— పాఠక సోదరులే యోచించండి?

సి. రవిశర్మ, [విశాఖ]

* * *

ఉత్తరాల శీర్షికకు రాసేవాళ్ల ఉత్తరాలలో, చాలా మంది [ఒక్కొక్క ఉత్తరంలో చాలా చోట్ల కూడా] "మీ [మా] పత్రిక" అని రాస్తున్నారు. ఆ పత్రికమీద ఎంత అభిమానము, గౌరవమూ ఉండనివ్వండి, ఉత్తరాలలో ఈ మాదిరి ప్రయోగాలు ఏమీ బాగుండవు. చదివేందుకుగాని, వినేందుకుగాని ఇంపుగా ఉండవు. అలా వ్రాస్తేనేగాని ఉత్తరం అచ్చు అవదేమో నన్న భయమా? పత్రిక ప్రొప్రయిటర్లది ఆ పత్రిక. టెక్నికల్‌గా చూస్తే అందులో జీతం మీద ఉద్యోగం చేసే వాళ్లది కూడ కాదా పత్రిక, ఇక పాఠకుల సంగతా? నలభై పైసలిచ్చి వారపత్రిక కొనుక్కున్న వాళ్ళు ఆ ఒక్క కాపీకి సొంతదారులు, ఆ కాపీ వాళ్లది. అంతేకానీ, ప్రతి ఉత్తరంలోనూ "మీ [మా]" పత్రిక" అని రాస్తూ ఉంటే చదివేందుకు అసహ్యము వేయడం తప్ప ఎవరికీ ఏమీ గౌరవం కాదు.

వి. ఎస్. రావు, [బొంబాయి]

తుఫానులు - కేంద్రసహాయం

ఈ సంవత్సరం రెండుసార్లు వచ్చిన తుఫాను వల్ల, మన రాష్ట్రంలో ఎంత నష్టం వచ్చిందో తెలిసినదే కదా! మొన్న వచ్చిన తుఫాను లోగడ దానికంటే ఉధృతమైనది, అపార జన, ఆస్తి నష్టాన్ని కలిగించినది. పైరులు నాశనమై, నోటి యందు వుంచుకున్న సిద్ధాన్నం తుడిచి పెట్టుకు పోయింది. తమ కష్టానికి ఫలితం దక్కలేదని విచారిస్తున్న రైతుల కళ్ళ నుండి కారుతున్నది కన్నీరు కాదు, రుధిరాశ్రువులు. ఇంత జరిగినా, కేంద్ర సహాయం మనకి లభ్యం కాలేదు. యింతవరకూ దీనికి ప్రభుత్వంవారు బాధ్యులు కారా? ప్రజల కష్టసుఖాలకోసం పొరుగు రాష్ట్రమైన మద్రాసు ప్రభుత్వం లక్షలకి లక్షలు కేంద్ర సహాయం పొందుతూ వుంటే, మన ప్రభుత్వం చేతకానట్లు వూరుకొనుట క్షంతవ్యము కాదు.

—ఎ. ఎస్. వి. ఎల్. నరసింహాచారి, మైసూర్.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 9—1—'70
శ్రీ సౌమ్యనామ సం॥ పౌషమాసం శుద్ధ విదియ
సంపుటము: 63 సంచిక: 17

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్


సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక



ఈసత్కారానికి అర్హత ఎవరికి వుంది?
1970
నేను కాంగ్రెసు మనిషిని
అహ్మదాబాదు వెళ్ళాను
బొంబాయీ వెళ్ళాను
తప్పేమిటి? ఇద్దరివల్లా నాకు లాభించింది!
నేను బలవంతుడ్ని
నేను బలవంతుడ్ని
కాసుకో అంటే కాసుకో!
బొంబాయిలో కొత్తకాంగ్రెసు సమావేశం
వాళ్ల కీచులాట అయి పోయింది.

అధికారంలో ఉన్న కాంగ్రెసు మేధావుల సూచనలు...

(ఈ లేఖ 23 డిసెంబరునాడు రాసి పంపినది)

అధికారంలో ఉన్న కాంగ్రెసు వర్గంవారి ఎన్నిక పథకం వివరాలు కొన్ని వెలువడ్డాయి.

రెండుసార్లు ఓడిపోయిన పండితులు

ఆర్థిక వర్గంలో కొందరు ప్రముఖులు ఉన్నారు. దానికి అధ్యక్షులు మాజీ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా. వారు రెండుసార్లు వరుసగా ఎన్నికలలో ఓడిపోయారు. మిగతావారిలో చెప్పుకోతగ్గవారు స్టేట్‌మంత్రులు శ్రీయుతులు భగవత్‌ఝా అజాద్, వి. సి. శుక్లా, పి. సి. సేఠీలు, ఇంకా, మాజీ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లలో ఒకరు శ్రీ పి ఎన్. ధార్, పారిశ్రామిక లయిసెన్సుల కమిటీలో ఒక సభ్యులు, ప్రొఫెసర్ హెచ్. కె పరంజిపయి డా మర్రి చెన్నారెడ్డి [ఎన్నిక రద్దు అయిన ఒక కేంద్రమంత్రి] మహారాష్ట్ర మాజీ మంత్రి శ్రీ డి. సంజీవయ్య, యువతురుష్కులు శ్రీయుతులు మోహన్‌ధారియా, చంద్రశేఖర్‌లు [ఎన్నికలలో ప్రజల నిర్ణయాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నించినవారు] ఉన్నారు. కొందరు సభ్యులు దానిని 'ఆర్థిక ఇవే' అనతగ్గ శాఖలు అన్నారు. తాత్కాలిక అధ్యక్షులు శ్రీ సి. సుబ్రమణ్యంగారు నివేదిక గాఢానుశీలన తర్వాత తయారయినది కాదను కున్నారుట. కాని, తమ కార్యాచరణ సంఘం వారు అనుసరించ తగ్గ విధానాన్ని సూచిస్తుంది అనుకున్నారుట.

ముందుమాట

నివేదిక ముందుమాట ముఖ్యమయినది. "పార్టీ తన వాగ్దానం నిలబెట్టుకొనక లేకపోవడం వల్ల ప్రజాబాహుళ్యంలో నిరాశ, నిస్పృహ ఏర్పడ్డాయి; నాల్గవ సార్వత్రిక ఎన్నికల తర్వాత ఈ విషయం బాగా స్పష్టం అయిపోయింది. కొన్ని ముఖ్యమయిన పథకాలని అమలు పరచడం అతి ముఖ్యమని పార్టీ గ్రహించింది. ఈ సందర్భంలోనే 1967 జూన్‌లో కాంగ్రెసు కార్యాచరణ సంఘం వారు ఒక 10—సూత్రాల ఆర్థికపథకాన్ని ఆమోదించారు. ఈ పథకం అమలు పరచాలన్న కోరిక ప్రబలంగానే ఉంటూ వచ్చింది. ఫరీదాబాద్‌లో గట్టిగా వినబడింది. బెంగుళూరులో ప్రధానమంత్రి కార్యాచరణ సంఘం ముందు ఉంచిన ఆర్థిక విధాన స్వరూపాన్ని ఆమోదించడం జరిగింది.

"అయితే బెంగుళూరు తర్వాత ఏర్పడిన పరిణామాలు పార్టీలో కొందరు ఆర్థిక సాంఘిక సంస్కరణలో అడ్డు పడ్డారని తెలిపివేశాయి. వీరి సవాలుని ఎదుర్కొని గెలవాలంటే పార్టీని ఎదుర్కొంటున్న సమస్యని బాగా అర్థం చేసుకొని పరిష్కారాల కోసం వెతకాలి మన ఆర్థిక పథకాలు ప్రజలకి అర్థం కానప్పుడు వారిలో ఉత్సాహం కలుగదు.

తీవ్ర సమస్యలు

"మనదేశంలో పేదరికం, నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉంటున్నాయి. ఆదాయం సంపదలని పంచకపోతే ఆర్థికాభివృద్ధి చురుకుగాసాగదు. అసలు ప్రజల నిర్మాణాత్మక సహకారం పొందాలంటే, అభివృద్ధి కోసం కష్టాలని సహించే ఓర్పు కలిగించాలంటే పయిన చెప్పిన పద్ధతి చాలా అవసరం."

బొంబాయి సమావేశానికి నాందిగా శ్రీ సి. సుబ్రహ్మణ్యం 'పేదరికాన్ని వదిలెయ్యి'మనే ఉద్యమం లేవదిస్తామన్నారు.

రాజ్యాంగం సవరణ?

ఆర్థిక సంఘంవారి సూచనలో పోకలు విన్నో ఉన్నాయి. దాని మూల సిద్ధాంతం మాత్రం రాజ్యాంగం సవరణకి సంబంధించినది. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులలో ఒకటయిన ఆస్తి హక్కుని వాడి కొందరు తిరోగమనవాదులు అభివృద్ధిని ఆపుతున్నారనేదే ఈ సిద్ధాంతం సారాంశం. 'ఆస్తి హక్కు' ప్రాథమిక హక్కుగా ఉండకుండా రాజ్యాంగాన్ని సవరించడం అత్యవసరం, అని అధికారంలో ఉన్న కాంగ్రెసు వర్గం మేధావులు కొందరు అంటున్నారు.


రాజ్యాంగాన్ని ఈ విధంగా మార్చాలంటే ప్రజల అనుమతి కావాలి. ఈ మార్పుని ప్రధానమంత్రి తమ ఎన్నిక నినాదంగా వాడవచ్చునని కొందరు సూచిస్తున్నారు.

సుంకాలు

సుంకాలని గురించి ఆర్థిక సంఘంవారు చేసిన సూచనలు ఈవిధంగా ఉన్నాయి—

"ప్రస్తుతం ఒక వ్యక్తి విడివి సుంకం విధిస్తున్నారు. దానివల్ల ఎందరో పన్నులు ఎగకొడుతున్నారు. సుంకం కుటుంబం అంతటిమీదా ఉండాలి—భర్త, భార్య, పిల్లలు ఒకే ఇంట్లో ఉన్నట్లయితే.

"ఆదాయం పన్ను ఆదాయం ఎటువంటిదో చూసివెయ్యాలి. 'వ్యర్థ' అమ్మకం హక్కులు



ఉన్న వారి ఆదాయం కష్టపడి పనిచేసేవారి ఆదాయంతో సమానం కాదు.

"జీతాలేకాక ఇతర సౌకర్యాలు కొన్ని ఉంటాయి [కారు, వసతి, వైద్యవ్యయం వగయిరా] వీటిని కూడా మరింత ఇన్‌కమ్ టాక్స్ కిందకి తీసుకు రావాలి.

"ఆస్తి సుంకం కోసం వ్యవసాయం చేసే వేలని కూడా లెక్కలోకి తీసుకుకోవాలి. ప్రస్తుతం అమలులో ఉన్న మినహాయింపులు ఎన్నిటినో రద్దు చెయ్యాలి.

"ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు మొదలయిన అవసరమయిన సామగ్రి మీద ఎక్సయిజు పెంచాలి.

"పెట్టుబడి మీద సుంకం ఉండాలి. పెట్టుబడి అధికం అయినకొద్దీ సుంకం రేటు పెంచాలి. అంతేకాక, ఆస్తి, రొక్కం, షేర్లు, ఆభరణాలు, నగలు మొదలయిన వాటి మీద కూడ విధించాలి. వ్యవసాయానికి సంబంధించిన ఆస్తిమీద కూడా విధించాలి. 5 లక్షల రూపాయల దాకా మినహాయింపు ఇవ్వవచ్చు. [పరిపాలన తేలిక కావటానికి ఇది తోడ్పడుతుంది.] 25 శాతంతో మొదలయి 90 శాతం దాకా పెరగాలి."

అప్పు —అర్హత

ఇక అప్పు అర్హతని గురించి ప్రధానమంత్రి చెప్పిన దానిని బలపరుస్తూ ఆర్థికసంఘం ఈ విధంగా సూచనలు చేసింది.

"ఆస్తి ఉన్న కొద్దీ అప్పు అర్హత ఎక్కువ అవుతుందనే సిద్ధాంతం పాతకాలపుది. ఇకమీద విజాయితీ, సామర్థ్యం వీటిని చూసే అప్పులు ఇవ్వాలి. అంతేకాక అప్పు ఎందుకో కూడా పరిశీలించాలి.

"కంపెనీల మధ్య అప్పులని రద్దు చెయ్యాలి. మిగిలిన కొన్ని బాంకులని కూడా జాతీయం చెయ్యాలి. విదేశీ బాంకులని జాతీయం చెయ్యటం వీలవుతుందా పరిశీలించాలి.

"వీలయినంత త్వరలో జనరల్ ఇన్‌షూరెన్సుని జాతీయం చెయ్యాలి.

"ఫార్వర్డ్ ట్రేడింగ్' స్పెక్యులేషన్'—వీటిని రెండింటినీ నిషేధించాలి.

పారిశ్రామికాభివృద్ధి మంత్రి అభిప్రాయాలు లోక ప్రసిద్ధమయినవి. వాటిని అనుసరించి ఈ క్రింది సూచనలు వెలువడ్డాయి—

"విదేశీ ప్రయివేటు పెట్టుబడి పరిశ్రమకి సంబంధించిన సందేహాలని నివృతి చేసే సవరణలని పరిశ్రమలకి సంబంధించిన విధానంలో చెయ్యాలి. ప్రజల నిత్యావసరాలకి సంబంధించిన ఉత్పత్తిలో విదేశీ పరిశ్రమలని పెట్టుబడి చెయ్యనివ్వ రాదు.

"సాంకేతిక విజ్ఞానం దేశంలో లభ్యమయ్యేప్పుడు విదేశీ వాణిజ్య సహకారాన్ని అనుమతించ రాదు.

ఈక్విటీ

"ఏ ప్రయివేటు సంస్థలో నయినా ప్రభుత్వం లేక ప్రభుత్వ రంగంలోని ఆర్థిక సంస్థలు ఈక్విటీ షేర్లు కొన్నట్లయితే ఆ ప్రయివేటు సంస్థని జాతీయం చెయ్యాలి.

ప్రభుత్వ రంగంలో ఉన్న ఫాక్టరీలు ప్రజల నిత్యావసరాలకి కావలసిన వస్తువులని ఉత్పత్తి చెయ్యాలి.

ప్రయివేటురంగంలో కొన్ని పరిశ్రమలకి లాభాలు వస్తున్నాయి కాని వాటి నిర్వహణ సమర్థంగా లేదు. ఉదాహరణకి, మోటారుకారు పరిశ్రమలు. వాటిని జాతీయం చెయ్యాలి. ఈ విధంగా రవాణా సౌకర్యాలని కూడా పెంచవచ్చు.

కంపెనీలలో ప్రతి ఉద్యోగికీ ఒక నెల జీతం, లేక బోనస్ [ఏది ఎక్కువయితే అది] విలువకి ఈక్విటీ షేర్లు కొనుక్కునే అవకాశం కల్పించాలి.

వెలలు

ప్రభుత్వరంగం పరిశ్రమలలో ఉత్పత్తి అయ్యే వస్తువుల వెలలని మొత్తంమీద ఆ పరిశ్రమల లక్ష్యాలని బట్టి నిర్ణయించాలి.

బొకారో ఉక్కుమిల్లు నిర్మాణం, రాంచీ కర్మాగారం సంస్కరణ, హిందుస్తాన్ ఉక్కుకంపెనీ సంస్కరణలతోబాటు అత్యవసర కార్యం కింద పరిగణించబడాలి.

జాతీయం — నిర్వహణ

జాతీయం చేసి టీ తోటల నిర్వహణని మెరుగు చెయ్యాలి. ఉత్పత్తి, పెంపకంతో బాటు, టీ తోటలలో పనివారి పరిస్థితిని అభివృద్ధి చెయ్యాలి.


ప్రభుత్వరంగం పరిశ్రమల నిర్వహణని పార్లమెంటరీ కమిటీలు కనిపెడ్తూ ఉంటాయి. కోటి రూపాయల పయిన పెట్టుబడి ఉన్న ప్రయివేటు కంపెనీల అన్నిటిమీదా పరిశీలన జరిపే సంస్థలని ఏర్పాటు చెయ్యాలి.

దిగుమతులు - ఎగుమతులు

1970 కి దిగుమతులన్నిటినీ జాతీయం చెయ్యాలి. 1974 కి ఎగుమతులని జాతీయం చెయ్యాలి. జనుము, టీ — వాటితో ఈ జాతీయ కార్యక్రమం ప్రారంభం కావాలి.

గ్రామీణ పునరుద్ధరణ పథకాలు—

1970 కి మధ్యవర్తులే ఉండరాదు. కౌల్దారీ పద్ధతి రద్దు కావాలి. పొలాలు ఒక కుటుంబం



మహాత్మాగాంధీని ఎలా మరిచిపోగలం!

1969 మహాత్మాగాంధీ శత జయంతి ఉత్సవాల సంవత్సరం. డిసెంబర్ 24 నాడు లోక్‌సభవారు గాంధీగారికి జోహారులు అర్పించారు.

1969 నిజంగా గాంధీ గారి పేరుని గుర్తుకి తెచ్చే సంవత్సరం.

మహాత్మ గాంధీకి మద్యపాన నిషేధంపట్ల ఎంతో విశ్వాసం. 1969 లో 'ఆంధ్ర ప్రదేశ్'లో మద్యపాన నిషేధాన్ని తొలగించారు.

మహాత్మాగాంధీ అహింసా సిద్ధాంతాలని బోధించారు. 1969 లో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పమీద మరికొందరు కాంగ్రెసువారు చెయ్యి చేసుకున్నారు. ఇక అహమ్మదాబాదు మతకలహాలు, తెలంగాణా ఉద్యమంలో ఎందరో అమాయకుల ప్రాణాలు తీసిన హింస — వీటిని గురించి వేరే చెప్పనవసరం లేదు! చివరికి 1969 చివరి నెలలో ఇద్దరు పార్లమెంటు సభ్యులు కలియబడ్డారు...

మహాత్మాగాంధి సత్యం అన్నిటికన్నా గొప్పది అన్నారు దేశ రాష్ట్రపతి ఎన్నికలో ప్రధానమంత్రి, ఆమె అనుచరులు చేసిన ఆరోపణల సంగతి అలాగ ఉంచి నీలం సంజీవరెడ్డిగారి నామినేషన్ కాగితాలమీద కాంగ్రెసు పార్టీ నాయకురాలు సంతకంపెట్టి తర్వాత శ్రీ వి. వి. గిరి గారి తరపున కృషి చెయ్యటం అనేది గాంధీగారి పేరు మనకి మరొకసారి గుర్తుకి తీసుకురాక మానదు!

శ్రీ టి. టి. కృష్ణమాచారి కొన్ని ఆరోపణలకి సంబంధించిన పరిశోధనని ఎదుర్కొనటం ఇష్టం లేక ఆర్థిక మంత్రి పదవిని వదులుకున్నారు. పండిత కె. డి. మాలవీయా కొన్ని ఆరోపణల కారణంగా ఉద్యోగం వదులుకున్నారు. ఆ తర్వాత రెండుసార్లు ఎన్నికలలో ఓడిపోయారు! వీరందరూ మహాత్మ గాంధీగారి పేరే కల వారి నాయకత్వం కింద సోషలిజం కోసం కృషి చెయ్యడం గాంధీ శతజయంతి ఉత్సవాల సంవత్సరానికి మరొక ఆకర్షణ!

బ్రిటిషువారు ఏలేకాలంలో వారికి పన్నులు కట్టరాదని కొందరు అనేవారు. తామే ప్రభుత్వంలో ఒక మంత్రిగా ఉంటూ స్వతంత్ర భారత దేశ ప్రభుత్వానికి 10 సంవత్సరాలుగా ఆదాయం పన్నులు కట్టక గాంధేయులు బాబూ జగజీవనరావ్‌గారు ఒక మెట్టు పయికి వెళ్ళారు! ప్రభుత్వం పెత్తనం ఎంత తక్కువ ఉంటే అంత మంచిదని గాంధీ తత్వం అంటారు. బాబూ జగజీవనరావ్‌గారు ఈ తత్వాన్ని చక్కగా ఆచరణలో పెట్టారు.

మహాత్మాగాంధీ అన్ని మతాలవారూ కలిసి జీవించాలని బోధించేవారు సెక్యులరిజమ్ లేక లౌకిక వాదాన్ని స్వీకరించిన భారతదేశం 'రాబాత్'లో మహమ్మదీయ అగ్ర సమావేశానికి ప్రతినిధులని పంపి గాంధీ తత్వానికి మరింత బలం చేకూర్చింది.

మహాత్మాగాంధీగారి ఇంగ్లీషు ఆత్మకథకి 'మై ఎక్స్‌పెరిమెంట్స్ విత్ ట్రూత్' అనే పేరు పెట్టారు. వారి ఉద్దేశం ఎప్పుడు ఎలాగ ఉన్నా వారి శతజయంతి ఉత్సవాల సంవత్సరంలో మాత్రం 'ఆకాశవాణి' పేరుకల ఆల్ ఇండియా రేడియో మాత్రం 'ట్రూత్' లేక సత్యంతో ఎన్నో 'ఎక్స్‌పెరిమెంట్స్' లేక ప్రయోగాలు జరుపుతున్నారు.

మహాత్మాగాంధీ నిజంగా అమర జీవి! ఆయన పేరు గుర్తుకి తెచ్చే రాజకీయవాదులకి ఈ అఖండ భారత దేశంలో ఎప్పటికీ కొదువ ఉండదు!

—కె. వి. రావు

న్యూఢిల్లీ లేఖ

కింద ఉన్నాయా అని చూడాలి కాని వ్యక్తులకింద ఉన్నాయా అని చూడరాదు.

ప్రభుత్వం, దేవస్థానాలు కింద ఉన్న భూములని పంచాలి, లేదా సహకార సంఘాలుగా సాగుబడి చేసే ఏర్పాట్లు చెయ్యాలి. ఈ విషయంలో హరిజనులకి అధికంగా లాభం చేకూరేట్లు చూడాలి.

వ్యవసాయం కూలీ కనీస మొత్తాన్ని నిర్ణయించాలి. ఇది గ్రామ జీవితానికి అనుగుణంగా ఉండేట్లు చూడాలి. యంత్రాలు వాడే పొలాల కూలీలకి పరిశ్రమలలో కూలీలకి ఇచ్చే జీతాలు ఇవ్వాలి.

3 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్ట కన్నా తక్కువ భూమి ఉన్నవారికి రు. 500 అప్పు బాంకులు ఇవ్వాలి. దీనికి ప్రభుత్వం హామీ ఇవ్వాలి. ఈ విధంగా వారు ఎరువు, గింజలు, పనిముట్లు మొదలయిన వి కొనుక్కొంటారు. బావులు, పంపులు మొదలయిన సౌకర్యాలు కల ప్రతి రయితూ ఒక షెడ్యూల్డు బాంకుతో ఎకవుంటు నడపాలి.

వ్యవసాయం—సుంకం

వ్యవసాయపు ఆదాయాల మీద తక్కిన ఆదాయాల మీద వలెనే పన్నులు విధించాలి. ఈ రకం సూచన 1936 ఫయిజాపూర్ కాంగ్రెసులోనే కొందరు చేశారు. వ్యవసాయపు ఆదాయంతోపాటు ఇతర ఆదాయం ఉంటే రెండిటినీ కలపాలి.

వ్యవసాయపు ఆదాయం ఎక్కువ వసూలు చేసే రాష్ట్రానికి కేంద్రం ఎక్కువ సహాయం చెయ్యాలి. [ఈ సూచనని అంగీకరించిన రాష్ట్రాలోన్లకు మొదటనే ప్రత్యేక సహాయం ఇవ్వాలి కూడా.]

ఎరువు, కరెంటు, నీరు—వీటి రేట్లకి సబ్సిడీలు ఉన్నాయి. ఇవి అధికంగా పెద్ద రయితులకే లాభంగా ఉన్నాయి. కాబట్టి, వాటిని క్రమంగా తగ్గించాలి. ముందు కరెంటు, నీరు [తర్వాత ఎరువు.] 3 ఎకరాల కన్నా ఎక్కువ ఉన్నవారికి సబ్సిడీ అనవసరం.

* * *

మాజీ ఆర్థికశాఖామంత్రి శ్రీ మొరార్జీదేశాయి వ్యవసాయపు ఆదాయం మీద పన్ను వెయ్యాలంటే కొంతకాలం కింద, కేంద్రమంత్రివర్గం ఆమోదించ లేదు. దీనికోసం ఆయన తన ప్రసంగిపాఠాన్ని మార్చుకున్నారు. ●

పాపం ఎవరిది?



క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమల రామచంద్ర

రాజపుత్రుడు వజ్రముకుటుడు, అతని మంత్రి బుద్ధిశరీరుడు వేట నెపంతో అరణ్యానికి వెళ్ళి, అక్కడి నుంచి కళింగ దేశం చేరుకున్నారు. రాగవంతులయిన మనుష్యులు దూరం లెక్క చేయరు. బ్రాహ్మణుడు సంధ్యావందన భూప్రదక్షిణం చేసినట్టు రాగబుద్ధులు భూమిని పర్యటిస్తారు.

వారు కొన్నాళ్ళకు కళింగ రాజధాని చేరుకున్నారు. ఒక ముసలమ్మ ఇంట్లో నివాసం ఏర్పరచుకొన్నారు. ఆమెకు తమపై విశ్వాసం కలిగిన తర్వాత ఒకనాడు రహస్యంగా 'అవ్వా, అవ్వా, నీకు దంతఘాటకుని సంగతి తెలుసునా?' అని అడిగారు.

ఆ ముసలమ్మ అన్నది—'మా రాజుగారి మంత్రి సంగ్రామవర్ధనుడున్నాడే వాడే దంతఘాటకుడు. ఆతని కుమార్తె పేరు పద్మావతి. ఆమె చక్కని కన్నులు కలది. వారియింట్లో గర్భదాసిని నేను. ఆ యింటి విషయాలన్నీ నాకు తెలుసు.'

వారిద్దరూ ముసలమ్మ మాటల తర్వాత తమ సంగతి ఆమెకు తెలియజేశారు. ఆమెనే దూతిగా చేసుకొని పద్మావతికి సంకేతం పంపారు. ముసలమ్మ దంతఘాటుని అంతఃపురానికి వెళ్ళింది. వారిద్దరి సంగతులూ తెలిపింది. వారు చెప్పిన సంకేతం చెప్పింది.

పద్మావతి లోలోపల వారి సంతోషించింది. కాని, పైకి కోపం నటిస్తూ, 'ఛీ! ముసలిదానీ తొత్తా! పెడదారి పట్టినదానా! ఎంత మాటన్నావు! చిన్నపిల్లను కదా అని నన్ను అవమానిస్తావా?' అంటూ కర్పూరం అద్దిన చేతులతో ఆ ముసలిదాని రెండు చెంపలూ వాయించింది.

ముసలిదాని ముఖం విరిగినట్టయింది, తన ఇంటికి తిరిగివచ్చింది. కన్నుల నీరు కారుస్తూ, జరిగినదంతా చెప్పింది. రాజపుత్రుడు ముసలమ్మ మాటలకు సంతాపించి పోయాడు. ఆ సంతాపంతో నిట్టూర్పులతో అతని పెదవులు వాడిపోయాయి.

'అయ్యో! నేనెంత పుణ్యహీనుడిని! నా ప్రయత్నమంతా వృథా అయిందే. అవ్వా, నీకు శుభం కలుగనీ. నా ప్రాణాలు ఎక్కడికో వెళ్ళిపోతున్నాయి. నేను విరహం సహించలేను. నా మనోరథాన్ని ఆ సుందరి కూల్చివేసింది.' అంటూ వజ్రముకుటుడు విలపించాడు.

మంత్రి బుద్ధిశరీరుడు రాజుమాటలు విన్నాడు. అతనిని మరోచోటికి పిలుచుకొని వెళ్ళాడు. 'రాజా, ధైర్యం వహించు. నీ కోర్కె సిద్ధించింది. నిన్న ముసలమ్మ చెంపలమీద పది కర్పూరపు వ్రేళ్ళ గుర్తులు చూచావు కదూ. అవి ఏమిటనుకున్నావు? పది శుక్లపక్ష రాత్రులు ఇంకా మిగిలి ఉన్నాయి — అని ఆమె నీకు తెలియజేసింది. కనుక కృష్ణపక్షం రాగానే ఎవ్వరికంటా పడకుండా ఆమెదగ్గరకు వెళ్ళుతావు.' అని ఊరడించాడు. రాజపుత్రుడు సరేను అంటూ పది నాళ్ళు గడపడానికి నిశ్చయించాడు.

పదినాళ్ళూ వాటంతట అవి దొర్లిపోయాయి. పదకొండవనాడు మంత్రి వృద్ధురాలిని మళ్ళీ కన్యాంతఃపురానికి

...బృహత్కథామంజరి

పంపాడు. ఈ సారి పద్మావతి కోసంతో వారాణి అలదిన మూడువ్రేళ్లతో ముసలమ్మ రొమ్ముమ్రపటి్ట లోసింది. ముసలమ్మ మునుపటిలాగే దుఃఖంతో తిరిగి వచ్చింది. సంగతిచెప్పింది.

మంత్రి ముసలమ్మ రొమ్ముమీద మూడు వారాణి పట్టె వర్ణనాలు ఉండడం చూచాడు. రాజు చాల ఉత్కంఠతో ఉన్నాడు ఎలాటి శుభవార్త వింటామోనని. మంత్రిపుత్రుడు అతనిని మళ్లీ రహస్య ప్రదేశానికి పిలుచుకొని పోయి, 'మిత్రుడా, తను రజస్వలనని, మూడురాత్రులు వేచియుండుమని చెబుతున్నదయ్యా, ఆ సుందరి. చూచావా ముసలమ్మ రొమ్ముమీది ఎర్రని వ్రేలి గుర్తులు?' అని ఊరడించాడు.

రాజకుమారుడు అతని మాటలు విని, పొడుగాటి కన్నులుగల ఆ సుందరినే ధ్యానిస్తూ, మూడురాత్రులు సహస్రయామాలుగా గడిపాడు.

నాలుగవనాడు ముసలమ్మ వారిద్దరి సందేశ సంకేతాలతో మళ్లీ పద్మావతి అంతఃపురానికి వెళ్లింది. సంతోషంతో తిరిగివచ్చింది. 'నాయనలారా, ఈ సారి నన్ను పద్మావతి చాల గౌరవించింది. ఆ సమయంలో అంతఃపురంలోని మదపుటేను గొకటి తన కట్టుకంబం సంకెళ్లు తెంపుకొని, జనంమీద పడింది. పద్మావతి భయపడుతూ వేలాడుతున్న ఒక పగ్గంపట్టుకొని, నన్ను పంపించి వేసింది' అన్నది.

మంత్రికుమారునికి సంకేతం అర్ధమయింది. అతడు రాజకుమారునికి ఆ పగ్గం ఎక్కడ వ్రేలాడుతున్నదో తెలియజెప్పి, రాత్రి రాజకుమారుణ్ని అంతఃపురానికి పంపాడు. రాజపుత్రుడు పగ్గం పట్టుకొని ప్రాసాదంపైకి ఎగబ్రాకాడు. అక్కడ కాచుకొనిఉన్న చేటికలు అతనిని పైకివచ్చిన మీదట పట్టుకొని, ఆదరించి మణి భవనానికి పిలుచుకొని వెళ్లారు. ఆ భవనం దీపాలకాంతితో పచ్చగా ఉంది. కంచుకి గణం నిద్రపోతున్నది. ఏదో పాతాళలోకంలో ప్రవేశించినట్లు ఉంది. అక్కడ రాజకుమారుడు భుజంగివలె వున్న పద్మావతిని చూచాడు.


పద్మావతి ఎదురొచ్చి, సిగ్గుతో నమ్రురాలై, ఉత్కంఠతో పొంగిపోతున్న రొమ్ముపై చేతులు అదుముకొని, సవిభ్రమంగా నిలబడింది. రాజకుమారుడు ఆమెను చూచి 'నా మనస్సనే పాల సముద్రానికి వెన్నెలవంటిదానా, దంచిన చూపును ఎత్తు, దిక్కులన్నీ కలువపూవుల మయమయిపోనీ.' అని అంటూ, అక్కడ రత్న పాత్రలోవున్న మధువును మాలతీ సుమస్మిత అయిన ఆ సుందరికి అందించి తానూ సేవించాడు. హఠాత్తుగా ఆమెను లాగుకొని, ఆలింగనం చేసుకొన్నాడు; ఆ ఆనందంతో అరమూసిన ఆమె కన్నులను, మత్తుతో ఎరుపెక్కిన ఆమె చెక్కిళ్లను సరసతతో ముద్దులాడాడు. తామర తీగను ఏనుగు ఆక్రమించినట్లుగా ఆమెను ఆక్రమించాడు. ఆ ఊపునకు ఆమె కాలి అందెలు కిణకిణ సవ్వడి చేయగా అది, తమ నెచ్చెలి అయిన తామర తీగ సంతోషాన్ని చూచి కలహంసల గుంపు సంతోషంతో కూజితం చేసినట్లు తోచింది. అప్పుడు వారిద్దరూ అకృత్రిమమయిన విలాసాలతో, ఎవ్వరూ చెప్పని కళాక్రమంతో, ఎవరు ఎవరో అని చెప్పరానంతగా పెనవేసుకొని పోయారు.

యౌవన మధ్యస్థ అయిన పద్మావతి ఇలా ప్రతిదినమూ ప్రియుణ్ని రహస్యంగా కలుసుకుంటూ, పూవులతో కల కలలాడే పూవులగుత్తిలాగ అందాలుసంతరించుకొంది.

ఇలా ఉండగా, ఒకమారు రాజపుత్రునికి వెలుపలవున్న మంత్రి పుత్రుడు జ్ఞాపకం వచ్చాడు. ఇది పరదేశమే. మంత్రిపుత్రుడు ఒంటరిగా ఎలావున్నాడో! —అని అనుకున్నాడు. రాజపుత్రుడు అన్యమనస్కుడు కావడం పద్మావతి చూచింది. సంగతి ఏమిటి అని అడిగింది. రాజకుమారుడు తన మిత్రుని కథ తెలియజేశాడు.

'రాజకుమారా, ఏమిటీ విచిత్రం! నీ మిత్రుడయితే నాకు కూడా మిత్రుడే కదా. నాకు ఇంతవరకు తెలుపలేదే? అతనికి నేనే మృష్టాన్నం సిద్ధపరుస్తాను. నీవే తీసుకొనివెళ్లి ఇవ్వు.' అని అన్నది. వెంటనే స్వయంగా భోజనం సిద్ధపరచింది. చిత్ర విచిత్రమయిన పూలదండలు, తాంబూలంతో సహా రాజపుత్రునితో మంత్రికుమారునికి పంపింది.

మంత్రి పుత్రుడు ఆ భోజనం చూచాడు. రహస్యం గ్రహించాడు. 'మిత్రమా, ఎంత పొరపాటు చేశావు? నా సంగతి ఆమెకు తెలిపి తప్పుచేశావు. రాగంగల వనితలు తమ ప్రియులకు మరొకరు ప్రేమాస్పదులు వుండడం సహించరు. ఇది విషదిగ్ధమైన ఆహారం.



నన్ను అంతంచేయడానికి ఆమె పంపింది.'

ఇలా అని అతను ఆ ఆహారాన్ని అక్కడ ఉన్న ఒక కుక్కకు వేశాడు. కుక్క దానిని తిని చచ్చిపోయింది. ఇద్దరికీ కోపం వచ్చింది. అప్పుడు మంత్రి కుమారుడు రాజపుత్రునితో ఇలా అన్నాడు:

'మిత్రమా, ఈ సమయంలో కర్ణోత్పలరాజకుమారుడు హఠాత్తుగా మరణించాడు. నీవు నేను చెప్పినట్టు చేయి. నీవు తిరిగి అంతఃపురానికి వెళ్ళు. నీ ప్రియురాలు నిద్రపోతున్నప్పుడు, నగలన్నీ ఒలుచుకొని, ఆమె శరీరంమీద గోటితో మూడు నిలువు గీతలు పడేట్టు గీరు. నగలు తీసుకొని వచ్చివేయి.'

రాజకుమారుడు బుద్ధిశరీరుడు చెప్పిన ప్రకారమే ఆ రాత్రి చేశాడు. నగలు మూట కట్టుకొని మంత్రికుమారుని వద్దకు వచ్చాడు. మంత్రి కుమారుడు సన్యాసి వేషం వేసుకొన్నాడు. ఇద్దరూ సమీపంలోవున్న అడవికి బయలుదేరారు. అక్కడ మంత్రికుమారుడు రాజకుమారునితో ఇలా అన్నాడు :

'సఖే, ఈ నగల్లోంచి ముత్యాల దండ తీసుకో. విపణి వీధికి వెళ్ళు. అందరికీ అమ్మజూపు. కాని, ఎవ్వరికీ అమ్మకద్దు. ఎవరిది ఈ దండ అని ఎవరైనా అడిగారా, నా పేరు చెప్పు.'

ఇలా బోధించి రాజకుమారుణ్ణి పంపివేశాడు. రాజకుమారుడు పణ్యవీధికి వెళ్ళాడు, ఎవరికంటనూ పడకుండా. అంగడంగడికీ తిరిగాడు. రాజపురుషులు అతనిని పట్టుకొని, 'ఎక్కడిదీ ముత్యాల దండ' అని నిలువదీశారు. అతడు వారిని కూడా సన్యాసి వద్దకు పిలుచుకొనివచ్చి, 'ఇదిగో ఈ నా గురువుగారు' అని అన్నాడు. రాజపురుషులు ఆ దొంగసన్యాసినే అడిగారు, 'నీకు ఎక్కడివయ్యా ఈ నగలు' అని. 'రాజుగారే వచ్చి అడిగితే చెబుతాను.' అని ఆ దొంగసన్యాసి చెప్పాడు. రాజపురుషులు రాజు కొలువుకు వెళ్ళి సంగతంతా నివేదించారు. రాజు స్వయంగా కపట సన్యాసివద్దకు వచ్చాడు.

అప్పుడు దొంగసన్యాసి రాజుతో ఇలా అన్నాడు:— 'మహారాజా, నీ పట్టణంలో వున్న దంత ఘటుడి కుమార్తె దయ్యం, ఢాకిని. రాత్రిళ్ళు దినమానంగా ఊరు తిరుగుతుంది. ఒకమారు నీ కుమారుణ్ణి ఆ ఢాకిని లాక్కునివచ్చి ఇక్కడే వదలింది. నాకు కోపంవచ్చి నా త్రిశిఖతో (త్రిశూలంతో) కొట్టాను. తన ముత్యాలదండను వదలిపెట్టి భయంతో పరుగెత్తి తండ్రి యింట దూరింది. ఆమెను ఊరినుంచి వెడలగొట్టించు. ఎందుకంటే, స్త్రీని చంపడం ఉచితం కాదు.'

కర్ణోత్పలుడు, పుత్రశోకంతో ఉన్నాడు. దొంగసన్యాసి మాటలను నమ్మాడు. పట్టరానికోపంతో నగరుకు తిరిగివెళ్ళి, దాసీజనంతో పద్మావతి ఒంటిని పరీక్షింపజేశాడు. సన్యాసి చెప్పిన త్రిశూలపు మూడుగీతలు కనిపించాయి. అంతా నిజమనిపించింది. ఆమెను నగరంనుంచి వెళ్ళగొట్టాడు. జనం కేకలువేస్తూ, దిక్కులు పిక్కటిల్లేట్టు చేస్తూ ఆమెను తరిమారు.

పద్మావతికి పిచ్చెత్తి నట్టయింది. ఏడుస్తూ దిక్కుతెలియక వెళ్ళిపోయింది. మంత్రి పుత్రుడు, రాజపుత్రుడు మారువేషం తీసివేసి, ఆమెను కలుసుకొన్నారు. రాజకుమారుడు ఆమెను వివాహమాడాడు.

ఇక్కడ కోరంగ రాజధానిలో పద్మావతి తండ్రి సంగ్రామవర్ధనుడు దుఃఖాగ్నితో కుమిలి గుండెపగిలి మరణించాడు. అతనిభార్య అతనితోపాటు సహగమనం చేసింది.

బేతాళుడు ఈ కథ చెప్పి, 'రాజా, సంగ్రామవర్ధనుడు పుత్రశోకంతో మరణించాడే, ఈ పాపం ఎవరికి చుట్టుకొంటుంది? నీకు ఈ విషయం తెలిసికూడా చెప్పక పోయావా, నీ తల నూరు ముక్కలవుతుంది.' అన్నాడు.

రాజు బేతాళుని మోసం గ్రహించలేదు. నిర్భయంగా ఇలా అన్నాడు :— 'రాజపుత్రుడు, అతని ప్రియురాలు ప్రేమమయులు. వారికి పాపం అంటదు. మంత్రి పుత్రుడు ప్రభుభక్తి పరాయణుడు. కనుక అతనికి పాపం అంటదు. పొరపాటంతా రాజు కర్ణోత్పలునిది. చారులతో విషయాలు తెలుసుకోక గుడ్డివాడిలాగ ప్రవర్తించాడు.'

రాజుకు ఈ విధంగా మౌనభంగం కాగానే, బేతాళుడు కనిపించకుండా, పారిపోయి, మళ్ళీ మునుపటిలాగే చెట్టుకొమ్మకు వ్రేలాడసాగినాడు.

(ఇంకా ఉంది)

భారతాభ్యుదయం కాంక్షించే ఫాదర్ ఫెర్రర్



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ (చిత్రాలన్నీ మన్‌మాడ్‌లో ఫాదర్ ఫెర్రర్ జీవితాన్ని చూపుతాయి)

రెండేళ్ళ పూర్వం మహారాష్ట్రలో, ఏడాది క్రితం భారతీయ జాతి జీవితంలో, ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో, ఇప్పుడే అనంతపురంలో అధికంగా ఫాదర్ ఫెర్రర్ పేరు వినిపించింది.

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్వదేశం స్పెయిన్. పూనాలో 1952 నుంచి విద్యార్జన చేసి 1958 లో జెస్యూట్ కాథలిక్ మిషనరీగా భారతదేశం పునరాగమనం. మహారాష్ట్రలోని మన్‌మాడ్‌వచ్చి, అందరు మిషనరీల మాదిరిగా వైద్యశాల, పాఠశాల ఏర్పరచి, వైద్యం, విద్యకంటే ప్రధానావసరం—మేం హిందువులం, మాకు మతం అక్కరలేదు, జీవితం కావాలి—గుర్తించి మతాంతరీకరణం మానుకొని వ్యవసాయరంగంలో కృషిచేయ ప్రారంభించిన వ్యక్తి ఫాదర్ ఫెర్రర్.


మతంకంటే మానవత్వం మహనీయంగా భావించి అన్నిమతాల కుశాల జీవన మార్గమయిన సోదర ప్రేమ సహకారాలు ప్రాతిపదికలుగా సాంఘికసేవ ప్రారంభించి, మతప్రచారంకంటే మనిషి జీవించటం కర్తవ్యంగా భావించి, ఆహార పదార్థోత్పత్తి అవసరంగా గుర్తించి, జనజీవితంలో భాగస్వామి అయిన ఫాదర్ ఫెర్రర్ హృదయవాది.

రైతులతో స్వచ్ఛమయిన మరాఠీ మాట్లాడుతూ పల్లెప్రాణి అయి, 'షెట్కరి సేవా మండల్' ఏర్పరిచి, అనతికాలంలో, అశేష ప్రజాభిమానం చూరగొన్న ఫాదర్ ఫెర్రర్ పద్ధతులు నచ్చక మతాంతరీకరణం చేయటం లేదని మతాధికారులు అనుమానిస్తే, స్థానిక రాజకీయ నాయకులలో బహ్వల్ప సంఖ్యాకులు కొందరు మతాంతరీకరణం చేస్తున్నట్లు శంకించారు.

ఈ శంక రాష్ట్ర రాజకీయ పరిధి లోకి ప్రాకి తను గాఢంగా ప్రేమించే భారతభూమి విడిచి ఫాదర్ ఫెర్రర్ బలవంతంగా వెళ్ళిపోవలసి వచ్చింది. గాంధీజీని మహాత్మా గాంధీగా భారతీయులు గౌరవించుకొన్నట్లే మహారాష్ట్ర ప్రజలు ఫాదర్ ఫెర్రర్‌ను బాబా ఫెర్రర్‌గా గౌరవించుకొన్నారు. ఆ అశేషజవాళి మానసమే ఫాదర్ ఫెర్రర్ తిరిగి భారతదేశం వచ్చేటట్లు చూసుకొంది. రాజకీయ వాతావరణం దృష్టిలో ఉంచుకొని భారత ప్రధాని మహారాష్ట్రలోతప్ప మరే రాష్ట్రలోనయినా ఫాదర్ ఫెర్రర్ ఉండవచ్చునని అనుజ్ఞ ఇస్తే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆంధ్రరాష్ట్రంలో అభ్యంతరంలేదని అనుమతి ఇవ్వటంతో ఫాదర్ ఫెర్రర్ వాంఛ తీరింది. బీదజనం ఆనందమూ పొందారు.

ఆంధ్రరాష్ట్రంలో రాయలసీమ క్షామపీడిత ప్రాంతం. అందులో అనంతపురం జలాధార సమృద్ధిలేని జిల్లా. ఫాదర్ ఫెర్రర్ ఈ జిల్లాలో కృషిచేయ సంకల్పించటం ఎందరికో ఆనందం కలిగించింది.

ఫాదర్ ఫెర్రర్ మతం మార్చటం లేదు. బీదతనం మార్చాలని తలంపు! మనిషి మతం మార్చి ప్రయోజనం లేదు. ఆర్థికస్థితి మారిస్తే ప్రయోజనం. మనిషిని మహత్తర శక్తిగా గుర్తిస్తే ప్రయోజనం! లేనివాళ్ళు సహాయ సహకారాలు ఆశిస్తారు. అవి అందివ్వ గలిగితే ప్రయోజనం. ఫాదర్ ఫెర్రర్ ఆ దృష్టితోనే కృషి ప్రారంభించటం ఆనందదాయకం.



కృషి ఫలితం దక్కుతున్న ఆనందం

ఈ దేశంలో బీదవాళ్ళు అధికం: అందులో హరిజనులు ఎక్కువ. వాళ్ళను పూర్వపు మిషనరీలు క్రైస్తవులుగా మార్చారు. కొంత అభివృద్ధి అది అప్పట్లో! అయితే బీదతనం మారలేదు. అంటరానితనం పోలేదు. అది భారతజాతి గుండెమీద మానని రాక్షసి పుండు. దానికనుకూలంగాగానీ ప్రతికూలంగాగానీ అనేకానేకాలు ఏ ప్రయోజనాన్నీ సాధించలేవు. దాని పరిష్కారానికి హృదయ పరిణామం అత్యవసరం. అది ఆర్థిక స్వాతంత్ర్యం ఉన్ననాడు అటూ ఇటూ వస్తుంది. ఆర్థిక స్వాతంత్ర్యం వ్యక్తిత్వానికి దోహదం చేస్తుంది. ఈ క్రొత్త మిషనరీ, హరిజనులూ వాళ్ళలా బీదవాళ్ళయిన అందరూ ఆర్థికంగా బలవంతులు కావటానికి నూత్న పరిణామ దృష్టి కలిగి చేసే కృషి ఉత్తమం.

దరిద్ర నారాయణులు లక్ష్మీ కళ్యాణంతో అభ్యుదయ పథంలో గమించాలనే హృదయనాది ఫాదర్ ఫెర్రర్. అందుకు వ్యవసాయమే తగిన మార్గంగా కనిపించింది.

ఫాదర్ ఫెర్రర్ ముఖం చూస్తుంటే, మాట వింటుంటే ఒక క్రొత్త చైతన్య శక్తిని దర్శిస్తున్న ఆనందం కలుగుతుంది. ఒకవిధమయిన ఆకర్షణకు ఎదుటివాళ్ళు లోనవుతారు.

ఒక్కమనిషి ఒక సంస్థగా ఎంతో కృషి చేయటానికి అవసరమయిన డబ్బు ఎక్కణ్ణుంచి వస్తుంది.

ఫాదర్ ఫెర్రర్ కృషికి ప్రభుత్వ సహాయం వుంది. సేవాసంస్థల ధన సహాయం లభ్యమవుతుంది. ఉన్న వాళ్ళు లేనివాళ్ళకు ఉన్నదేశాలు లేనిదేశాలకు చేయాలనుకొనే సహాయం స్వీకరించటం; స్పెయిన్ ఇటలీ జర్మనీలలో అదృష్టవంతులయిన వ్యక్తులను, అంత అదృష్టంలేని వాళ్ళకు సహాయం చేయమని ప్రోత్సహించి వాళ్ళిచ్చిన ధన సహాయం గ్రహించటం; 'హిందూదేశం కోసం హిందూదేశం' పథకంవల్ల ఒక్కొక్కరు ఒక్కొక్కనెలకు పది రూపాయలు చొప్పున లక్షమంది భారతీయుల దగ్గర్నుంచి ఒక సంవత్సరంలో వచ్చే కోటి ఇరవై లక్షలు వసూలు చేయటం; వంటి ప్రయత్నాలు మూలంగా ధనం ఆర్జించబడం సాగుతూ వుంది.

ఈ కొంచెం మొత్తంతో భారతదేశంలోని బీదతనం ఒక్కసారిగా ఎవరూ పోగొట్టలేరు కాబట్టి ఒక జిల్లాకు ఈ ధనం వినియోగించి అభివృద్ధి సాధించాలని ప్రయత్నించే ఫాదర్ ఫెర్రర్ ఆంధ్ర రాష్ట్రంలో మిక్కిలి కరువు ప్రాంతమయిన రాయలసీమలో నీటివనరులు అత్యల్పంగా ఉన్న అనంతపురం జిల్లా అందుకు తగిందిగా భావించటం జరిగింది.

భూదేవి భారతీయులకు ప్రత్యక్ష దేవత. భూభద్రత పూర్వం సరిగా జరగలేదు. ఏనేల ఏ పంటకు అనుకూలంగా వుంటుందో గమనించటం అవసరం. నదీజలాలీ ప్రాంతంలో ఎక్కువగా లేవు. చెరువులు పూడికపడి ఎక్కువగా ఉపయోగపడటంలేదు. వర్షాలు తక్కువ. వచ్చిన వర్షపు నీరయినా నిలిచే చోటు లేదు. అందరూ వ్యవసాయంకోసం బావులు తవ్వించుకోలేరు.

ఈ జిల్లాలో ఫాదర్ ఫెర్రర్‌కు నేల గుణాగుణాలు పరిశీలన ఫలితం అందివ్వబడింది. జలాధారాల పరిశీలనా జరుగుతూ వుంది. చెరువులున్నచోట అధికంగా నీరు నిలవచేయగల మార్గాలూ తదనసరాలూ ఆలోచించబడుతున్నాయి. పొలాలున్న బీద వాళ్ళు బావులు తవ్వించుకొనే అవకాశం ఏర్పడుతూ వుంది. పొలాలు లేని వాళ్ళకు జిల్లా అధికారులు బంజరు భూములు పంచుతున్నారు. అరకటవేముల గ్రామంలో జిల్లాకలెక్టరు ఇరవై బావులు తవ్వించి చేయిస్తున్న వ్యవసాయంలో ఫాదర్ ఫెర్రర్ సహకారం వుంది. వేపచెర్ల, తుమ్మచెర్ల, చెన్నమనాయనికోట గ్రామాలలో బావుల త్రవ్వకాల కార్యక్రమం విజయవంతంగా సాగుతూ వుంది.

పసిపిల్లలపై తల్లిదండ్రులు చూపే వాత్సల్యం, భగవంతుడిపై భక్తులు చూపే భక్తిగౌరవం భూమి భద్రతను, గూర్చి ఫాదర్ ఫెర్రర్ తన్మయంతో చెబుతుంటే, ధ్వనిస్తాయి: భారత భూమిపట్ల ఫాదర్ ఫెర్రర్‌కున్న ప్రగాఢ ప్రేమ వ్యక్తమవుతుంది.



భారతీయాభిమానం

జిల్లాలో పల్లెలెక్కువ. పల్లెల్లో బీదవాళ్ళు అధికం. బీద బాలబాలికలు అయిదేళ్ళవరకు సరయిన పోషక పదార్థాలున్న ఆహారం తీసుకొనకపోతే ఆపైన ఎంత మంచి ఆహారం తీసుకోగలిగినా వాళ్ళు శారీరకంగా బలవంతులు కారనేది పరిశోధనా సత్యం.

మొదటిదశలో అయిదేళ్ళలోపు పిల్లలందరికీ సమీకృతాహారం సరఫరాచేసే కృషి కేర్‌సంస్థ సహాయంతో, జిల్లాఅధికారుల ప్రోత్సాహంతో సాగుతూవుంది.

...ఫాదర్ ఫెర్రర్

పల్లెలో వైద్యం, ముఖ్యంగా స్త్రీ శిశు సంరక్షణ తరువకాశాలు తక్కువగావున్నాయి. పల్లెజన జీవితం సర్వతోముఖాభివృద్ధి చెందటానికి గాంధీ సెంటినరీ కమిటీలో ఫాదర్‌ఫెర్రర్ కలిసి ఏర్పాటుచేసిన గ్రామ కేంద్రాలు హోసళిగి, నారాయణపురం, సోమలదొడ్డి, రుద్రంపేట, ఉప్పరపల్లె, గ్రామాలలో పని ప్రారంభించాయి. ఈ మాసాంతంలోగా మరో అయిదు గ్రామాలలో కేంద్రాలు నెలకొల్పబడతాయి. అనతి కాలంలో ఈ పథకం బాగా విస్తృతం అవుతుంది.

ఫాదర్‌ఫెర్రర్, జిల్లాకలెక్టర్, స్థానిక ప్రముఖులతో కలిసి కమిటీగా ఏర్పడి, అనంతపురంలోనే అన్నివర్గాల కులాల పేదవిద్యార్థులకు ఏర్పరచిన 'ఉచితభోజన వసతిగృహం' జమిష్యాప్రయత్న దర్పణంగా వుంది.

ఫిబ్రవరి నుంచి కొత్తగా నియమింప బడిన 12 మంది ఇంజనీర్లు వ్యవసాయరంగంలో కృషి చేస్తారు. వ్యవసాయదారులందరకూ అవసరమయిన సాంకేతిక సహాయం అందిస్తారు వాళ్ళు హృదయవాదుల ప్రతినిధులై ఉత్తమ ఫలితాలు సాధిస్తారని అందరూ ఆశిస్తున్నారు.

ప్రభుత్వం, ఫాదర్ ఫెర్రర్, భారత్ సేవక్ సమాజ్ వంటి ప్రత్యేక వ్యక్తుల, సంస్థల సహాయ సహకారాలు గ్రహించి చేస్తున్న కృషి మంచి ఫలితం సాధిస్తుందని భావించవచ్చు. ప్రణాళికా కార్యక్రమాలలో ప్రజలు ఖర్చు చేసుకోవలసిన మొత్తానికి లోటు వాటిల్లినప్పుడు అభివృద్ధి కార్యక్రమాలకు ఫాదర్ ఫెర్రర్ ఆర్థిక కేంద్రంగా గోచరించవచ్చు. ప్రభుత్వ, ప్రత్యేక సంస్థలు చేసే పురోభివృద్ధి కృషిలో ఫాదర్ ఫెర్రర్ తోడ్పాటు ఎంతయినా ఉండవచ్చు.

'పెరుగువాళ్ళకు సానుభూతి సహాయ సహకారాలు అందివ్వలేని మనిషి పరిపూర్ణ మనిషి కాలేడు. ప్రతి దేశానికి ప్రధానమయిన ఉద్దేశం, ఘట్టం వుంటాయి. నా దేశానికి (భారతదేశం) అభ్యుదయం ప్రధానావసరం. ఈ అభ్యుదయం మనుష్యులందరూ సమానంగా పంచుకోగలం మానవాభ్యుదయం' ఫాదర్ ఫెర్రర్ చెప్పిన మాటలివి.

మత ప్రసక్తి లేకుండా, దారిద్ర్యంలో గతించే మనిషి, కలివాడై జీవించే మనిషిగా, మనిషి మహామనిషిగా, మహోన్నత శక్తిగా, దేశ పురోగమనంలో అభ్యుదయంలో భాగస్వామి కాగలవాడుగా రూపొందాలని కోరుతూ, మనిషిని మతం మార్చకుండా మహత్తర సామర్థ్యంగా మారాలని వాంఛిస్తూ, ఆకలితో అలమటించే వాళ్ళుగా కాక కడుపు నిండా తినగలిగేవాళ్ళుగా రూపొందాలని మనో వాక్కాయ కర్మల కృషిచేసే ఫాదర్ ఫెర్రర్‌ను, అప్పుడక్కణ్ణుంచి, అమధ్య ఇక్కణ్ణుంచి వెళ్ళిపోవాలని కోరినవాళ్ళు ఏం ఉద్దేశించారో అర్థం కాదు.

ప్రభుత్వం చేయనివని, చేయకూడని పనిగాని ప్రజలు కోరుకోని, అక్కరలేని పనిగానీ, ఏదీ ఫాదర్ ఫెర్రర్ చేయబూను కోవటం లేదు. ఎవరినీ మతం మార్చబోవటంలేదు. మతం మార్చమని ఎవరయినా కోరినా కష్టమూ వుండదు. అందుకు సుముఖత్వమూ లేదు. 'అది నా పనికాదు' అని కంఠోక్తిగా చెప్పటమూ వుంది.

రెండూ మూడేళ్ళలో 'ఫాదర్ ఫెర్రర్ ప్రయత్నాలు పూర్ణరూపంతో దృగ్గోచరం, కావచ్చు.

సాంఘిక సేవా పరాయణులయిన పట్టపు నగర ప్రముఖుల సహాయంతో, ప్రభుత్వ యంత్రాంగంలోని ఉద్యోగుల సహకారంతో, స్థానిక రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో, హృదయవాది అయిన జిల్లా కలెక్టరు అండదండలతో తల్లులందరూ ఆనందంగా ఉత్తమ మాతృమూర్తులుగా, బాలబాలికలు మానసికంగా శారీరకంగా బలవంతులైన భవిష్యదుక్తము పౌరులుగా, పేదవాళ్ళయిన ప్రజలు సుఖమయ జీవితం పొందగల వాళ్ళుగా, పొలాలు బంగారం పండే సుక్షేత్రాలుగా, పల్లెలు రామరాజ్య గ్రామీణ జీవితంలాగా ఆనంద మందిరాలుగా నిలిసిల్లాలని భావించే ఫాదర్ ఫెర్రర్ పథకాలు మంచి ఫలితాలు కలిగిస్తాయని ఆశావాదులందరూ ఎదురు చూస్తున్నారు.

—జె బాబ్ ●

1970 లో మీ రాశి ఫలం

తుల

ప్రతి సంవత్సరం సెప్టెంబరు 23 వ తేదీ నుంచి అక్టోబరు 22 వ తేదీవరకు సాయన సూర్యుడు తులారాశియందు ఉంటాడుకాబట్టి యీ తేదీల మధ్యను పుట్టిన వారు తులారాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతో కాని నక్షత్రంతో కాని దీనికి నిమిత్తం లేదు.

8, 17, 26 తేదీల్లో జన్మించిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

జనవరి :

వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు రావచ్చును. నూతన విషయాలను తెల్సుకొంటారు. ఆరోగ్యం బాగావుంటుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

ఫిబ్రవరి :

మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించ గలదు అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. ప్రయోజనంగల వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి.

మార్చి :

కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకించవచ్చును. వృత్తి వ్యాపారాల్లో అడుగడుగునా ప్రతిఘటన యేర్పడుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో చికాకులు రావచ్చును. ఉద్యోగంలో మీరు యేమాత్రం అజాగ్రత్తగా ఉన్నా యిబ్బందులకు గురి కాగలరు. సాటివారితో మాట పట్టింపులు తగవు. అనవసరం కోసం వ్యయం చేస్తారు.

ఏప్రిల్ :

అన్ని వ్యవహారాలు అనుకున్నట్లుగా నెరవేరుతాయి. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. వ్యాపారంలో కొంతమంది వ్యక్తులు మీకు ప్రయోజనం లేని ఆశలను కల్పిస్తారు. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి.

మే :

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితి తరుచుగా యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. ఆరోగ్యం బాగా ఉండదు. ఉద్యోగంలో యితరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి.

జూన్ :

వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మీకు నష్టాన్ని కలిగించడానికి యితరులు చేసే ప్రయత్నాలే మీకు అనుకూలంగా మారగలవు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. విలాస వస్తువులు కొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

జూలై :

కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు అనుకూలతను సాధించ గలదు. వృత్తి వ్యాపారాల్లో మీ అంచనాలు సరియైనవని రుజువు కాగలవు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

ఆగస్టు :

వృత్తిలో యిదివరకు జారిపోయిన అవకాశాలు కూడా యిప్పుడు తిరిగి లాభిస్తాయి. వ్యాపారంలో మీ సామర్థ్యమే అనుకూలతను సాధించగలదు. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. నూతన విషయాలను తెల్సుకొంటారు. బంధు మిత్రులను కల్సుకొంటారు.

సెప్టెంబరు :


వృత్తి వ్యాపారాల్లో ఆదాయవ్యయాలు రెండూ కూడా పెరుగుతాయి. ఏ వ్యవహారంలోను యితరులను విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో ప్రయాస అధికంగా ఉంటుంది. ఉద్యోగంలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. అధిక వ్యయం జరుగుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు రావచ్చును.

అక్టోబరు :

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సామాన్యంగా ఉంటాయి. తాత్కాలికోద్రేకాలకు లొంగిపోవడం వలన చేజిక్కిన అవకాశాలను కోల్పోవచ్చును. ఉద్యోగంలో అనవసరమైన శ్రమకు గురి కాగలరు. వ్యాపారంలో మీరు వూహించని సంఘటనలు జరుగుతాయి పుణ్యకార్యాలు చేస్తారు. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది.

నవంబరు :

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల ముందు కూడా ఉపయోగం ఉంటుంది. వ్యాపారంలో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడుతాయి. అధికారుల వలన జరగ వలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఉద్యోగంలో అనుకూలత లభి



స్తుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

డిశంబరు :

భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభించగలవు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

వృశ్చికం

ప్రతి సంవత్సరం అక్టోబరు 23 వ తేదీనుంచి నవంబరు 21 వ తేదీ వరకు సాయన సూర్యుడు వృశ్చికరాశి యందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను పుట్టినవారు వృశ్చిక రాశియందు జన్మించినవారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతో కాని నక్షత్రంతో కాని దీనికి నిమిత్తం లేదు.

8, 17, 26 తేదీల్లో జన్మించిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

జనవరి :

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా

... మీ రాశిఫలం

ఉంటాయి. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి అనుకూల వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ఫిబ్రవరి :

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు శ్రమ మీద నెరవేరుతాయి. కొన్ని వ్యవహారాల్లో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. రావలసిన డబ్బు మీద ఆధారపడే యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది.

మార్చి :

ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల మున్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు సఫలిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది.

ఏప్రిల్ :

వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. ఆర్థిక వ్యవహారాల్లో చికాకులు రావచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. దైవ కార్యాలు నెరవేరుతాయి. కోర్టు వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది.

మే :

వృత్తి వ్యాపారాల్లో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు. కొంతమంది వ్యక్తులు మీ మీద దుష్ప్రచారం చేయగల ప్రమాదం ఉంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. అననుకూలమైన వార్తలను వింటారు.

జూన్ :

ఇదివరకు మీ వల్ల ఉపకారం పొందిన వ్యక్తులే యిప్పుడు మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో అననుకూలమైన పరిస్థితి యేర్పడుతుంది. అనారోగ్య సూచనలు ఉన్నాయి. ప్రయాణాల్లో ప్రయాస అధికంగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి ఆటంకాలు రావచ్చును.

జూలై :

అన్ని వ్యవహారాల్లోను క్రమంగా అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. సమయానికి యిదివరకు రావలసిన డబ్బు చేతికి రాదు. వ్యాపార వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అధికారుల వల్ల జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ఆగస్టు :

అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రతిష్ఠలు బాగా ఉంటాయి. మీ కంటె పెద్దవారు మీ సహాయం యిప్పుడు మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కలుసుకొంటారు. అలంకారవస్తువులు కొంటారు.

సెప్టెంబరు :

వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

అక్టోబరు :

సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకొనే ప్రమాదం ఉంది. వృత్తి వ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూ కూడా పెరుగుతాయి. ఉద్యోగంలో యితరుల నిమిత్తం మీరు శ్రమకు గురి కాగలరు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

నవంబరు :

భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. మీరు చాకచక్యంతో వ్యవహరించడం వలన వృత్తి వ్యాపారాల్లో రాబోయే చికాకులను తప్పించుకోగలరు. ప్రయోజనంగల వ్యక్తులను కలుసుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన యిబ్బంది కలగవచ్చు. దైవకార్యాలు నెరవేరతాయి.

డిశంబరు :

వ్యాపారంలో సాటివారి పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో చికాకులు యేర్పడి సర్దుకొంటాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు ఎందరో మిత్రులను కలుసుకొంటారు.

[వైశాఖం; ధనుస్సు, మకరం]

—మహేష్



మానవత్వం

కాఫీ చవిచూచి చవిచూచి తాగాడు రమణరావు. అది స్పెషల్ కాఫీ. అంటే తన భార్యామణి జయలక్ష్మి ప్రేమతో స్వయంగా చేసిన కాఫీ. రమణ తాగుతూ వుంటే తలుపు మరుగులోంచి చూచి చూచి ఆనంద డోలికల్లో ఊగుతోంది జయ. వీళ్ళిద్దర్నీ గమనిస్తూవున్న పుష్పవల్లి అట్టే మురిసిపోతుంది.

రమణరావు మల్లిక్ ఎండ్‌కో అసిస్టెంటు మానేజరు. జయలక్ష్మి ఎం.ఏ. కలెక్టరు పురుషోత్తంగారి ఏకైకపుత్రి. ఎవరో వచ్చివున్నారని చెప్పాడు పనిమనిషి రంగయ్య. పోతూ తలుపు ఓరగా వున్న జయలక్ష్మి బుగ్గను మెల్లిగా గిల్లుతూ వెళ్ళాడు. బుగ్గ కందిపోయింది. పెదవులు నవ్వాయి. పుష్పవల్లి నవ్వుతూ వంటింటిలోకి వెళ్ళిపోయింది.

బయట తన పాతమిత్రుడూ క్లాసుమేట్ రామదాసు కాచుకొని వున్నాడు. అతన్ని పిలిచి లోపల కూర్చోపెట్టాడు. వంటింటిలోకి వెళ్ళి అమ్మతో కాఫీ తెమ్మన్నాడు. తిరిగివస్తూ కళ్ళు లక్ష్మిని వెదిగాయి. తల్లి కనుగొని 'ఇంటికి వెళ్ళిందిరా యిప్పుడే' అంది. అదెట్లా వెళ్ళింది? నేను చూడలేదే, అనుకున్నాడు.

ఏపియాటిక్ ఇంజనీరింగు కంపెనీలో ఇంటర్‌వ్యూకుగాను వచ్చానన్నాడు రామదాసు. 'ఇంటర్‌వ్యూ బాగానే చేశాను కానీ...'

'కానీ?'

రామదాసు నవ్వాడు 'ఈకాలంలో మెరిట్ వుంటే చాలదు. పుల్ కావాలి. ఇన్‌ఫ్లుయెన్సు కావాలి'

ఇంతలో కాఫీ తెచ్చాడు రంగయ్య 'నే నిప్పుడే తాగాను' అన్నాడు రమణ కప్పు రామదాసు కందిస్తూ.

'ఏం పోస్టు అసలది? చెప్పలేదేం?'

'వాళ్ళ కంపెనీలో, ఫ్యాక్టరీలో పని చేసే వాళ్ళందరికీ క్వార్టర్సు వున్నాయి. అక్కడో హైస్కూలు వుంది. వాళ్ళదే. అక్కడో ఇంగ్లీషు టీచరు కావాలిట. అలవెన్సులన్నీచేరి మూటడెబ్బై రూపాయిలు.'

'అంతేనా?'

'అంతే. అదీ దొరకటం కష్టంగా వుంది ఈ కాలంలో. చిన్నచిన్న వాటికే మినిస్టర్లు అడ్డం వస్తారు. ఇప్పటికిది దొరికితే నాకెంతో సహాయంగా వుంటుంది.

నాన్న పోయి సంవత్సరం అవుతుంది. ఆ వుండింది ఇంతా అంతా తినేశాం. ఇద్దరు చెల్లాయిలు చదువుతున్నారు. విధవ అక్కయ్య ఇంట్లోనే వుంది.'

'ఈవేళే వూరికి వెళ్ళాలా? ఈ రాత్రి వుండిపోరాదూ?'

'అదేం అబ్బాయివా? ఈ రాత్రికి వుండమంటున్నావు? ఆ విషయం ఏదో తెలిసేవరకూ వుండరాదూ?' అన్నది పుష్పవల్లి.

'మన్నించాలండీ!' అన్నాడు రామదాసు వినయంతో.

'ఇంట్లో వాళ్ళందరూ ఒంటరిగా వున్నారు. కాచుకొని వుంటారు. పొయిరాత్రం బండికి వెళ్ళాలండీ'

మానవత్వం

"ఓహో!" అంది పుష్పవల్లి అర్థం చేసుకుంటూ.

'మరేం భయపడకమ్మా' అన్నాడు రమణరావు.

'ఇతనికీ వుద్యోగం దొరికితే తనూ, చెల్లాయిలూ అక్కయ్య అందర్నీ మనింటిలోనే వుంచుకుందాం.' తర్వాత రామదాసుతో—

'ఆ మేనేజరు నాకు తెలిసినవాడే రామదాస్. అతనితో మాట్లాడి ఆ ఎపాయింటుమెంటు నీకే వచ్చేటట్లు చేస్తాను'' ఈ మాటలు విన్న రామదాసు మనసు కొంత కుదుటపడింది.

*　　*　　*

మరుసటిరోజు వెంకటరమణ ఇంజనీరింగు కంపెనీ మేనేజరు ప్రసాద్‌గారికి ఫోన్‌చేశాను.

'హలో, ప్రసాద్‌గారూ మీ స్కూల్లో ఇంగ్లీషు టీచరు వేకెన్సీకి నిన్న ఇంటర్‌వ్యూ చేశారటగా?

'అవునే సెలెక్టుకూడ చేశాం. ఇప్పుడే ఆర్డరుకూడ పోతుంది.'

'అట్లనా, ఎవరికండి?

కుమారి జయలక్ష్మి'

'ఎవరండి?'

'కేరాఫ్ పురుషోత్తమరావు కలెక్టరు'

'మిస్టర్ ప్రసాద్ ఒక చిన్నఫేవర్. నేను సాయంత్రం మీయింటికి వచ్చి కలుసుకుంటాను.'

'సాయంత్రం యింట్లో వుండనండీ. నవరంగ్ సినిమా టిక్కెట్లు బుక్‌చేసి వున్నాను.'

'అట్లాగా? సరేనండి థాంక్స్,

రిసీవరు క్రిందపెట్టి వెంకటరమణ సెక్రెటరీని పిలిచి నవరంగ్ సినిమాలో సెకండుషోకు టిక్కెటు బుక్ చేయమన్నాడు.

*　　*　　*

'భలేరంగడు' మూడు వారాలుగా నడుస్తోంది. రద్దీ తక్కువగానే వుంది. సోడా ఫౌన్టెన్ దగ్గర ప్రసాద్, శ్రీమతి వాళ్ల పాప కోకాకోలా సేవించడం చూచాడు వెంకటరమణ. 'హలో ప్రసాద్‌గారూ' అంటూ దగ్గరకి పోయాడు. సిగరెట్లు, కూల్‌డ్రింక్సు పట్టాడు రమణకు. ప్రక్కన మళ్లీకొట్టులో ఓ కిళ్లీ తీసి నమలసాగాడు. క్యాడ్‌బరీస్ చాక్‌లేట్ ఒకటి తీసి పాపాయి అనూరాధ చేతిలో కిచ్చాడు, బెల్ అయింది. అందరూ లోపలకిపోయి కూర్చున్నారు.

ఇంటర్‌వెల్‌లో ప్రసాద్‌గారు బైటకు పోయి సిగరెట్టు ముట్టించారు. రమణ శ్రీమతికీ, అనూరాధకూ నవరంగ్ క్యాంటీన్‌లో కాఫీ ఆర్డరుచేసి తిన్నగా మరో కిళ్లీ నములుతూ ప్రసాద్ చెంత చేరాడు.

'ఆ ఎపాయింటుమెంటును గురించి మాట్లాడాలన్నారుగా?' ప్రసాద్‌గారే అడిగారు.

'దాన్నిగురించి చెప్పటానికే వచ్చాను' అన్నాడు రమణ అందుకుంటూ. 'రామదాసని ఒకతను అప్లయిచేసి వున్నాడండి చాల కావలసినవాడు. చాల డిజర్వింగ్.'

'ఈ విషయంలో హెడ్‌మాస్టరుగారే నండీ ఫైనల్ అథారిటీ. నేను వొరవ చేయడం సరికాదనుకుంటా.'

'ఇంటర్‌ఫియర్ కావడంకాదు కానీ,' అన్నాడు రమణ నవ్వుతూ 'అతన్నే పిలిచి మీరు పర్సనల్‌గా యింటరెస్టెడ్ అంటే ఒబ్లయిజ్ చేయరా?'

ప్రసాద్ అదోలా చూచాడు. తర్వాత—

'నేనుచెప్పితే కాదనడనుకుంటాను. దేనికీ విషయం ఆస్లైట్ దాటిపోయిందే''

'ఎందుకూ ట్రైచేసి చూడండిసార్, ప్లీజ్ నాకోసం. చాల డిజర్వింగ్ కేసండీ. నా కంపెనీలో వేకన్సీ లేనపోయ' అన్నాడు బతిమాలుతూ

'ఏమో ట్రయి చేస్తాగాని దేన్ని ప్రామిస్ చేయలేను' అన్నాడు ప్రసాద్ నాన్‌కమిటల్‌గా. షోదరు ముగిసి వెళ్లేటప్పుడు మళ్లీ రిమైండ్ చేశాడు రమణ. తర్వాత ఓ నిట్టూర్పు విడిచి 'ఏదో నేను చేయాల్సిన ప్రయత్నం చేశాను. తర్వాత దేవునిదయ' అనుకున్నాడు.

*　　*


మరుసటిరోజు ఆఫీసుకు పోయేముందు ప్రసాద్‌గారికి టెలిఫోన్ చేయాలనుకున్నాడు. అంతలో ఆయనే పిలిచాడు రమణను.

'హలో! వెంకటరమణా. నిన్న మీరు చెప్పిన కేసుగురించి విచారించాను...'

'చాలా థ్యాంక్సండి మీకు చాలా ట్రబుల్ యిచ్చాను.'

'ట్రబుల్ ఏమీ లేదుకాని ప్రయత్నం ఫలించలేదు'

'ఆ!' రమణ డిసపాయింట్ అయిపోయాడు.




అరిగిపోతున్నది వళ్లు!
కష్టించి పనిచేసే ప్రతినిమిషం ఖర్చవుతుంటుంది వంట్లో గ్లూకోస్.
అలుపు అనగా గ్లూకోస్ కొఱకు శరీరము పెట్టు మొఱ. గ్లాక్సోస్-డి, శుద్ధ గ్లూకోస్ పౌడర్, నిమిషాలమీద తిరిగి శక్తి కలిగిస్తుంది.
మీ శరీరంలో శక్తిని పుట్టించే మూలధనమే గ్లూకోస్. శరీరంలో గ్లూకోస్ తగ్గినకొలది మీరు బాగా డస్సిపోతారు. అప్పుడే వెంటనే గ్లూకోస్ పుచ్చుకోండి. తియగనుండు గ్లాక్సోస్-డి పాలలోగాని, పళ్ళరసాలలోగాని, మంచి నీళ్ళలోగాని, లేదా పట్టిగగాని తీసుకోవచ్చు. గుర్తుంచుకోండి. అందరు కోరేది గ్లాక్సోస్-డి యే.
గ్లాక్సోస్-డి
గ్లాక్సో యొక్క గ్లూకోస్ పౌడర్
GLAXOSE-D

dCA-GL 4a tel

మానవత్వం

'పేరేదైనా లేదంటారా? షేక్ షేక్ యువర్ హెడ్...' ప్రసాద్ నవ్వాడు.

'అదికాదు రమణ! ఆ క్లాసుతో పెద్ద యిబ్బందొచ్చిపడింది. నిన్న చెప్పాను గదా ఆ కుమారి జయలక్ష్మికి ఆర్డరు పోతుందని. ఆ ఆర్డరు ఉదయం పంపించేశాను. ఆమె చాలా పెద్ద రేకమెండేషన్ తెచ్చిపెట్టుకుంది. పంపెసి డైరక్టరే యింటరెస్టెడ్.'

'అయ్యనా? ఆ కుమారిగారిని 'కవర్' చేసుకుంటారా?'

'నేను మీరనేది!'

'కుమారి జయలక్ష్మి డ్యూటీకి రిపోర్టు చేయకపోతే'

'ఏమంటావు రమణా' ఏమంటున్నారు? నాకర్థం కావటం లేదు. అంత యిన్ఫ్లుయెన్సు యూజ్ చేసి సెలెక్టయి రిపోర్టు చేయకపోతుందా? కలగంటున్నారా? లేక పెద్ద ఎత్తున ఏదైనా ప్లాన్ వేస్తున్నారా?' అనడగాడు ప్రసాద్ నవ్వుతూ.

'అది రహస్యం చెప్పను' అన్నాడు రమణ నవ్వుతూ. 'ఉదయాన్నే ఆ ఉద్యోగానికి బదులు చెప్పింది'

'ఆ అమ్మాయి రాకపోతే మీ రామదాసుకు తప్పక వస్తుంది.'

'ఎలాగ?'

'అది నా సీక్రెట్. యూ సెన్స్ అక్సెప్ట్'

'చాల థ్యాంక్సండీ!'

'ఆ అమ్మాయి సంగతి?'

'నేను చూసుకుంటాను'

'అంటే?'

'కుమారి గారిని కిడ్నాప్ చేస్తానండీ!' అన్నాడు రమణ నవ్వుతూ. ఆశ్చర్యపోయాడు ప్రసాద్ ... నుంచా

ఠీవిగా లేచి నిలుచుని మరో ప్రశ్న అడిగేలోపల రిసీవరు పెట్టేశాడు రమణ నవ్వుతూ. అతని హృదయం సంతోషంతో ఊయలూగింది.

* * *

సాయంత్రం వాడు గాన్ వచ్చినట్లే జయలక్ష్మి వచ్చింది. కాఫీ కప్పు టీపాయ్ మీద పెట్టి వెళ్ళిపోయింది.

'రండి, కుర్చీ చూపిస్తే కూర్చోరా ... మాట్లాడాలి' అన్నాడు రమణ. కొంటెగా నవ్వుతూ వెళ్ళిపోయింది జయ. కాఫీలో తిరిగి నవ్వి ఎదురుగా కూర్చుంది. ఇద్దరూ కాఫీ తాగారు. మెల్లగా తలెత్తి చూచింది జయ.

'...... ఇంజనీరింగ్ ... నుంచి ఆర్డరు వచ్చిందా?' జయలక్ష్మి ఆశ్చర్యంతో చూస్తూ ఉండిపోయింది. ఏమీ చెప్పలేదు. నవ్వుతూ మళ్ళీ అడిగాడు.

'మీకెలా తెలుసు?'

'ఎట్లాగో నాకు తెలిసిందనుకో. నా ఉద్యోగం కానిదేమంటే నువ్వెందుకు అప్లయి చేశావు.'

'ఏం, నేనెందుకు అప్లయి చేయకూడదు?'

'నిజం చెప్పనా? నీకెందుకా ఉద్యోగం?' లక్ష్మి ఆశ్చర్యపోయింది.

'ఏం, ఏ. ఏమ్ పాసైనందుకు ఇంటి దగ్గర పూరకే వుంటే ఏం లాభం?'

'ఏం ... చదువుకున్న వాళ్ళందరూ ఉద్యోగాలు చేయాలా? లేదంటే స్త్రీలు కొంత మంది కూడా ఉద్యోగం?'

'ఎం ఏ చదువు!' అంది జయ కోపంగా.

'నిజం విన్నావా!' అంటూ నవ్వింది కుముదిని. 'వాళ్ళ ప్రతిభనంతా నిరూపించ ఉపాయాలు కనుగొనాలి...'

'చూస్తే' అన్నాడు రమణ ఆగమని తాగేస్తూ. 'ఏ మాటలో మాట. నేనూ ... మాట్లాడుకుందాం'

... మార్చి మార్చి చూచింది. ... నవ్వుతూ చెప్పాడు. ... చలించింది.

'... ఆ మ్మా యిహూ

పుస్తకాలు

స్నేహితులవలె పుస్తకాలు కూడా తక్కువ సంఖ్యలో వుండవలెను, వెతికి, గాలించి ఎన్నుకోవలెను.

మెదడుకు చదువు, శరీరమునకు వ్యాయామము వంటిది.

పుస్తకములు లేనిగది, ఆత్మలేని శరీరము వంటిది.

పుస్తకములు లేని ఇల్లు కిటికీలు లేని గృహము పూలు లేని తోట లాంటిది.

పుస్తకముల లాంటి అందమైన, ఆకర్షణీయమైన అలంకరణ ఇంటికి మరొకటి లేదు. పుస్తకము తెరచి, ఏమీ నేర్చుకోకుండా మూయుడము కష్టము.

ఉత్తమ గ్రంథములనే ముందు చదువాలి—లేనిచో వాటిని చదివే అవకాశమే నీకు లేకపోవచ్చును.

నాగరికతను ముందుకు తరలించుకుని వెళ్ళడానికి వాహనములు పుస్తకాలే

ఓడలు లేకుండా నౌకాయానము చేయలేమో, పుస్తకాలు లేకుండా ఉద్యోగ యిద్యాలు సాగించలేము.

పుస్తకాలు లేనిదే— దేవుడు నిశ్శబ్దంగా ఉంటాడు, న్యాయము నిద్రపోతుంది, ప్రకృతి శాస్త్రము స్తంభించిపోతుంది, తత్వ శాస్త్రము కుంటుపడుతుంది, చరిత్ర మూగదగును.

పుస్తకములు మనకు ఎన్నడూ పాత మిత్రులు కాని స్నేహితులు — తెలుసుకొని చదివిన ప్రతి పుస్తకము క్రొత్తదే.

పుస్తకాలు—రకరకములు, కొన్ని—సెలవులని ఉండవు — కొన్ని వ్రాసినవారి, కొందరు వ్రాయనివారిని వుంటాయి.

సేకరణ: ఎల్. మాలకొండయ్య

విప్పుడదా యింటో అన్నట్లు భుజా లెగ రేసి వెళ్లిపోయింది.

'మీ నాన్నగారి పుణ్యాన నీ కెంతో వుంది' అన్నాడు రమణ, తాను చెప్పదలచినది చెప్పే తీరుబాటు కోరటంతో.

'ఎక్కడా మనింట్లో దేనికీ తక్కువ లేదు. నీకా ఉద్యోగం అక్కరలేదు జయా, మానుకో ప్లీజ్.'

జయ విరగబడి నవ్వేసింది. 'అబ్బా బలేవారే మీరు! మన పెండ్లికి ఇంకా మూడు నెలలున్నాయి సుమా! అప్పుడే ఆర్డర్లు యివ్వడం ప్రారంభించేశారేం?'

'నిజంగానే చెప్తున్నాను జయా' రమణ సీరియస్‌గా చెప్పాడు. 'నీకీ ఉద్యోగం అక్కరలేదు. నేనే [illegible] అక్కరలేదని.'

'ఏం, నేను ఉద్యోగంచేస్తే మీకు నచ్చదా?'

'అదికాదు జయా. [illegible] చెప్తున్నా. మన [illegible] ఉద్యోగం అక్కర లేదన్నాను.'

'అంతమాత్రాన దీనికి సంబంధం ఏముంది? [illegible]. మీకు నచ్చదని చెప్పండి' [illegible] చెప్పింది.

'అట్లాగే [illegible] నువ్వెన్నాళ్లైనా ఈ ఉద్యోగం [illegible]. [illegible] కాదంటాను.' అన్నాడు నిష్ఠూరంగా.

'మీరింత స్వార్థపరులనుకోలేదు'

'ఇంట్లో [illegible] కాలేజీగా [illegible] అన్నాడు. '[illegible] [illegible] [illegible] మొగుళ్లు రారయా.'

'[illegible] అక్కడున్న [illegible] [illegible] [illegible] [illegible]?'

'[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ముఖంతో. ఆమె [illegible] [illegible] కళ్లల్లోకి చూస్తూ అడిగాడు రమణ. 'ఈ ఉద్యోగానికి [illegible] [illegible] [illegible] చేశావ్?'

లక్ష్మి కోపంతో [illegible] అవతలికి పోయి నిల్చింది.

'అంతకోపం అక్కరలేదు జయా. నేను



మానవత్వం

చెప్పేది సాంతం విను. తర్వాత తెలుస్తుంది. నే నెంత సెల్ఫిష్‌గా వున్నానని. నీకీ ఉద్యోగం ఇన్‌ఫ్లుయెన్సు వల్లనే దొరికింది కదా?'

'అందుకు?'

'సీనియర్ కలెక్టరుగారి కుమార్తెవు. హయ్యర్ సెకండరీలో [illegible] [illegible] [illegible] చేయగలగావు. నీవే ఒక [illegible] లో [illegible] [illegible] వుంటే [illegible] [illegible] వుండదు. నీకీ ఉద్యోగం దొరికేదికాదు. కాని కద తనలో నికే ఉద్యోగం [illegible] వుంటుంది.'

'ఉంటే?'

'ఎవరికి [illegible] వాళ్ళకు దొరకుతుంటుంది. ఎవరికి అవసరం లేదో వాళ్ళకు దొరుకుతుంది. [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible]. ఉద్యోగాలు [illegible] ఎందరు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తాటు. [illegible] [illegible] [illegible] వుణ్యం

వుంటుంది నీకు.

'వెంకట్!' అరిచింది జగు. వెంటనే [illegible] విశాల వక్షంపై వాలిపోయింది.'

'ఏమంటావ్ ఆపేద? మీకు కావలసినవారా.'

'అవును ఎయా నా క్లాసు మేటు'

'రేపే ఎక్స్‌ట్రా నే [illegible]. నా [illegible]. ఎంతో [illegible]? [illegible] [illegible] [illegible]?'

వెంకటరమణ నిశ్వసించాడు.

'నా ఫ్రెండును కావలిస్తే మరొకచోట [illegible] మంచి ఉద్యోగం ఇప్పించగలను. అంతేకాదు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] ఆయితే ఫరవాలేదు. [illegible] లో ఎంతో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తో [illegible] ఉద్యోగాలు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మన దేశంలో [illegible]

వుంటే దేశం ఎంతో బాగుపడి వుండును. నేనూ ఆ లిస్టులో చేరు ఉద్యోగం వదిలితే...'

'అది ఏ పేదవానికీ దొరకదు. ఇంకో స్వార్థపరుడు ఇన్‌ఫ్లుయెన్సుతో కొట్టుకుపోతాడు. అందరూ [illegible] వుంటేగా?'

'కావచ్చు జయా. కాని నీవు వద్దన్న ఉద్యోగం అస్సలు ఒక పేదకే దొరుకుతుంటే, అతనికి ఎంతో సహాయపడుతుంది. ఆ [illegible] నా కెంత ఎంతో [illegible] [illegible] తెలుసా?'

'ఆ సంతోషంలో, ఆ పూరింపులో నాకూ [illegible]. అది మీకు తెలుసా?'

'తెలుసు! నీవనా 'పుడ్ ఫి బెటర్ హాఫ్' గదా?' అన్నాడు చిలిపిగా [illegible]. సిగ్గుతో తలవంచుకొని వెళ్ళిపోయింది.

* * *


'నిం [illegible] [illegible]!' అన్నది [illegible] [illegible] [illegible]. 'మీ ఫ్రెండ్ [illegible] [illegible] ఉద్యోగ [illegible] [illegible] చేసింది.'

'అది త్యాగం కాదమ్మా' అన్నాడు [illegible] [illegible].

'తనకు అవసరమైనవన్నీ కావలసినవాన్ని [illegible] ఇస్తే అది త్యాగం. తన కవసరం లేనిదాన్ని తన కక్కరలేనిదాన్ని మరొకరికి దొరకనివ్వడం తామే [illegible] [illegible]. స్వార్థం. [illegible] [illegible] [illegible] వదిలివేయడం [illegible] [illegible]. ఒక మనిషి [illegible] [illegible] [illegible] [illegible]. అది మానవధర్మం. మానవత్వం అంటే'

[illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible]. ఆ [illegible] [illegible] [illegible] ప్రతిబింబం [illegible] [illegible] [illegible] [illegible].

'[illegible] [illegible] [illegible]' అని చెప్పి వంటింటిలోకి వెళ్ళింది. ●



మంచి చెడ్డలు



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

కొందరి స్వభావం మంచిదిగానూ, కొందరిది చెడ్డదిగానూ తోచవచ్చు, ఇలా వుండడం సహజమైనదే కావచ్చు. మంచిని చెడ్డలోకి మార్చడం అభిలషణీయం కాదు. చెడుగు వుంటే దానిని మంచిగా మార్చాలని అందరూ కోరుతారు.

'సంసర్గజా దోషగుణా భవంతి' అని పెద్దలు చెప్పిన వాక్యమొకటి ఉన్నది. ప్రాణుల కన్నింటికీ సహవాసం వల్లనే మంచిగాని చెడ్డగాని కలుగుతుందని దీని అభిప్రాయం. మంచివారి సహవాసంవల్ల చెడ్డవాడు మంచిగా మారడానికి చాలా కాలం పట్టవచ్చునుగాని, చెడు సహవాసం వల్ల మంచివాడు సులభంగా చెడునడతకు అలవాటు పడతాడు.

ఒకప్పుడు ఒక వేటకాడు అడవికి వేటకు వెళ్లాడు. ఆనాడు అతనికి ఏమీ దొరకలేదు. ఒక చెట్టుమీద ఒక గూటిలో రెండు చిలుకపిల్లలు కనబడ్డాయి. తల్లి ఎక్కడికో ఎరకోసం వెళ్లిపోయింది. వేటకాడు ఎంతో జాగ్రతగా చెట్టెక్కి వాటిని తీసుకుని తన బుట్టలో వేసుకున్నాడు కాని కిందికి దిగి వస్తూ వున్నప్పుడు ఒకపిట్ట ఎలాగో తప్పించుకుని ఎగిరిపోయింది. వాడు ఆ రెండో పిట్ట తప్పించుకుని పోకుండా ఒక దారంతో కాళ్లుకట్టి తీసుకుని పోయి ఒక కసాయివానికి అమ్మివేశాడు. వాడు దానిని ఒక పంజరంలో పెట్టి, ఆ పంజరాన్ని తన అంగడిలో వ్రేలాడగట్టాడు.

వేటకాని నుంచి తప్పించుకొనిపోయిన చిలుక ఒక బ్రాహ్మణుని యింటిలో వాలింది. ఆ యింటిలోని వారు దానిని జాగ్రత్తగా పట్టుకుని ఒక పంజరంలో పెట్టి ముద్దుగా పెంచసాగారు. చిలుకలకు మాటలు రావడం చాలా సులభంకదా! పంజరబద్ధమైన ఆ చిలుకకు ఆ యింటిలోని వారు మాటలాడుకుంటూవున్న మాటలే అప్రయత్నంగా వచ్చాయి. కొన్నాళ్లకది ఆ పంజరంనుంచి తప్పించుకొనిపోయింది. అది ఆ వూరి ప్రక్కనున్న మామిడి తోటలో స్వేచ్ఛగా కాలం గడపసాగింది.

కసాయివాడు కొన్నచిలుక కూడా కొన్నాళ్లకు ఎలాగో పంజరంనుంచి తప్పించుకొని ఆ మామిడి తోటలోనే నివసిస్తూ ఉన్నది.

ఒకనాడు ఒక బాటసారి ఒక వూరికి వెళుతూ, మిట్టమధ్యాహ్నవేళ ఎండపడి కొంచెం విశ్రాంతికోయి, దారి ప్రక్కనే వున్న ఆ తోటలో ఒక మామిడిచెట్టు నీడను నడుము వాల్చాడు. అతడలా విశ్రమించిన మరుక్షణమే అతనికి ఆ చెట్టు మీదనుండి కొన్నిమాటలు వినిపించాయి. 'ఎవడురా వచ్చినవాడు. ఇష్టం వుంటే నేనడిగినంత యిచ్చి మాంసం తీసుకుపో. ఆ అధిక ప్రసంగిని మెడపట్టి గెంటివెయ్యి. దాన్ని నరికి ముక్క ముక్కలు చెయ్యి. దాని తల వేరే ఉంచు. ఆ గాడిద కొడుకు యింకా రాలేదా? వీడిని యిక్కడి నుంచి పొమ్మను—' ఇత్యాదిగా ఆమాటలు కర్ణ కఠోరాలుగా ఉన్నాయి. అతడు తలెత్తి పైకి చూడగా ఒక చిలుక కనబడింది.


ఇక అక్కడ వుండడం భావ్యం కాదని ఆ బాటసారి కొంచెం దూరం పోయి మరొక చెట్టుక్రింద విశ్రమించాడు. కొద్ది సేపటిలోనే అతనికి ఆ చెట్టుమీది నుంచి కొన్నిమాటలు వినబడ్డాయి.


'అయ్యా! నమస్కారాలు దయచెయ్యండి, ప్రయాణపు బడలికచేత అలిసిపోయి నట్టున్నారు. ఈ చాపమీద విశ్రమించండి. మజ్జిగతేట దాహానికి యియ్యమన్నారా? ఈ విసనకర్రతో విసురుదునా?' ఇలాంటి మాటలు విని, ఆనందంలో అతడు చెట్టువైపు చూడగా ఒక చిలక కనబడింది.

బాటసారి ఆ శుకాన్ని చూచి 'నీ మాటలు ఎంతో మధురంగా ఉన్నాయి. నీవు ఆతిథ్యం యిచ్చినట్టుగానే వుంది! అంతకంటె ఎక్కువగానే సంతోషించాను. కొద్దిక్షణాల కిందట ఒక మామిడిచెట్టు కింద కూర్చుని ఆ చెట్టుమీది మీ జాతిపక్షి పలికిన కఠోరవాక్యాలు వినలేక— వెంటనే యిక్కడికి వచ్చాను. చాలా సంతోషమయింది. నా శ్రమ అంతా తీరిపోయింది' అని అన్నాడు.

అప్పుడది 'మే మిద్దరం సోదరులమే అది కసాయివాడి దగ్గర వుండడంవల్ల అలాటి మాటలు వచ్చాయి నన్నొక బ్రాహ్మణుడు పెంచాడు. ఇద్దరం పంజరాల బంధం నుంచి తప్పించుకొని స్వేచ్ఛగా తిరుగుతున్నాం—యిప్పుడు మా యిద్దరికీ కూడా సహవాస సంబంధం వల్లనే ఆయారీతుల మాటలు వచ్చాయి.' అని చెప్పింది.

మనం ఎలాంటివారి సహవాసం చేస్తే వారి స్వభావమే మనకూ సంక్రమిస్తుంది. ఉత్తముల సహవాసానికి యత్నించడం మన ధర్మం. ●





జరిగిన కథ

రాజ్యలక్ష్మమ్మగారి కొడుకు రాజశేఖరం అతనికి రాధతో వివాహమైంది. కాని, కొన్నాళ్ళకే ఆమె అందరికీ దూరమైపోయింది. రాజశేఖరం రాధ తలపుల్లో పిచ్చివాడైపోయాడు. భరించుకోలేక తనకి సాయంగా వుంటుందని రాధ చెల్లెలు మాధవిని రమ్మని రాసింది రాజ్యలక్ష్మమ్మ. రాజశేఖరానికి మాధవిలో రాధ కనిపించింది. అతనికి కొంత శాంతి కల్గింది. సారధి మాధవి అన్నగారు. అతనికి అరుణతో పెళ్ళి ఏర్పాటైంది. మాధవిపై సారధి ఎక్కువైన అనురాగం కురిపించడం అరుణకి ఇష్టముండేది కాదు. ఏ తలంగా ఇద్దరి మధ్య వివాదాలు వస్తుండేవి. మాధవి ఆ చోటు విడిచి పెట్టి వెళ్ళిపోతుంది. [illegible] ఉద్యోగం సంపాదించుకుంటుంది

9

అనూరాధ దగ్గర నుంచి జాబు వచ్చిందా రోజునే—వేదాంతం చదువుకోవడం లేదు గదా అనుకొంటూ మాధవి ఆ లేఖలోకి వంగిపోతూ—

'ఒక క్షణం ఈ జీవితం మహాభార మనిపిస్తోంది. ఈ బ్రతుకుపై అంతులేనంత విరక్తి జనిస్తుంది. ఎందుకీ ప్రేమలు?! ఎక్కడివి అనురాగాలూ?! అనుబంధాలూ!!

మరో క్షణంలో యిదే జీవితం అత్యంత మధురమైనదనిపిస్తుంది. పూలతోటలా కనులముందు అందాల్ని విరజిమ్ముతుంది.

కానీ ఆ భావన నిలిచేది కొన్ని క్షణాలే!!! ఆ మధురసుధారాశి కలలా కరిగిపోతుంది వెంటనే.

మళ్ళా బాధిస్తుంది మనస్సు ఏ దూర తీరాలకో ఏమిటీ విచిత్రం?!

బావ మారిపోయాడు మాధవీ!! ఎందుకిలా మారిపోయాడని అడక్కు! నాకే తెలియడం లేదు. నీకేం చెప్పగలనింకా?!

అనూరాధ తనదేమీ కానట్టు, అనురాగమంటే ఏమిటో అన్నట్టు, సుదూర నక్షత్రాలలా, అపర శంకరాచార్యులా నీతి వాక్యాలు వల్లించుతున్నాడు.

ఎవరు కదిలించారు బావ మనస్సు నంతగా! ఊహాచిత్రాల నెంత అందంగా చిత్రించుతున్నాడని చెప్పను? ఆ చిత్రాలలో ఎవరివో పోలికలు నాకు తెలిసినవే అనిపించుతోంది. ఆ అందాల సుందరి నాకు ఎప్పుడో, ఎక్కడో పరిచయమైనట్టు అనుమానం కలుగుతోంది. ఊహాల ఊయల పై ఊగుతూ, లోకాన్నే మరిచిపోయాడు. ఆ కనులలో ఎప్పుడూ ఏదో ఊహ తళుక్కుమంటూనే వుంటుంది.

వెన్నెల వెలుగులో తనను తాను మరిచి మధురంగా పాడుకుంటాడు—ఎంత కమ్మని గేయాలు వ్రాశాడో? కవికూడా బావలో నిలిచిపోయాడు.

ఎవరా ఊహాసుందరి?! బంగారు కలల్ని అల్లుతూ, అందాలొలికే రంగుల్ని జల్లుతూ జీవితాన తీయగా, హాయిగా నవ్వుతోందట!

ఎవరు? బావా! అంటే 'ఊఁ! ఎవరని చెప్పను? ఏమని నా హృది విప్పను?!' అంటూ మరో లోకంలో వున్నట్టు మాట్లాడతాడు.

నన్ను విస్మరించినందుకు బాధ లేదు. కానీ అమ్మా నాన్నల ఆశలన్నీ నిలువునా కూలిపోయాయి. అనూరాధే మా కోడలు అనుకున్న అత్తయ్య ఊహాసౌధం పునాది కూడా కన్పించకుండా అదృశ్యమౌతోంది. అందుకే నలిగిపోతోంది నా హృదయం. ఆరని అశాంతి అగ్నిగుండమై ప్రజ్వలించుతోంది అందరి హృదయాల్లోనూ.

'అనూరాధా! నిన్ను బాధపెడుతున్నాను గదూ! ఏం చేయను?! [illegible] మనస్సు వుంది చూశావ్! [illegible] అంతా అక్కడే ఆరంభ... ఏ క్షణాన ఏ ఊహ ఏ రంగుల్ని వెలువరుస్తుందో చెప్పలేం! ఆ ఊహా ప్రవాహాలు! బ్రతుకునే శాసించుతుంది. పెద్ద మలుపునే సృష్టించుతుంది జీవితాన. ఆ మలుపుకు కారణం మనస్సే! అంత విచిత్రమైందాన్ని 'నాది' అనుకుని ఈ మానవులంత తేలిగ్గా మోసపోతున్నారో చూడు'

ఇదీ! వేదాంతం మొదలు ఆ క్షణం నుంచి ఉపన్యాసం వినలేక తలవంచుకుని వెళ్ళిపోవలసిందే ఎవరైనా.

ఏం జరిగింది బావ జీవితాన? ఎవరు ఎదురయ్యారు? ఏ దడితే నిరాకరించావంటావ్? 'అనూ!' అని ఆప్యాయంగా పిలిచే బావ 'అనూరాధా!' అంటూంటే నా మనస్సుపై పిడుగులు రాలుతున్నాయి. నన్నెవరో మోసం చేస్తున్నట్టు [illegible]లోకి పోతున్నాను. బాధతో విలవిల లాడిపోతోంది హృదయం.

దీనికి నీ నుంచి చల్లని సమాధానం రావాలి! నా మనస్సుకు నచ్చే జవాబు కావాలి! బావనుకూడా కదిలించే వాక్యాలు వ్రాయాలి. నీలో అంత ప్రతిభ వుంది. అదిగాక యిది 'అనూరాధ' నీ జీవిత సమస్య! ఎలా పరిష్కరించుతావో! చూస్తాను. మన

నున మనస్సైన నన్ను వూరడించి ఆత్మ విశ్వాసాన్ని అందించగలవనే—

ఆశించుతూ—'

వేయికన్నులతో—ఎదురుచూస్తూ—

నీ

అనూరాధ'


ఆ లేఖ చదవగానే మాధవి కనుబొమలు ముడిపడ్డాయి, ఆలోచనా భారంతో. ఎంతోసేపు అలాగే కూర్చుండిపోయింది. ఆమె హృదయాంతరంలో వింతైన సంచలనం చెలరేగింది. మరోసారి చదివింది. జవాబు ఏమని వ్రాయాలో తోచకుండా పోయింది ఎంతోసేపటి వరకు.

'శ్రీకాంత్ ఆమెకూ 'సమస్య'ను సృష్టించాడు. అతని వూహాసుందరి ఎవరో గ్రహించింది. కాని ఆ రహస్యాన్ని విప్పి వ్రాయడం వలన యింకా యిబ్బందులే గానీ లాభం కలిగేట్టు కన్పించలేదు. జవాబు వ్రాయాలంటే తన మనస్సు వెల్లడి చేసుకోవలసిందే కొంత వరకు. అపుడు అనూరాధ మనస్సు గాయపడుతుంది. తన మనస్సును మనస్సైన స్నేహమయే ఆ వూహాసుందరి అని తెలియగానే విరక్తితో ఏమైపోతుందో! ఎంతటి త్యాగానికైనా వెనుదీయదు!' ఇవే వూహలు మాధవిని నిలువనీయడం లేదు.

ఆ రాత్రంతా ఆలోచించి సమాధానం వ్రాసింది. ఆ లేఖలో శ్రీకాంతుని గురించి కొంచెంగానే వ్రాసింది. 'మీ బావకు తరగని ఆస్తి వుంది. అయినా ఉద్యోగంలో జాయినయితే యింకా పెరుగుతుంది అతని హోదా! ఈ నీ సమస్యకు పరిష్కారం చూపించుతుంది కొంతవరకు. స్వంతంగా వో సంస్థను మీరున్నచోట ఆరంభించేకన్నా దూరాన ఎక్కడో వుద్యోగంలో స్థిరపడితే బావుంటుంది. నీపైనున్న అనురాగలత తిరిగి చిగురించుతుంది. ఆ, వూహాసుందరి రూపమూ కరిగిపోతుంది క్రమక్రమంగా' ఆ జవాబు నచ్చినట్లు వ్రాసింది అనూరాధ వెంటనే. శ్రీకాంత్ కూడా వెంటనే వుద్యోగం కోసం అప్లయి చేశాడని తెలియపరచింది. తృప్తిగా నిశ్వసించింది మాధవి.

* * *

సారధి వెళ్ళగానే జాబు వ్రాశాడు మాధవికి. అతని మనస్సెంతగానో నలిగి



No. 60 : 16 CLUES

(1) Ordinary everyday experience is enough to show that hostile Aggression / Expression is an extremely common response to frustration.

(2) Anger / Hunger is the greatest anarchist in man, next to egoism.

(3) All living matter survives by Change / Chance.

(4) Civilization / Liberation has always been a fighting cause.

(5) Death cannot de indefinitely Defied / Denied.

(6) Education / Religion begins with the birth of a child.

(7) The progress of a nation depends on the Excellence / Performance of her leaders.

(8) The desire to hurt and to Hate / Humiliate lies dormant in each of us.

(9) Man, after all, is the king of beasts, and if you wish to Improve / Influence him, you must treat him with respect.

(10) No egotism is completely criminal, no devotion completely holy, no action follows a truly pure Inspiration / Motivation.

(11) No generation can afford to forget that where men's hearts are there is humanity's Measure / Treasure.

(12) Economists have always been concerned with questions of Policy / Priority.

(13) Humorous persons are usually more Reasonable / Sociable than others.

(14) The really happy children are those who are most helpful and are given a little Respect / Responsibility.

(15) To be Shy / Touchy is almost invariably to be unhappy.

(16) Our Will / Work is the outward expression of our inward character, moral or otherwise.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిటిక్విజ్ వీక్లీలో ప్రచురించబడును.

* లిటిక్విజ్ వీక్లీ ఉచితకాపీని అడిగి తీసికోండి.

లిటిక్విజ్ నెం. 60 – 16 క్లూలు

1. నిరాశకు అత్యంత సామాన్య ప్రతిక్రియ తీవ్ర ఆక్రమణ/ఉద్ఘాటన అయివున్నది. దానిని తెలుపుటకు సాధారణ అనుభవ నిత్య దిన కృత్యాలు చాలు.

2. అహంకార అనంతరం మానవునియందు ఆగ్రహం/ఆకలి అన్నిటికంటె ప్రజల విప్లవకారి.

3. ప్రతి జీవిత వస్తువు సంయోగం/పరివర్తనవల్ల సజీవమై యున్నది.

4. సభ్యత/స్వతంత్రత సర్వదా పోరాడ యోగ్య ఉద్దేశ్యమై యున్నది.

5. అనిశ్చితకాలంవరకు మృత్యువు ధిక్కరించ/లేదన బడజాలదు.

6. శిక్ష/ధర్మం శిశువుకు జన్మతోనే ఆరంభమౌతుంది.

7. దేశ ప్రగతి దాని నాయకుల శ్రేష్ఠత్వము/కార్యముపై నాధారపడియుంటుంది.

8. మనలో ప్రతిఒక్కరియందును గాయపరచే మరియు అసహ్యించే/సిగ్గుపరచే ఇచ్ఛ గుప్తమై వుంటుంది.

9. మానవుడు అన్ని విధాలా, అఖరుకు/జంతువులరాజు మరి మీరు అతనిని బాగుపరచ, ప్రభావితునిజేయ గోరేయెడల మీతోపాటు ఆదరపూర్వకంగా గౌరవించవలెను.

10. ఏ అహంభావమున్ను సంపూర్ణ అపరాధంకాదు, ఏ భక్తియున్ను సంపూర్ణ పవిత్రం కాదు, ఏ కార్యమున్ను సంపూర్ణంగా శుద్ధ ప్రేరణ/ఉద్దేశ్య అనుసారమైనది కాదు.

11. మానవుల హృదయాలుఎచటనున్నవో అచ్చట మానవతయొక్క పరిమాణము/సంపద గలదు అనే విషయం ఏతరమున్ను మరువరానిది.

12. అర్థశాస్త్రీయులుసర్వదా నీతి/ప్రాథమికత సమస్యలలో నిమగ్నులై వుంటారు.

13. వినోదప్రియ వ్యక్తులు మామూలుగా ఇతరులకంటె ఎక్కువ జ్ఞానం గలిగి/కలిసిమెలిసి వుంటారు.

14. నిజంగా సుఖమైన పిల్లలు అత్యంత సహాయకులు మరియు కొద్ది గౌరవం/బాధ్యత ఇవ్వబడినవారే.

15. సిగ్గుగా / చిరచిరలాడుచు వుండుట దాదాపుగా దుఃఖభాజనమై యుండుటవంటిదే.

16. మన సంకల్పం/కార్యం, నైతికమైనా లేక కాకపోయినా మన ఆంతరంగిక స్వభావము యొక్క బహిర్గత ప్రకటనయైవున్నది.

మన షులా...

పోతున్నట్లు గ్రహించి తాను వుద్యోగంలో జాయినవ్వడం ఏ మాత్రం యిష్టంలేదని తెలుస్తోంది ఆ లేఖ ద్వారా. కానీ 'తప్పదు ఆ నరకంనుంచి... ముందా పేదరికంనుంచి అన్నయ్యను తప్పించాలి' అని నిశ్చయించుకుంది దృఢంగా. తిరిగి జవాబు వ్రాసింది అన్నకు ధైర్యం జెబుతూ.

స్కూలు వాతావరణం వుత్సాహకరంగానే వుంది. అప్పుడే విచ్చుతున్న పువ్వుల్లా, నవ్వుల జల్లుల్ని చల్లుకుంటూ, అల్లరిచేస్తూ కాలాన్ని సరదాగా గడిపివేసే విద్యార్థులు ఆమెనెంతో ఆకర్షించుతున్నారు. నిరాడంబరంగా వెన్నెల రేఖలా, విరిసిన పువ్వులా, వుండే మాధవి అంటే వాళ్ళకు ఎంతో యిష్టం.

'టీచర్! గులాబీ తీసుకుంటారా?' ఎర్రని గులాబీనందించుతుందో అమ్మాయి నవ్వుతూ.

'మల్లెల్ని తీసుకోరూ!!' అంటూ, వినయంగా అర్థిస్తుంది మరో విద్యార్థిని. ప్రతిరోజూ ఎవరోఒకరు ఏదో ఒకరకం పూలు తెచ్చి అందిస్తుతారు అనురాగపూర్ణ హృదయాలతో ఆమెను దేవతలా ఆరాధించుతూ.

ఆమె క్లాసులోకి రాగానే నవ్వుతూ 'విష్' చేస్తారందరూ. పాఠం మొదలెట్టగానే టీచర్ ముఖంవంకే తదేకంగా చూస్తూంటారు. ఓపికతో ఎవరేప్రశ్న వేసినా జవాబు చెప్తుతుంది మాధవి విపులంగా—

ఆ కంఠాన ధ్వనించే మధురిమకందరూ మొగ్ధులైపోతారు. విషయాన్ని సరైన, అర్థవంతమైన మాటల్లో విప్పి చెబుతుంది. ప్రశ్నల్ని సృష్టించి, అనుమానాల్ని రేకెత్తించి విద్యార్థుల హృదయాల్లో కుతూహలాన్ని మేల్కొల్పుతుంది.

నవ్వుతూ మాట్లాడిస్తుంది. రవ్వంతైనా విసుగుదల పొడసూపదా అనురాగమయి వదనంలో. విద్యార్థులతోనిదే లోకమన్నట్లు వాళ్ళతోనే గడుపుతుంది ఏ మాత్రం విశ్రాంతి లభించినా, ఆత్మీయంగా పిలుస్తుంది. అందుకే 'మాధవి టీచర్ ఎంతో మంచివారు' అనుకుంటాయి

LitQuiZ No. 60

Rs. 1,00,000

1970 — Rs. ONE LAC

1st PRIZE Rs. 40,000 | **UP TO 3 ERRORS Rs. 20,000** | **MINIQUIZ** Ⓐ Rs. 10,000 Ⓑ Rs. 10,000 Ⓒ Rs. 10,000 Ⓓ Rs. 10,000

లిట్ క్విజ్ నెం. 60 అధికార ఎంట్రీ ఫారము

బహుమతుల మొత్తం రు. 1,00,000. ఆఖరు ముగింపు తేదీ 14-1-70 బుధవారం

ADDRESS: LITQUIZ No. 60, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక 1) ఒప్పుకున్నవాటిలో మీరు వద్దనే పదమును కొట్టివేయుండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయుండి. (3) ఎంట్రీఫీజును M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారముతో జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరించబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం 60, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

1		Re. 1
1	AGGRESSION	EXPRESSION
2	ANGER	HUNGER
3	CHANCE	CHANGE
4	CIVILIZATION	LIBERATION
5	DEFIED	DENIED
6	EDUCATION	RELIGION
7	EXCELLENCE	PERFORMANCE
8	HATE	HUMILIATE
9	IMPROVE	INFLUENCE
10	INSPIRATION	MOTIVATION
11	MEASURE	TREASURE
12	POLICY	PRIORITY
13	REASONABLE	SOCIABLE
14	RESPECT	RESPONSIBILITY
15	SHY	TOUCHY
16	WILL	WORK

2		Re. 1
1	AGGRESSION	EXPRESSION
2	ANGER	HUNGER
3	CHANCE	CHANGE
4	CIVILIZATION	LIBERATION
5	DEFIED	DENIED
6	EDUCATION	RELIGION
7	EXCELLENCE	PERFORMANCE
8	HATE	HUMILIATE
9	IMPROVE	INFLUENCE
10	INSPIRATION	MOTIVATION
11	MEASURE	TREASURE
12	POLICY	PRIORITY
13	REASONABLE	SOCIABLE
14	RESPECT	RESPONSIBILITY
15	SHY	TOUCHY
16	WILL	WORK

3		Re. 1
1	AGGRESSION	EXPRESSION
2	ANGER	HUNGER
3	CHANCE	CHANGE
4	CIVILIZATION	LIBERATION
5	DEFIED	DENIED
6	EDUCATION	RELIGION
7	EXCELLENCE	PERFORMANCE
8	HATE	HUMILIATE
9	IMPROVE	INFLUENCE
10	INSPIRATION	MOTIVATION
11	MEASURE	TREASURE
12	POLICY	PRIORITY
13	REASONABLE	SOCIABLE
14	RESPECT	RESPONSIBILITY
15	SHY	TOUCHY
16	WILL	WORK

4		Re. 1
1	AGGRESSION	EXPRESSION
2	ANGER	HUNGER
3	CHANCE	CHANGE
4	CIVILIZATION	LIBERATION
5	DEFIED	DENIED
6	EDUCATION	RELIGION
7	EXCELLENCE	PERFORMANCE
8	HATE	HUMILIATE
9	IMPROVE	INFLUENCE
10	INSPIRATION	MOTIVATION
11	MEASURE	TREASURE
12	POLICY	PRIORITY
13	REASONABLE	SOCIABLE
14	RESPECT	RESPONSIBILITY
15	SHY	TOUCHY
16	WILL	WORK

FREE Ⓐ

AGGRESSION	EXPRESSION
ANGER	HUNGER
CHANCE	CHANGE
CIVILIZATION	LIBERATION

FREE Ⓑ

DEFIED	DENIED
EDUCATION	RELIGION
EXCELLENCE	PERFORMANCE
HATE	HUMILIATE

60

FREE Ⓒ

IMPROVE	INFLUENCE
INSPIRATION	MOTIVATION
MEASURE	TREASURE
POLICY	PRIORITY

FREE Ⓓ

REASONABLE	SOCIABLE
RESPECT	RESPONSIBILITY
SHY	TOUCHY
WILL	WORK

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, వివరాలను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఒప్పుకొనుచున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/-. ఈ షీట్లు ఎంట్రీ ఫారము (4 కూపనులకు) ఫీజు రు 4/- M. O. రసీదు/I P.O./లిట్‌క్విజ్ క్రాస్ చేసిన/ప్రైజ్ కార్డు జతపరుస్తున్నాను. నా పేరు.........................

60 (ASVP)

CAPITAL LETTERS

NAME...

....

ADDRESS ....

....

....

POST.........................DIST.....................

ఈ షీట్లు ఫారమును కత్తిరించివేయవలెను

ఆ పని పూర్తయాక. ఆమె కన్పించగానే ఆనందోత్సాహాలతో ప్రాణులాగా పోతారు వృద్ధులలా.

ఇంటికి చేరగానే సిరజ ఆప్యాయంగా పలుకరించేది. ఆ కుటుంబంలోని వ్యక్తులందరూ ఎంతో వాత్సల్యాభిమానాల్ని చూపేవారు ఆమె మీద. లలిత 'స్వర్గసీమ'గా మనస్సుకు హాయి పరవశతో మధురమైన పలుకు గిలిగింతలు. 'పల్లె'లోని వాతావరణం ఉలుకుపలుకులేని ఒడిలో జలదరింపుతోందిప్పుడు

'ఆ కామాక్షమ్మగారి మూతి విరుపుల్ని, వ్యంగ్యోక్తుల్ని ఎలా భరించగలిగాను!' అని ఆశ్చర్యపడుతోందిప్పుడామె. అరుణ మదిలో మెదలుతున్న ఇదుర్గా చెప్పాలంటే — 'అన్నయ్య బ్రతుకున సంతోషం నింపింది' అని రాధకు వ్రాసింది పూర్వమే —

రాజశేఖరం సిద్ధమేనా! అనుకోలు. వెంటనే మద్రాసు ఉత్తరం వ్రాసింది. కామాక్షమ్మగారి సమాధానం చూడగానే మనసెంతో బరువెక్కింది లోలోన. రాజశేఖరం నిన్నటి 'సంగతి' విన్నప్పుడు యిప్పటికీ తిరిగిరాలేదని వ్రాసింది. అప్పుడప్పుడు డబ్బు కావాలని క్షేమంగానే ఉన్నానని ఉత్తరాలు వ్రాస్తున్నాడని తెలియబరచిందామె.

'ఏమిటీ విచిత్రవ్యక్తి?! రాధ అన్నయ్య అంతగా నా జీవితాన సరిగ్గా పెనవేసుకుంటోందా యింకా?! ఇదెక్కడి అనురాగం!! మరీ అంత మృదుహృదయుడా వాడు?! అత్తయ్య మనస్సెంతగా కుమిలిపోతోందో! ఏమౌతుంది బావ భవిష్యత్? ఏ మనుష్య ఆకారంలో వెలుగుతుందో? లేక అంధకారమే నిండిపోతుందా?! వద్దు! భగవాన్! ఆ విచిత్ర యువకుని జీవితాన తిరిగి అనురాగం ఏరులై ప్రవహించనీ! ఆనందం వర్షించనీ!' మనస్సులో భగవానునికి ప్రణమిల్లింది.

ఆ రోజున న్యాయమూర్తి తిరిగి వస్తూండగా ఎవరో పరిచితమైన వ్యక్తి దూరంగా కన్పించి ఆగిపోయాడు.

'రాజశేఖరం బావగారు గదా! అదే నడక! అదే క్రాపింగు! ఉహూ! కాదు!' నిట్టూర్చిందామె.

'ఏమిటీ విచిత్రం?' — అమ్మ కన్న

మనుషులా...

దిక్కులలో ఎవరికీ అనందం అందదే! ఎవరి శాపం యిది?! ఎందుకింత నిర్దాక్షిణ్యంగా శిక్షించుతున్నాడా మాధవుడు! ఏ అనుభవానికి నోచుకోని తానెంతకాలం యిలా ఒంటరిగా జీవించాలి? అన్నయ్యను అదుపుచేయగలనా!' భవిష్యత్తు ఆ క్షణంలో భయంకరంగా కన్పించిందామెకు. మొదటిసారి జీతం అందగానే ఇద్దరికీ పంచుకుని మద్రాసు పంపించింది మిగిలిన డబ్బును. ఆ సంగతి అన్నయ్యకూడా తెలియజేసింది.

'డబ్బు కావలసినా వెళ్ళాయే! నీ ప్రేమ నచ్చదే! కుటుంబ గౌరవం అర్థంలేని భయాన్ని సృష్టించుకుంటావు. అసలు గతస్మృతులే మనస్సు అల్లకల్లోలం చేస్తున్నాయి' అని వ్రాశాడు.

ఆ ఉత్తరం చదువుతూ ఆ యువకుని పిల్లలకు ట్యూషన్ చెప్పడం ఆరంభించింది. ఆ సాయంత్రం ఒక గంట యువతి అన్నను మర్యాదగా చేసింది. వెంటనే మూడు పెళ్ళి అలాగే పంపించింది. సారథికి పెళ్ళికి డబ్బు అందుకోవడానికి అభిమానం అడ్డొస్తోంది. కాని అవును దాని ఆవేదనాల్ని ఒలిచేస్తున్నాయి అన్న నవ్వుల్ని చూడంగా పారద్రోలుతున్నాయి. సమయం అనుభవించాను. అనాథ్రాక్షి తన మనస్సులోని బాధ ఎక్కడ బయటపడి పోతుందో అని.

ప్రశాంతి అందగా లభించడం లేదామెకు. మనస్సు ఏదో తెలియని వ్యథ పడుతోంది అప్పుడప్పుడు. సారథి ఆరోగ్యం బాగుండలేదని తెలిసినప్పటినుంచి 'డబ్బు లేక ఆ డబ్బును పొదుపు చేసి వైద్యం చేయించుకోలేడేమో!' అని మథనపడసాగింది. ప్రత్యేకంగా ఆరోగ్యాన్ని గురించి జాగ్రత తీసుకోమని చెబుతూ ఉత్తరం వ్రాసింది.

అమెరికానుంచి జాబువచ్చింది. శ్రీకాంత్ 'ఇంజనీరు'గా జాయినయ్యాడు అంటూ. కాని ఎక్కువేమీ వ్రాయలేదు. ఒక సమస్య తీరిందని తృప్తిగా నిశ్వసించింది.

ఆదివారం కొన్ని పూర్తిగాలేదని ఉదయాన్నే ప్రైవేటు ట్యూషను పెట్టింది. విద్యార్థులందరూ వచ్చిన తర్వాత పాఠం మొదలెట్టింది. తర్వాత 'ప్రాక్టికల్'

కోసమై 'లాబ్'కు తీసికొని వెళ్ళింది. 'ప్రాక్టికల్', చేస్తూండగా 'ప్రిన్సిపాల్' ప్యూనుచేత కబురంపించింది 'మాధవి కోసం ఎవరో వచ్చారని.'

ప్రాక్టికల్ పూర్తికాగానే 'విజిటర్స్ రూము' దగ్గరకు వెళ్ళింది 'ఎవరా? వచ్చింది!' అన్న కుతూహలాన్ని అణచుకుంటూ.

ఆ గదిలో సోఫాలో కూర్చున్న వ్యక్తిని చూడగానే నివ్వెరపోయింది.

'ఏంచేస్తున్నావు? శ్రీకాంత్ అసలు గుర్తున్నాడా అని నా సందేహం?' నవ్వుతూ ప్రశ్నించాడు శ్రీకాంత్.

ఆశ్చర్యంనుంచి తేరుకుని అన్నది —

'బాగ ఉన్నారా!' అడిగినంతే మాట్లాడే స్నేహము తెలిసి వెలిగే భావాన్ని చెరిగిపోనీయకుండా.

'ఏమిటీ! బావా? ఇలా వచ్చారే మాట్లాడరు! ఏం చేస్తున్నారు?'

ప్రశ్నల వర్షం కురిపిస్తూనే కుతూహలంగా ప్రశ్నిస్తూ.

'క్షేమమే!' ముక్తసరిగా జవాబిచ్చాడు శ్రీకాంత్. ఎప్పుడూ ఆమె మాటను వదిలి పెట్టేది.

'అవును! నా కిప్పుడే పోస్టింగ్ అయ్యింది. హైదరాబాదంతా చూడాలనుకున్నాను! ఈ సాయంత్రం రండి' అన్నాడు.

ఆ మాట వినగానే ఆమె గుండెల్లో అవ్యక్తమైన భావాలు పడుగుపేకల్లా అల్లుకుపోతాయి. అసలు కోరుకునే యువతికి చేయూతనిస్తాడేమో అన్న సందేహం రావటంలా మెదులుతోంది లోలోన. కాని పైకి మాత్రం ప్రశాంతంగానే వుంది.

'క్షమించండి. రాలేను'

'ఏం? పెళ్ళికదా? మరోసారి వెళ్దామంటావా?'

'కాదు, మా సిరజా, నేనూ కలిసి వ్యంగ్యంగా మాట్లాడాం!' అన్నది.

అదైన మాట్లాడకుండా ఉండిపోయాడు క్షణంసేపు.

'అమెరికా కబురులతో తెల్లవారేదాకా జాయినయ్యావా?' ప్రశ్నించింది. తలవూపాడతను సమాధానంగా.

'మరి పెళ్ళి ఎప్పుడు' తిరిగి ప్రశ్నించిందామె.

'ఎప్పుడు?' ఆశ్చర్యం నిండిన కళ్ళెత్తి చూస్తూ చెప్పలేకపోయాడు,

'మీ యిద్దరికీ!'

'ఏమిటి? మీ రంటున్నది! అనూరాధకూ నాకూ వివాహమని చేసిరన్నారు?'

'వేనే! అంటున్నాను!'

'మీరా!!' నోట మాట రాలేదతనికో నిమిషం గడిచేవరకూ. అప్పుడు! నేనే అన్నట్లు తల వూగించిందామె.

'అయితే యింకా మీరు నన్ను అర్థం చేసికోలేదన్న మాట! అనూని పెళ్ళాడదామన్న వూహ మొదట్లో వున్న మాట నిజమే! అదీ అమ్మ చిన్నప్పటి నుంచీ పోరు పెడుతూండడంవల్ల. కాని యిప్పుడా వుద్దేశ్యంలేదు. కారణం అడిగినా చెప్పలేను. కొన్నింటికి సరైన సమాధానాలు లభించవని మీకు తెలుసుగా!'

'అనూరాధ అందం నచ్చలేదా?'

హేళనగా నవ్వాడతను. ఇబ్బందిగా కదులుతూ అన్నాడు —

'అందాలబొమ్మే! అనూరాధ! కాదనలేరెవ్వరూ! కాని అందం ఒక్కటే అన్ని వేళలా మనిషిని ఆకట్టుకోలేదు!'

'అనూ మనస్సు గాయపడదా! మీ నిర్ణయం వింటే!'

'గాయపడుతుంది కాని ...మాధవిగారూ... కొన్ని విషయాలు మనస్సుల్నే గాయపరిచి కాలమూ శాసించుతాయి. గాయపరుస్తాయి. వాటిని ఎదిరించినా ప్రయోజనం వుండదు. అనూరాధ బాధపడుతుందని పెళ్ళాడతాననుకోండి. మనసు మనసులేని ఆ బంధం ఎన్నాళ్ళు నిలుస్తుందంటారు? మీకంత అభిమానం కలుగుతుంది అనూరాధకూ నాకూ? ఏమయినా నరకాన్ని కావాలని ఆహ్వానించడం? మనుషుల కలిపిన బంధాలు కలహాన్ని సృష్టించి బ్రతుకుల్ని నరకప్రాయం చేస్తాయి! అయినా యిన్ని తెలియనివే అడుగుతున్నారా?' అనుమానంగా చూశాడామె వైపు.

'సరే! అలాగా వుండనియ్యండి! రేపు 'అమ్మ వస్తుంది మాయింటికి రావాలండి!' అన్నాడతను.

అతని అభ్యర్థన నెలా త్రోసిపుచ్చాలో తెలియకుండా పోయిందామెకు. అంగీకారాన్ని ప్రకటించనూ లేదు, కాదని నిరాకరించనూలేదు.

ఆ మరునాడు అతనితో సినిమాకెళ్ళాలో తేల్చుకోలేకుండా పోయింది. అతడే స్వయంగా చిత్రాల్ని అడిగి తెలుసుకున్నాడు. 'ఆ వూరిలో తల వూగించడంతో సరిపుచ్చింది సమాధానంగా పెదవి కదుపకుండా.

సెలవు తీసికొంటూ అన్నాడతను —

'రాకపోతే మీకు నచ్చలేదనుకుంటానే!'

'భలేవారే! ఎదుటివారి హృదయాల్లోకి తొంగి చూడడం ఎప్పుడు నేర్చుకున్నారండోయ్! ఇంజనీరుగారూ!' మృదువుగా నవ్విందామె. అతని వదనంలో ఆనందరేఖలు తళుకులీనాయి ఆ నవ్వు సోకి మెరిసె.

'అంత గొప్పతనం యింకా అలవడలేదు లెండి! అయినా మీ ఆడవాళ్ళ మనస్సు — అక్కడి లోతుల్ని తెలుసుకోడానికి మగవాళ్ళకు సాధ్యమవ్వదు! అనుకుంటాను.' అన్నాడతడు నవ్వుతూ.

* * *

మరునాటి సాయంత్రం పక్కయింటినుంచి రాగానే హాలు గదిలో కూర్చునివున్న శ్రీకాంత్‌ని, అతని తల్లినీ చూసి ఆశ్చర్యపోయింది మాధవి. అంత త్వరగా వస్తారనుకోలేదు. తన నాహ్వానించడానికి వచ్చారనుకొంది.

ఆమెను చూడగానే అతని కళ్ళూ, ముఖాలు ఆనందంతో ప్రకాశించాయి దీపాల్లా నవ్వుతూ, 'ఎక్కడికిపోయావే మాధవమ్మా!' అంటూ ఆప్యాయంగా పలకరించిందామె. ఆ నాప్యాయత ఆమెను కట్టివేసింది. అప్యాయంగా తొలిసారిగా కూర్చున్న తర్వాత అంది —

'మీ అనుమానం అలా అన్పించుకోండి' అన్నా ఆమెకు బాధగా వుండటంతో వెంటనే స్నేహం ముగించాలనుకుంది.



ఆ అమ్మాయి నవ్వుకుంటూ పోతూంది గమనించావా నేనే. ఆ అమ్మాయికి కన్ను కొట్టేసా...

వెన్నెలలా తెల్లని చీరా, జాకెట్టూ వేసుకుంది. నుదుట కుంకుమరేఖ దిద్దుకుని పాలరాతి బొమ్మలా, నడచి వచ్చింది.

శ్రీకాంత్, ఆమెవంకే చూస్తూండిపోయాడు రెప్ప వాల్చకుండా ముగ్ధుడై.

కన్నులలో నవ్వులు చిందుతూండగా కంఠాన మధురిమ లొలుకుతూండగా 'రండి! ఆలస్యం చేశానను కుంటాను' అన్నది.

మంత్రించినట్లు ఆమె ననుసరించాడు శ్రీకాంత్, తల్లితోపాటు.

'ఎంతో బాగుందమ్మా! చీర? ఇలా నిరాడంబరంగా అలంకరించుకోవడం నాకెంతో బాగుంటుంది.' అన్నదామె కారులో కూర్చుంటూ.

మాధవి చిన్నగా నవ్వింది. శ్రీకాంతుని కన్నులలోనూ అవే భావాలు ప్రస్ఫుటమైనాయి. గమనించీ గమనించనట్లు మౌనం వహించింది మాధవి.

మధ్యలో కారాపి మల్లెపూలు కొన్నాడతడు. తల్లి అందుకుని మాధవి తలలో తురిమింది.

'మల్లెలంటే మా శ్రీకాంతునికి ఎంతో యిష్టం!' అన్నదామె.

'నాకూ అంతే' అనాలనుకునే ఆగిపోయిందామె శ్రీకాంతునివంక చూసి.

ఇల్లు సమీపించగానే ముందుగా శ్రీకాంత్ దిగి 'రండి' అంటూ ఆహ్వానించాడు ఆనందోత్సాహాలు నిండిన స్వరంతో. అతని హృదయానికి అంతు లేకుండాపోయింది. నౌకర్లు సందడి తొందర చేశారు 'స్వాగతం' అంటూ! ఉత్సాహం పట్టలేక నింటి భూమిపైనే దడదడని నిలుచోలేకుండా.

'మా శ్రీకాంతుకు మంచి మనిషి! అతిథులంటే ప్రాణం పెడతాడు. స్నేహమంటే మహా యిష్టం' అన్నదాతని తల్లి మాధవి ప్రక్కనే కూర్చుంటూ.

ఎన్నో పదార్థాలని తయారు చేసిందామె మాధవికోసమనే.

భోజనాలు ముగిసిన తర్వాత శ్రీకాంత్ తన చిత్రాల్ని తెచ్చి ఆమె ముందుంచాడు 'చూడండి! ఎలా వున్నాయో!' అంటూ.

సహజంగా వుంది ప్రతి చిత్రమూ, అందాల్ని చిలికిన రంగులు! ఒక్కొక్క

మనుషులూ..

రంగులో చక్కని భావ విన్యాసం! ఒక వన్నెని రేఖలో వెన్నెలకన్నా చల్లని భావం తళుక్కుమంటోంది! చైతన్య స్రవంతి మధుర గీతాల నాలాపించుకొంటూ ఆ అందాల చిత్రాలలో ఒదిగిపోయింది వయ్యారంగా.

'ఈ బొమ్మ చూడండి! పోటీకి పంపాలనుకుంటున్నాను?' అంటూ ఓ కాగితాన్ని అందించాడు.

ఆ చిత్రాన్ని చూడగానే విభ్రాంత పోయింది. మనస్సులో మధురోహ లెన్నో వింతైన సందడిని చేశాయి. ఎంత అందం తనలో పొంగి ప్రవహించినా వ్యాహించ లేదామె.

అభినందించాలనుకున్నది. కాని అనూరాధ పెదవిలోంచి హృదయానికి. ఒక్క క్షణం ఆగిపోయింది.

'బాగుంది. కానీ బహుమతి వచ్చే అంత ప్రత్యేకత ఏముంది దానిలో?' అప్పటి అంతగా సమ్మతించని భావం స్ఫురించేటట్లు.

అతడాశించిన సమాధానం కాదు ఆ చిత్రం ఎవరిదని అడుగుతుందను కున్నాడు. తన చెంతగానే ప్రశంసిస్తుం దని అనుకున్నాడు. కాని ఆ ధోరణే లేదామె సంభాషణలో. అందుకే నిరుత్సాహం తొంగిచూసిందతని కంఠాన.

'నిజం చెప్పడంలేదు మీరు'

'పోనీ అబద్ధం చెప్పాను మాత్రం ఎలా అనగలరు?' అన్నదామె.

'ఈ బొమ్మకే మొదటి బహుమతి వచ్చింది. అని నిన్ననే తెలిసింది. రేపు 'ప్రదర్శన'లో పెడుతున్నారు కూడాను.'

శిలావిగ్రహంలా కూర్చుని కదలలేక పోయిందామె. 'రోషావేశం విద్యుత్తులా పాకుతోంది లోలోన. ఎవరో తనను ఆరాధించుతున్నట్లు, ఆ ఆరాధన తనను చుట్టేస్తున్నట్లు, భావాల వలయం తిరుగుతోంది.

ఎన్నో భావాలు మాటలతో వ్యాగ పోయాయి మనసులో. అనూరాధ స్మృతి పథంలో మెరవగానే ఆమె త్రుళ్ళిపడింది.

'అనూరాధ అపోహతో దూరం కాదు గదా! ఈ చిత్రం నాదేనని చూడగానే తెలుస్తుంది! ఏమనుకుంటుంది? తన భావతో అనుబంధాన్ని అల్లుకున్నానని అపార్థం చేసికొంటుందేమో! ఇదేమిటి నను? ఇంత విచిత్రమైన మనిషా? ఈ ఆరాధన నాకు నచ్చదు. నా మనసు మెచ్చదు.

అనూరాధను తప్ప మరొకరికి అంత గూడ చోటని అనుమానం, తీయని స్నేహానురాగాల పండించిన ఆ అమ్మాయి హృదయాన్ని నుంచి తొలగించి ఎవ్వరూ విడదీయ లేరు. 'ఆమె హృదయాన్ని ఆలోచనా ప్రపంచం ప్రశ్నించుకుంటూ ఒత్తిడి చేస్తోంది.

మర్యాద కోసమని అభినందనొక్క తెలిపింది ఆలోచనలోంచి తేరుకుని.

'అనూరాధ చూసిందా? ఈ చిత్రాన్ని!' అన్నది.

'లేదు! నిన్ననే పంపించాను!' అన్నాడతడు.

భారంగా నిట్టూర్చిందామె. ఆ తర్వాత మాట్లాడాలన్న ఉత్సాహం పోయిందామెలో.

ఎవరో వచ్చారని తెలిసి లోపలికి వెళ్ళాడు శ్రీకాంత్. ఆ ఏకాంతత ఆమెలో అంతులేనన్ని ఆలోచనల్ని రేపింది. అనూరాధ మనోదృష్టికి వస్తోంది ఆలోచనా వలయంలో. కిటికీలో నుంచి తోట్లోకి చూస్తూ బరువుగా నిట్టూర్చిందోసారి.

అక్కడేవున్న టేబిల్ పైన ఓ పుస్తకం వుంది. పైనున్న 'కవర్' ఎంతో అందంగా వుంది. చేతిలోకి తీసికొని చూసింది. దానినిండుగా గేయాలున్నాయి. అందులో ఎన్నో ఆమెను ఆకర్షించి వ్రాయబడినవే. అందాన్ని మనస్ఫూర్తిగా పదాలతో, స్పష్టమైన శైలిలో వ్రాసుకున్నాడు. ఓ గేయంలోని పంక్తి ఎంతో నచ్చిందామెకు. మృదు మధురమైన పదాల పొందిక మనస్సు నట్టే ఆకర్షించుకొంది—

'వెన్నెల విరిసె నా కన్నులలో
పున్నమి సేయు నా బ్రతుకంతా'

'ఎంత తీయని భావాలు!! ఇంత పవిత్రమూ కోతలి అనురాగబంధం! కానీ వ్యాసుందరిగానే మిగిలిపోనివ్వు! శ్రీకాంత్! అంటున్నా సిగ్గు మొగ్గుతున్నా నాను. నాతోను నీ జీవితంలోకి. నా జీవన ధ్యేయం వేరు. నీ జీవితం బంగారు వ్యాంలో అల్లుకున్న అందాల నావ! అనూరాధకే అంకితం కానివ్వు!' అనుకున్నది మధురకావ్యమై పోయింది.

ఆమె మరో పుస్తకం అటెత్తి లాగానే పుస్తకాన్ని మూసి వేసింది. నిర్మలంగా నవ్వుతూ అతనివంక చూస్తూ అన్నది—

'ప్రొద్దు పోతోంది! ఇక వెళతాను! ఉండమని అనకండి! మెరుపుల మెరుగుల కొరకే, అప్పుడప్పుడు వస్తుంది! మనస్స్నేహం! మరింత బలపడాలంటే...'

'మరోసారి రావచ్చు! వాక్కు నిల నాగా ఇమడ్చగలిగితే!'

'లేదండి! నాకు పేపర్లు దిద్దాల్సి వుంది!'

'సరే వెళ్ళండి' అంటూ బయల్దేరా వీధి ముందు దిగబెడుతూ. అతని తల్లి దగ్గర సెలవు తీసికొందామె. గుమ్మం దాటుతూ అన్నదామె—

'అప్పుడప్పుడు వస్తూపోతూండు తల్లీ! ఈ ముసలిదాన్ని చూడ్డానికి.'

తల ఊపింది మాధవి. శ్రీకాంత్ కూడా అదే కోరిక కోరాడు—

'అమ్మగారు కోరినట్లండి' అంటూ—

'పెద్దవాళ్ళ మాటన్నా నెగ్గించడం మా మాధవికి అలవాటే' అన్నదామె. మరునాడే అనూరాధకు ఉత్తరం వ్రాసింది. పంపించిన మర్నాడే 'అరుణకు' బాబు పుట్టినట్లు కబురు వచ్చింది. ఆనందం పట్టలేకపోయింది. ప్రిన్సిపాల్ దగ్గిర సెలవు మంజూరు చేయించుకుంది. 'అత్త' వెళ్ళాలన్న ఉత్సాహంతో, చిన్నచిన్న బట్టలు కుట్టి కొంది. ఆటవస్తువులతో అందంగా వుండే వాటిని ఎంచుకుని వెంట తీసికొని బయల్దేరింది.

(ఇంకా ఉంది)

ఆడంబడుచా? అర్ధమొగుడా?



కె. రామలక్ష్మి

అమ్మాయిని పెళ్లైనంతవరకు పెద్ద కుటుంబం కానిచోట పడేయాలని ప్రతి తల్లి తండ్రీ తాపత్రయ పడతారు. ఎందుకంటారు? అత్తా ఆడబిడ్డల పోరు ఉండదని! అమ్మాయి హాయిగా అబ్బాయితో రాజ్యమేలుతుందని! అంతేగాని ఎవరైనా ఈ లోకంలో ఏకాకిగా పుట్టరనీ, ఎవరో ఒకరు నా అన్న వాళ్లు ఉంటారనీ సంబంధాలు చూసేటప్పుడు ఆలోచించరు.


పెళ్లి అయిన సంవత్సరంలో పెళ్లికూతురు ఇంకా ఆడబిడ్డల యుద్ధం జయించగలగాలి. యుద్ధ ప్రకటనలో లేని ఎత్తుగా—వారిని అభిమానించడం, వారంటే ఇష్టపడ్డం వారితో స్నేహంగా ఉండడం, ఎంతో కష్టపడి అయినా నేర్చుకోవాలి. తల్లికి కొడుకును దూరం చేసింది కదా? అటువంటప్పుడు ఆ తల్లి బాధపడకుండా ఆమెగారిపట్ల గౌరవం అభిమానం చూపకల్గాలి. మామగారిలో తిరిగి తన తండ్రిని చూడకల్గాలి. వారింట్లో తాను కొత్త మొక్కననీ, వారి అందరి చల్లని నీడలో, బాగా లేపోతే తాను వేరు నిలదొక్కుకోవడం కష్టం అని గ్రహించగల్గాలి. చెప్పాలంటే ఆడబిడ్డలు తన తరఫున వకాల్తా పుచ్చుకోకల్గిన స్నేహితురాలిగా చేసుకోకల్గాలి.

చక్కని అత్తమామలూ, ఆడబిడ్డలూ లభ్యం అయితే కొంచెం సర్దుకుంటే అన్నీ సాఫీగా సాగిపోతాయి. కాని కొత్త పెళ్లికూతురి రోజులు బాగులేక గయ్యాళి సంత అత్తగా లభ్యం అయితే! అయితే —ఏముందీ నిర్ణయంగా ఎదురు తిరిగి పోరాడకల్గాలి. ఏ అమ్మాయైనా స్వార్థపరురాలైన అత్తమూలంగా తన వివాహం దెబ్బ తినడాన్ని సహించకూడదు. తన కోసం, భర్తకోసం, తమ భవిష్యత్తు కోసం కొత్త పెళ్లికూతురు ఏడుపులూ అలగడాలూ, పుట్టింటికి వెళ్లిపోడాలూ సాగించకుండా తలెత్తి నిలబడి బుసలు కొట్టే అత్తనుండి తమ కలల స్వర్గాన్ని నాశనం చేసుకుని రక్షించుకోవడంలో తప్పు లేదు. అంతమాత్రంచేత నిజం గ్రహించి అత్తగారు మారితే కోడలు మూర్ఖంగా యుద్ధం సాగిస్తూనే ఉండడం అర్థంలేని పని. ముందుగానే ఒకటి చిత్తగించు చిట్టితల్లీ—ఈ రోజుల్లో బుసలుకొట్టే అత్తలు అరుదు. ఒకవేళ ఉన్నా బెనిఫిట్ ఆఫ్ డౌట్ యిచ్చి పరీక్షించడం మంచిది. తరువాతనే యుద్ధానికి దిగడం దూరదృష్టికి నిదర్శనం!

పనిలో పనిగా, తన భర్తకీ—అతని బంధువర్గానికీ మధ్య ఆత్మీయతలు ఎంతెంత మాత్రంగా ఉన్నాయన్నది అమ్మాయి పసిగట్టకల్గాలి. అతనికి సోదరి అంటే ప్రాణం అని తెలిసీ—ఆడబడుచుకదా అని దూరం చేయాలనుకుంటే మానసికమైన కలతలు తలెత్తడం ప్రారంభిస్తాయి. ఇంట్లో భర్త ప్రవర్తనను పట్టి స్థానాన్నిపట్టి అమ్మాయి ప్రవర్తించడం నేర్చుకుంటే పెళ్లయి ఏడాది తిరిగేలోగా అత్తగారికి మనవణ్ణి తన చేతికి బాధ్యతనీ మార్చికి వేయకల్గుతుంది జాణ అయిన అమ్మాయి.

అతని తరఫువారిని ఆదరణగా చూడడం, వారెవరైనా యింటికి వచ్చినప్పుడు పెట్టుపోతల విషయంలో ముఖం మాడ్చుకోకుండా ఉండడం అలవాటు చేసుకోవాలి. మరి వారు మాడ్చుకుంటే? కొందరాడబిడ్డలు ఎంత ఆదరణగా చూసినా వదినగారు అన్నని పెట్టనివ్వడంలేదనే నింద వేయక మానరు. అది వేరే కథ.


వివాహమైన ఏడాదిలోనే స్నేహితులని, చుట్టాలని పరిచయాలు చేసుకుంటే—వారిండ్లకి రాకపోకలు జరిగిస్తే... స్నేహితులూ, చుట్టాలూకూడా సన్నిహితులు అవుతారు. తమచుట్టూ గుడి కట్టుకుని కూర్చుంటే నాలుగైదేళ్లు గడిచేసరికి ఆ అమ్మాయిగారికి ఇటు మాట్లాడుకుందుకూ అటు వెళ్లి రావడానికీకూడా ఎవరూ మిగలరు. అందుకే స్నేహాన్ని యిచ్చి స్నేహాన్ని పుచ్చుకోవాలి.





జీవితంలో అందరినీ మెప్పించి ప్రఖ్యాత కడం అనేది శుద్ధ వ్యర్థం ప్రయత్నం. కాని సన్నిహితులూ, హితులూ అయిన వారిని అర్థం చేసుకుంటే — కుటుంబపు సాధక బాధకాలు అర్థం అయి దారి ఏర్పడుతుంది—'మా వదినతో చెప్తాను' అనే ధీమాకల ఆడబిడ్డా, 'మా వదిన వస్తే బాగుండును' అనుకునే కోడలూ తప్పక చరిత్ర కెక్కుతారు! అమ్మాయి ఆ కీర్తికి ప్రయత్నించడం మంచిది.

(ఆధారం: స్వీట్ హోమ్)



ప్రవాసం

పావని

రాయపూరు పాసెంజరు వాల్తేరు స్టేషనునుంచి కూఁకూసి కదిలింది. రైలు కుదుపుతో మోహనరావు దేహం కన్నా మనస్సు ఎక్కువగా కదిలింది.

మోహనరావు ఇదివరకు చాలా ప్రయాణాలు చేశాడు. ఈ ప్రయాణం మాత్రం అలాటిది కాదు. ఈ ప్రయాణం తన జీవితంలో ఒక మలుపును సూచిస్తుంది. ఇవాళతో తన జీవితంలో మొదటిఘట్టం ముగిసింది.

మోహనరావు తల్లిదండ్రులు గజపతినగరంనుంచి వచ్చి విశాఖపట్నంలో స్థిరపడినవారు. మోహనరావు అక్కడే యూనివర్సిటీలో ఫార్మస్యూటికల్స్‌లో ఎమ్. ఎస్‌సి. పాసయి రెండేళ్ళు అక్కడే పని చేశాడు. కాని కాలేజీలో ఉద్యోగం అంతగా లాభం లేదు. తాను చదివింది ఫార్మస్యూటికల్ టెక్నాలజీ. తన చదువుకి ఏదైనా ఫేక్టరీలో ఉద్యోగం దొరికితే మంచిది. ఫేక్టరీలో మంచి జీతాలిస్తారు. ఏదైనా ఫేక్టరీలో ఉద్యోగం సంపాదించడానికి తహతహపడ జొచ్చాడు. రెండేళ్ళగా అప్లికేషన్లు పెడుతూనే ఉన్నాడు. అతడు పెట్టినవాటిలో నూటికి తొంభై అప్లికేషన్లకి జవాబులు రాలేదు. జవాబు లిచ్చినవారు, మాకు ఫేక్టరీలో అనుభవం ఉన్నవారు కావాలి, కనుక ఈ ఉద్యోగం మీకు ఇవ్వజాలనందుకు చింతిస్తున్నాం అని జవాబు వ్రాశారు. మోహనరావుకి రానురాను విసుగు, కోపం, నిరాశ కలిగాయి. ఉద్యోగం దొరుకుతేగాని అనుభవం రాదు, అనుభవం ఉంటే తప్ప ఉద్యోగం ఇవ్వరు. ఈ చిక్కువలయంలో మోహనరావు రెండేళ్ళు చిక్కుకొన్నాడు.

చివరకి అతనికి రాయపూరులో ఒక ఫేక్టరీలో ఉద్యోగం లభించింది. ఫేక్టరీ ఏమంత పెద్దదీ ప్రసిద్ధమైనదీ కాదు. అటువంటి ఫేక్టరీలో ఉద్యోగం ఏమంత కోరదగినది కాదు. కాని అంతకన్నా మంచి అవకాశం అతనికి లభించలేదు. లభించిన ఆ అవకాశాన్ని అతను వదలదలుచుకోలేదు. ఆ ఫేక్టరీలోనే కలకాలం ఉద్యోగంచేస్తూ ఉండిపోనక్కరలేదు తను. కాలుమోపే జాగా అది. దానిలో సంపాదించే అనుభవంతో రెండేళ్ళలో మరో మంచి ఫేక్టరీలో ఉద్యోగం తప్పకుండా సంపాదించవచ్చును.

ఆ ఫేక్టరీలో ఉద్యోగంలో ఇంకొక వెలితి కూడా ఉంది. మందులు టెస్టింగ్ చేసే విభాగంలో అతనికి ఉద్యోగం దొరికింది. అది అంతగా ప్రయోజనకారి కాదు. మందులు తయారుచేసే విభాగమైతే ముందు ముందు చాలా లాభం. కాని ఏ అనుభవమూ లేని తనకు సూటిగా తయారీ విభాగంలో ఉద్యోగం దొరకడం అసంభవం. క్రమంగా సంపాదించవచ్చును. ఈ వెలితి ఉన్నా జీతం విషయంలో తాను అదృష్టవంతుడే. మూడువందల ఏభై రూపాయలు జీతం, ఇల్లూ కంపెనీవారు తనకి ఇస్తామన్నారు. అనుభవం లేని తనబోటివాడికి ఇంత జీతం ప్రారంభంలోనే ఇవ్వడం చాలా గొప్ప. ఈ విషయాలన్నీ ఆలోచించి, ఆ ఉద్యోగాన్ని అంగీకరించి, కాలేజీలో ఉద్యోగానికి రిజైనిచ్చి రాయపూరు బయలుదేరాడు.

ఒక్కడే బయలుదేరాడు. భార్య పూర్ణ గర్భిణి. అందుచేత విశాఖపట్నంలోనే ఆమెను వదిలి బయలుదేరాడు.

ఇన్ని విధాలుగా తాను చెయ్యబోయే ఉద్యోగం గురించి మనస్సును సమాధానపరచుకొని అంతా తన బాగుకే అని నిస్సందేహంగా నిశ్చయించుకొన్నా ఇంకా తనమనస్సులో ఏదో పీకుతూనే ఉంది. అది తన జన్మస్థలాన్ని విడిచి వెళుతున్న మనోవేదన. ఇరవై అయిదేళ్ళకి పైగా తాను జీవించిన విశాఖపట్నాన్ని, పొట్ట చేత పట్టుకొని నేడు విడిచి పెడుతున్నాడు. ఆ ఊళ్లో ప్రతి వీధి,

ప్రతి సందూ తానెరుగును. చిన్నప్పుడు తన తోటి పిల్లలతో ఆడిన ఆటలు అతనికి జ్ఞాపకం వస్తున్నాయి. ఇంకా కొంచెం పెద్దయ్యాక తన స్నేహితులు, బంధువులు, తెలుగు సినిమాలు; ఇంకా పెద్దయి కాలేజీలో చేరాక కాలేజీ నాటకసంఘం సెక్రెటరీగా తాను నిర్వహించిన కార్యక్రమాలూ ఇవన్నీ సినిమా రీళ్ళలాగ మనోనేత్రం ముందు తిరుగుతున్నాయి. మోహనరావు బాగా పాడతాడు. సినిమాపాటలు, ఎంకి పాటలు, కృష్ణశాస్త్రి శ్రీశ్రీల గేయాలు ఇంకా ఎన్నో పాటలు భావయుక్తంగా ఇంపుగా పాడేవాడు. నాటకాలలో వేషాలు వేసేవాడు. కన్యాశుల్కంలో కరటక శాస్త్రివేషం వేసి ఉత్తమ నటుడుగా బహుమానం పుచ్చుకొన్నాడు. తాను విద్యార్థిగా ఉండి సెక్రెటరీగా ఉన్నన్నాళ్ళూ కాలేజీ నాటక సంఘాన్ని గొప్పగా నడిపించాడు. తర్వాత డిమాన్‌స్ట్రేటరుగా ఉద్యోగంలో చేరాక కూడా కాలేజీలో తాను పాల్గొంటూ విద్యార్థులకు ప్రోత్సాహమూ సలహాలూ ఇస్తూ ఉండేవాడు.

ఈనాటితో వీటన్నిటికీ తన జీవితంలో మంచి వీడ్కోలు చెబుతున్నట్లుగా అతనికి తోచింది. పాటలు, తెలుగుపాటలు తన జీవితం! రాయపూరులో తన తెలుగు పాటలు ఎవరు వింటారు? రాయపూరులో కన్యాశుల్కంలో కరటక శాస్త్రి వేషం గొప్పగావేసి తాను ఎవరిని మెప్పిస్తాడు?

అయినా క్రొత్త ప్రదేశం, క్రొత్త వాతావరణం చూడాలనే ఒక ఆకర్షణ లేకపోలేదు. మొదట్లో కొంత చిరాకుగా ఉన్నా రానురాను ఆ వాతావరణానికి అలవాటుపడి అక్కడే ఒక క్రొత్త ఉత్సాహంతో జీవించ గలగవచ్చు.

ఇలా ఆలోచిస్తూ చూస్తున్నాడు. సింహాచలం, కొత్తవలస, విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి—తన జన్మస్థలం జరజర తన [illegible] వెనక్కి జరిగిపోయింది. గజపతినగరంలోంచి రైలు వెళ్తూ ఉండగా పెరటిదగ్గర నిలబడి తనవైపు చూస్తూ [illegible] చేస్తున్న [illegible] ప్రక్కలని కలయ జూశాడు. తనకు కన్నీరాంపొల నిచ్చిన ఊరు నడిచి పోయింది. సీతానగరం స్టేషను వచ్చింది. కేరియరు విప్పి భోం చేశాడు. చీకటి పడింది. రైల్లో జనం పల్చబడి పోయారు. పార్వతీపురంలో తక్కిన వారు కూడా చాలా మట్టుకు దిగి పోయారు. మిగిలిన వాళ్ళలో ఎక్కువ మంది తెలుగువారే. కొద్దిమంది ఒరియా వారు, కొద్దిమంది రాయపూరు ప్రాంతం వారు. పైన పక్క పరచుకొని పడు కొన్నాడు. నిద్రరాలేదు. ఆలోచిస్తున్నాడు. మొదట్లో అతని ఆలోచనలు వెనక్కు వెళ్ళాయి. గజపతినగరం, విశాఖపట్నం, కాలేజీ, నాటకాలు, పాటలు. స్టేజిమీద నిలబడి తాను పాటలు పాడుతూ ఉంటే సభికుల చప్పట్లు, హర్షనాదాలు ఇవన్నీ అతని బుర్రలో తిరిగాయి. క్రమంగా అతని ఆలోచనలు వెనుకనుంచి ముందుకు ప్రసరించాయి. తాను పనిచెయ్యబోయే ఫేక్టరీ, అక్కడ తన హోదా, ముందు ముందు గడించబోయే డబ్బు, పెరగబోయే తన జీవిత స్థాయి—అన్నీ దూరంలో ఉజ్జ్వల భవిష్యత్తు స్పష్టంగా కనిపిస్తోందతనికి. తన జీవితానికి స్పష్టమైన రేఖ ఏర్పడుతున్నట్టుగా తోచింది. రాయపూరు చేరడానికి తొందర పడసాగాడు.

మర్నాడు ప్రొద్దున్న రాయపూరు చేరాడు. ఆశ్చర్యం! ఫేక్టరీ ప్రొప్రయిటరే స్వయంగా స్టేషన్‌కి తనను రిసీవ్ చేసుకొందుకి వచ్చాడు. అతని కార్లోనే తనకై నిర్దేశించబడిన ఇంటికి వెళ్ళాడు. 'స్నానం చేసి, భోంచేసి, విశ్రాంతి తీసుకోండి. నేను మధ్యాహ్నం మూడు గంటలకి వచ్చి మిమ్మల్ని ఫేక్టరీకి తీసుకు వెళ్తాను. ఈ పూటకి మీకు భోజనం మా ఇంట్లోంచి పంపిస్తాను.' అన్నాడు ప్రొప్రయిటరు. మోహనరావు చాలా సంతోషించాడు. ప్రొప్రయిటరు తనపట్ల చూపుతున్న ఆదరణకు.

ఇల్లు విశాలంగా సదుపాయంగా ఉంది. తన కుటుంబానికి అవసరమైన దాని కన్నా చాలా పెద్దదిగా ఉంది. సదుపాయమైన ఆ ఇల్లు, ప్రొప్రయిటరు ఆదరణ అతని మనస్సులో ఏమూలో మిగిలివున్న కాస్త బెంగను తొలగించాయి. హాయిగా స్నానంచేశాడు. కాస్సేపట్లో కేరియర్ పట్టుకొని ఒకడు వచ్చాడు. వస్తూనే నమస్కారంచేసి ఎంతో చనువుగా గడగడ హిందీలో మాట్లాడ సాగాడు. మోహనరావుకి వచ్చి వెలక్కాయ గొంతుకలో పడ్డట్టయింది. అతనికి వచ్చిన హిందీ అల్లా 'అచ్ఛాబాత్‌హై' అని మాత్రమే. ఆ మాటలనే వాడుతూ వాడితో సంభాషణ చేస్తున్నట్లూ చెయ్యనట్లూ కాలక్షేపం చేశాడు. కొంతసేపటికి అతని స్థితిని అర్థం చేసుకొని 'మీకు హిందీరాదా?' అని అతను అడిగాడు. రానట్లుగా మోహనరావు తల ఊపాడు. ఇద్దరినీ నిశ్శబ్దం ఆవహించింది. భోజనం ముగించాడు మోహనరావు.

'మీరు నిద్రపోండి' అని కేరియర్ కడిగి దొంతిపెట్టుకొని తీసుకొని వెళ్ళిపోయాడతడు. మోహనరావు పక్కపరచి పడుకొన్నాడు. నిద్ర వచ్చేటట్టు లేదు. పెట్టె విప్పి పుస్తకం తీశాడు. సగం చదివిన తెలుగునవల అది. తన అభిమాన రచయిత వ్రాసినది. కథ మంచిపట్టులో ఉంది. గబగబ చదివి ముగించాడు.

రెండున్నర కాగానే లేచి డ్రస్సయి తయారయ్యాడు. ప్రొప్రయిటరు మూడున్నర దాకా రాలేదు. అతనితో ఫేక్టరీకి వెళ్ళాడు. చీఫ్ కెమిస్టుతోనూ ఇతరులతోనూ పరిచయంచేసి తన సెక్షను చూపించాడు ప్రొప్రయిటరు. సాయంకాలం అయింది. తిరిగి తనకారులోనే అతణ్ణి ఇంటికి చేర్చాడు.

'ఈ వీధిలో ఒక మద్రాసు హోటలుంది. అక్కడ మీకు భోజనం బాగుంటుంది' అని సూచించి వెళ్ళిపోయాడా ప్రొప్రయిటరు.

రోజులు గడుస్తున్న కొద్దీ మోహనరావు ఫేక్టరీపనికీ, క్రొత్త వాతావరణానికీ అలవాటు పడ్డాడు. పని అంత ఎక్కువగా లేదు. కంపెనీ తయారు చేస్తున్న మందులు మొత్తం పదహారు. వాటిలో ఆరింటికి మంచి అమ్మకం ఉంది, తక్కినవి సాధారణం. అందుకే నెలకి పదిహేను రోజులు గట్టి పని ఉంటుంది. తక్కిన రోజుల్లో ఒకమాదిరిగా ఉంటుంది.

ఉద్యోగం

చీఫ్ కెమిస్టు దాస్ బెంగాలివాడు. అతని అసిస్టెంటు భట్టాచార్యా అలహాబాద్‌కి చెందినవాడు. ఆ యిద్దరూ దాదాపు ఐదేళ్ళయి ఆ కంపెనీలో పనిచేస్తున్నారు. టెస్టింగ్ సెక్షనులో తానొక్కడే. ఒక గుమాస్తా, ఒక టైపిస్టు, పాతికమంది పని వాళ్ళూను. పనివాళ్ళలో ముగ్గురు తెలుగువాళ్ళు కూడా ఉన్నారు. మొదట్లో వీళ్ల సాయం హిందీ నేర్చుకొనడంలో అతనికి చాలా అక్కరకు వచ్చింది. రెండునెలలలో సంభాషణలకి చాలినంతగా హిందీని అభ్యసించ గలిగాడు.

ఫేక్టరీలో ఉద్యోగంలో చేరి మూడునెలలైంది. ఒకనాడు ఆఫీసు నౌకరు కొన్ని కాగితాలు తీసుకొచ్చి 'చీఫ్ కెమిస్టుగారు వీటిమీద మీ సంతకాలు చేయించి తెమ్మన్నారు.' అని అన్నాడు. ఏవో మామూలు కాగితాలే అనుకొని పెన్ను తెరచి ఆ కాగితాలను యథాలాపంగా చూశాడు. మొదట్లో అర్థం కాలేదు. కొన్ని మందులను టెస్టుచేసి అవన్నీ స్టాండర్డ్స్ ప్రకారం సరిగా ఉన్నాయని తాను సర్టిఫై చేయవలసిన కాగితాలవి. తాను వచ్చినప్పటినుంచీ మందులు సకాలంలో టెస్టుచేసి ఎప్పటికప్పుడు ఆ సర్టిఫికేట్లను సంతకంచేసి చీఫ్ కెమిస్టుకి పంపుతూనే ఉన్నాడు. ఏవీ బాకీ పెట్టలేదు.

మరి ఈ కాగితాలేమిటి?

తన నోట్‌బుక్ తీసి చూసుకొన్నాడు. కాని ఆ మందుల బేచ్ నెంబర్లు తన నోట్‌బుక్‌లో కనిపించలేదు. అవి తాను రాకముందు తయారు చెయ్యబడిన మందులు. వాటిమీద తానెలాగ సంతకం పెడతాడు? బహుశా చీఫ్ కెమిస్టు పొరపాటున ఆ కాగితాలు తనకి పంపించి ఉండవచ్చును.

'ఈ కాగితాలమీద నేను సంతకం పెట్టనక్కరలేదు.' అని వాడితో చెప్పాడు.

'మంచిది సాబ్' అని వాడు వెళ్ళాడు. ఐదు నిమిషాలలో మళ్ళీ వచ్చాడు.

'దాస్ సాబ్ మిమ్మల్ని పిలుస్తున్నారు' అన్నాడు. మోహనరావు వెళ్ళాడు. దాస్ మోహనరావుతో మాట్లాడాడు.

'ఆ కాగితాలలోని మందులు మీరు రాకపూర్వం తయారైనవే. అయినా ఏం ఫరవాలేదు. అవన్నీ అదివరకే అమ్ముడు పోయాయి. అవి సరిగ్గా ఉన్నాయని నిరభ్యంతరంగా సంతకం పెట్టవచ్చును.' దాస్ అన్నాడు.

'నేను రాకపూర్వం తయారైన మందులని నేనెందుకు సర్టిఫై చెయ్యాలి? ఇదివరకు పనిచేసిన కెమిస్టు చెయ్యలేదా?' అడిగాడు మోహనరావు.

'ఇదివరకటి కెమిస్టు ఏడాది క్రితం రిజైనుచేసి వెళ్ళిపోయాడు. తర్వాత మీరు వచ్చేదాకా ఆ మందులు అర్జెంటుగా సప్లయి చెయ్యవలసి వచ్చింది. కొన్ని బేచ్‌లు తయారు చేశాం. అన్నీ సరిగానే చేశాం. పైగా అవన్నీ అమ్ముడు పోయాయి. అందుచేత మీరు సర్టిఫై చెయ్యవచ్చును.' అన్నాడు దాస్.

మోహనరావు రెండు నిమిషాలు ఆలోచించాడు. చేసిన మందులు టెస్ట్ చేసి సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోకుండానే అమ్మేశారు పైగా! అసలు సరిగా చేశారో లేదో!

'పోనీండి. ఆ శాంపుల్స్ ఉన్నాయా? టెస్ట్ చేసి సర్టిఫై చేస్తాను.' అన్నాడు.

'కొన్ని ఉన్నాయి, కొన్ని లేవు. అయినా అవన్నీ ఇప్పుడు టెస్ట్ చెయ్యడం అనవసరం. టెస్ట్ చెయ్యడానికి టైము కూడా లేదు. రెండురోజులలో డ్రగ్స్ ఇన్‌స్పెక్టరు వస్తున్నారు. అప్పటికి రికార్డులన్నీ సరిగా ఉంచి చూపించాలి.' అన్నాడు దాస్. మోహనరావేమీ మాట్లాడలేదు. తాను టెస్టు చెయ్యని మందులు సరిగా ఉన్నట్లు తానెలా సర్టిఫై చేస్తాడు? అది తన వృత్తి ధర్మానికి విరుద్ధం.


'ప్రొప్రయిటరుగారు మీతో ఈ విషయమై ఏమీ మాట్లాడలేదా?' అడిగాడు దాస్.

'లేదు.'

'అయితే మీతో మాట్లాడారనుకొన్నాను. సరే. ఆయనే మీతో మాట్లాడతారు లెండి.' అని దాస్ ఒప్పుకొన్నాడు. మధ్యాహ్నం ప్రొప్రయిటరు మోహనరావుతో మాట్లాడాడు. ఆ సంభాషణతో మోహనరావు ఉద్యోగ జీవితం మరో మలుపు తిరిగింది.

'ఫరవాలేదు. ఆ కాగితాలమీద సంతకం చేసేయండి. తక్కినదంతా నేను చూసుకొంటాను.' అన్నాడు ప్రొప్రయిటరు.


'అవి నేను టెస్టు చెయ్యలేదు కదా!





విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది. ముక్కు-దిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాప హాయిగా, చక్కగా నిద్రపోతుంది

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయమన్నా, ముక్కు-దిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:


బయట-చర్మం మీద


లోపల-ఊపిరి ద్వారా

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ పెట్టడం జలుబు వల్ల కలిగే ఒంటి నొప్పుల్ని తగ్గిస్తుంది. హాయినిస్తుంది.

2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందు ఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందు ఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కు-దిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయించేస్తుంది.

ప్రత్యేక గమనిక



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



విక్స్ వేపొరబ్ - జలుబుబాధలకి ఆధునిక ఔషధం

ఉద్యోగం

వాటిని గురించి చేసేందుకు బాధ్యత పడాలి?' అడిగాడు మోహనరావు.

'మీరు ఫ్యాక్టరీ ఉద్యోగంలో క్రొత్తగా చేరారు. దీనిలోని సాధక బాధకాలు మీకు తెలియవు. రూల్సు ప్రకారం పోతే బిజినెస్ అసలు చెయ్యలేం. బిజినెస్‌లో మీరు కో ఆపరేట్ చెయ్యాలి తప్ప రూల్సు పట్టుకు కూర్చుంటే పని నడవదు. చాలా చిన్న విషయంలో మీరు పట్టు పడుతున్నారు.' అన్నాడు ప్రొప్రయిటరు. క్షణం ఆగి 'ఇలా అయితే మీరు మా కంపెనీలో ఉద్యోగం చెయ్యడం కష్టమే' అన్నాడు.

అంతరాత్మకి వ్యతిరేకంగా కాగితాలమీద సంతకం చేయడు మోహనరావు. తెల్లనిబట్టలు, పైకి ఎంతో మర్యాదా చూపే స్వభావం, నిగనిగమంటున్న ఎక్కువ కారుగల ప్రొప్రయిటరు మనస్సు ఎంత కుటిల మలినమైనది!


ఆనాటి నుంచీ ఫ్యాక్టరీ వ్యవహారాలని జాగ్రత్తగా కనిపెట్టసాగాడు. నెల రోజుల్లో ఫ్యాక్టరీ వ్యాపారం అంత సరి అయినది కాదనీ, వెనకాల కొంత గందరగోళం ఉందనీ తెలుసుకొన్నాడు. అతనికి భయం కలిగింది. కాని చీఫ్ కెమిస్టు డాప్‌ని చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. తనకన్నా డాప్‌కే బాధ్యత ఎక్కువ. మరెందుకు విషయంలో గవర్నమెంటుకో ఏమైనా చిక్కు వస్తే ముందుగా డాప్‌కి దెబ్బ. కాని డాప్ ఎంత నిశ్చింతగా ఉన్నాడు! తాను అక్రమం చేస్తున్నాననే ఆలోచనే అతనికి లేదు. డాప్ చేస్తున్న అక్రమాలతో తాను చేస్తున్నది ఏదో వంతైనా లేదు. అయినా తన కెందుకింత ఆందోళన?

ఏమయినా అతనికా ఫేక్టరీ మీద మనస్సు విరిగి పోయింది. తొందరగా ఆ ప్రదేశాన్ని వదిలి అంతకన్నా జీతం తక్కువైనా ఇంకొక మంచి ఫ్యాక్టరీకి పోవాలని నిశ్చయించాడు. ఫేక్టరీలన్నీ బొంబాయిలో ఉన్నాయి. టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక తెప్పించి దానిలో పడుతున్న ఉద్యోగాలన్నిటికీ అప్లికేషన్లు పెట్టడం ప్రారంభించాడు.

రిగ్రెట్ జవాబులు తప్ప ఒక్క అప్లికేషనుకీ ఇంటర్వ్యూకి రమ్మని జవాబు రాలేదు. ఏడాది గడిచిపోయింది. లక్ష్మణరావు అనే తన స్నేహితుడొకడు బొంబాయిలో ఒక సుప్రసిద్ధమైన మందుల ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి సలహాని అర్థిస్తూ ఉత్తరం వ్రాశాడు. ఎక్కడో దూరప్రదేశంలో ఉండి బొంబాయిలో కంపెనీలకు అప్లికేషన్లు పెడితే లాభం లేదనీ, ఆ ఊళ్లో ఉన్నవాళ్లనే సాధారణంగా ఇంటర్వ్యూలకి పిలుస్తారనీ వ్రాశాడు. అయితే, ఇకముందు పెట్టే అప్లికేషన్లలో రాయపూరు అడ్రసు కాకుండా తన కేరాఫ్ అడ్రసు ఇస్తే, లోకల్ కేండిడేటేనన్న భ్రమతో ఇంటర్వ్యూకి పిలుస్తారనీ, అప్పుడు తాను ఉత్తరం వ్రాసి తెలుపుచేస్తాననీ సూచించాడు. ఈ సూచన ప్రకారం మోహనరావు మళ్లీ పుంఖానుపుంఖాలుగా అప్లికేషన్లు పెట్టనారంభించాడు. నెల రోజులు గడిచాక ఒకనాడు లక్ష్మణరావు దగ్గరనుంచి ఎక్స్‌ప్రెస్ ఉత్తరం వచ్చింది. ఫలానా కంపెనీలో ఫలానా తేదీన నిన్ను ఇంటర్వ్యూకి పిలిచారు వెంటనే రమ్మని. చెల్లెలికి పెళ్లి అర్జెంటుగా నిశ్చయమైందని విశాఖపట్నం వెళ్లాలని చెప్పి పదిహేనురోజులు సెలవు తీసుకొని మోహనరావు బొంబాయికి బయలుదేరాడు.

ఆ కంపెనీవాడు మోహనరావును సెలెక్టు చెయ్యలేదు. ఇతని అనుభవం వాళ్లకి పనికి రాలేదు. ఇంకొక వారం రోజులలో ఇంకొక ఇంటర్వ్యూ వచ్చింది. వాళ్లు కూడా అతణ్ణి సెలెక్టు చెయ్యలేదు. డిగ్రీ ఉన్నదే అయినా అతనికి అనుభవం మంచిది లేకపోవడం గొప్ప ప్రతిబంధకంగా ఉంది. పదిహేనురోజులు బొంబాయిలో గడిపి, వాళ్లనీ వీళ్లనీ కలుసుకొని, చెయ్యగలిగిన ప్రయత్నం అంతా చేసి నిష్ఫలుడై నిరాశగా రాయపూరు తిరిగి వచ్చాడు.

మూడురోజుల తర్వాత లక్ష్మణరావు దగ్గరనుంచి టెలిగ్రాం వచ్చింది. ఒక సుప్రసిద్ధ మందుల కంపెనీవాళ్లు ఇంటర్వ్యూకి రమ్మని పిలిచారు. ఇంటర్వ్యూకి నాలుగురోజులు మాత్రమే వ్యవధి ఉంది. కాని ఇక్కడ మళ్లీ సెలవు ఎలాగ సంపాదించడం? మొన్ననే ఒక దొంగ కారణాన్ని చెప్పి సెలవు తీసుకొన్నాడు. వచ్చి మూడురోజులే అయింది. టెలిగ్రాం కాగితాన్ని మడిచి పక్కని పారేశాడు. మళ్లీ వెంటనే బొంబాయి వెళ్లడం సాధ్యం కాదు. మరో ఇరవైరోజులు పోయాక చూడవచ్చును. తరవాత వెళ్తే వాళ్లుకూడా సెలెక్టు చెయ్యక పోవచ్చును.



అనుకొన్నాడు. కాని మళ్ళీ అతనికి మనసొప్పలేదు. వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకోవడం ప్రమత్తత కాదు. ఏ పుట్టలో ఏ పాముందో! వెళ్ళడానికే నిశ్చయించుకొన్నాడు. సెలవు సంపాదించడానికి ఒక ఉపాయం ఆలోచించాడు. అప్పట్లో తన భార్య వాళ్ళ పుట్టింట్లో ఉంది. ఆమెకు టెలిగ్రాం ఇచ్చాడు. కూతురు సీరియస్‌గా ఉంది వెంటనే రమ్మని తనకి టెలిగ్రాం ఇమ్మని. మర్నాడు సాయంకాలం కల్లా ఆవిధంగా టెలిగ్రాం వచ్చింది. వెంటనే ప్రొప్రయిటరు గారింటికి ఆ టెలిగ్రాం పట్టుకొని వెళ్ళి పదిరోజులు సెలవు సంపాదించి ఆ రాత్రే బొంబాయికి బయలుదేరాడు.

ఆ కంపెనీలో ఉద్యోగం అతనికి లభించింది, మేన్యుఫేక్చరింగ్ సెక్షన్‌లో అసిస్టెంట్ కెమిస్ట్‌గా. తిరిగి వచ్చి రిజైను చేశాడు. ప్రొప్రయిటరు ఉగ్రుడై మాట్లాడాడు. 'నువ్విలా ప్రవర్తిస్తావనుకోలేదు. నిన్ను రిలీవ్ చెయ్యను. నువ్విక్కడ నిజాయితీ పని చేసినట్టు నీకు సర్టిఫికేటు ఇవ్వను.' అంటూ దబాయించాడు. మోహనరావుకి ఒళ్ళు మండింది. మనసులో ఆందోళన ప్రారంభమయింది. ఇక్కడనుంచి తప్పించుకోవడమెలాగ! వీడు సర్టిఫికేటు ఇవ్వకపోతే ఆ కంపెనీవాళ్ళు ఏమంటారో! దానితో ఈ విషయం మాట్లాడగా 'మీరేం భయపడకండి. ఎవడికోసం రిలీవ్ చేస్తాడు? వాడూ వాడి బాబూ కూడా రిలీవ్ చెయ్యాలి. అంతగా వాడు మిమ్మల్ని రిలీవ్ చెయ్యకపోతే మీకు నెలా తేదీతో వాడి కంపెనీలో ఉద్యోగం మానేస్తున్నట్టు వాడికి సిరీ రిజిస్టరు నోటీసిచ్చి మీ దారిన మీరు వెళ్ళండి. మహా అయితే మీ కొక నెల జీతం నష్టం అవుతుంది. అంతేగాని వాడు మిమ్మ ల్నేం చెయ్యలేడు' అన్నారు.

క్షణం ఊరుకొని 'మీరీ కంపెనీలో చేరుతున్నప్పుడే అనుకొన్నాను, ఇక్కడ చేరడం పొరపాటు చేస్తున్నానని. ఇప్పుడు మీకు మంచి అవకాశం వచ్చింది. మీరు చూస్తారు. ప్పుడిల్లోకి చేయించారు. చేశారా! నా కెరీర్ ఏలాగూ పాడయి

ఉద్యోగం

పోయింది. 'ఐ డోన్ట్ కేర్' అన్నాడు దాస్ సిగరెట్టు దుమ్ము దులుపుతూ, తన కెరీర్ పాడయి పోవడం సిగరెట్టు దుమ్ము దులపడమంత తేలికనా.

'మరి, నేనిక్కడ సంవత్సరం పనిచేసి నట్లు సర్టిఫికేటియ్యకపోతే ఎలాగ?' మోహనరావు అడిగాడు.

'ఎవడిక్కావాలి పిడి సర్టిఫికేటు. బోడి సర్టిఫికేటు ఇస్తే ఇవ్వనీండి లేకపోతే మానేయమనండి. అసలిలాంటి కంపెనీలో పనిచేసినట్లు సర్టిఫికేటు పుచ్చుకోవడం ఒక డిస్క్వాలిఫికేషను. నేనింతవరకూ ఇలాంటివి తొమ్మిది కంపెనీలలో పనిచేశాను. ఐదు కంపెనీలు మాత్రం నాకు సర్టిఫికేటిచ్చాయి. అంతగా కావాల్సొస్తే, సర్టిఫికేటు మీకు అత్యావశ్యకమైతే, వాళ్ళకి తెలియకుండా సీల్ కొట్టిచ్చి పోదాం నే ఇస్తాను' అని సలహా చెప్పాడు. ఎన్నో కంపెనీలలో పనిచేసి ఎందర్నో ప్రొప్రయిటర్సనూ వాళ్ళ జిత్తులనూ చూసిన దాస్. మోహనరావు మనస్సు కుతకుతలాడింది. దాస్మీద అతనికి ఇదివరకు లేని గౌరవం ఏర్పడింది. దాస్ తన వృత్తిలో అక్రమాలను అవలీలగా చేస్తున్నాడంటే అతని తప్పు కాదది. అతను పనిచేసిన కంపెనీలు అతణ్ణి అలాగ మార్చాయి. నాలుగురోజులకి మోహనరావు తన ప్రొప్రయిటరుతో ఈ విషయమై ప్రస్తావించాడు.

'మన అగ్రిమెంటు ప్రకారం నెల రోజుల నోటీసు మీకిచ్చాను. నెల్లాళ్ళలోగాని ఇంకా ముందుగాని నన్ను రిలీవ్ చెయ్యండి' అని అడిగాడు. ఆ మాట ప్రొప్రయిటరు శాంతంగా విన్నాడు.

'ఇలా నువ్వు మధ్యలో వెళ్ళిపోతే ఎలా? నా బిజినెస్ అంతా ఆగిపోతుంది. ఇంకొక కేండిడేటు నీ స్థానంలో వచ్చే వరకూ నిన్ను రిలీవ్ చెయ్యలేను' అంటూ ప్రారంభించాడు. బొంబాయి కంపెనీ వాళ్ళిచ్చేదానికన్నా తానే జీతం ఎక్కువిస్తానని మరో ఏభై రూపాయల డబ్బు ఆశ చూపాడు. కాని మోహనరావు లొంగకుండా నెల కాగానే వెళ్ళిపోతానని పట్టు బట్టాడు. ఎలాగైతేనేం ప్రొప్రయిటరు అతణ్ని రిలీవ్ చేశాడు. మోహనరావు బొంబాయి వెళ్ళి, జాయిన్ అయ్యాడు. అప్పటితో అతని ఉద్యోగం మరొక మలుపు తిరిగింది.

ఎనిమిదేళ్ళు గడిచాయి. బొంబాయిలో మోహనరావు మూడు కంపెనీలు మార్చాడు. వేడి తగులుతే థర్మామీటరులో పాదరసంమీది కెక్కినట్లు అతని జీతం గబగబ పెరిగిపోయింది. ఒక గొప్ప పేరున్న కంపెనీలో సెక్షన్ హెడ్ అయ్యాడు. విశాఖపట్నంలో ఉండగా ఏనాడైనా భవిష్యత్తుకోసం కలలు కన్నాడో అవన్నీ నిజమైనాయి. అనుకొన్న హోదా, ఆదాయం లభించాయి.

ఎనిమిదేళ్ళలో అతని దేహం స్థూలమైంది. ముఖం కండలతో ఉబ్బి ఆరోగ్యంతో నిగనిగ లాడుతోంది. అతని కన్నా అతని భార్య మరీ లావయింది. ముగ్గురు పిల్లలూ ఆరోగ్యంగా ఉన్నారు. మొదటివాళ్ళు ఇద్దరూ ఇంగ్లీషు స్కూలులో చదువుకొంటున్నారు.

పైకి ఇంత ప్రశాంతంగా హాయిగా ఉన్నా అతని జీవితంలో లోలోపల ఒక వేదన, వైరాగ్యం మూడేళ్ళుగా చాప క్రింద నీరులాగ ఆవరించుకొని వచ్చింది.

బొంబాయి నగరంలో రోడ్లమీద పరుగెత్తుతున్న వాహనాలలోనూ, ఫ్యాక్టరీలలో తిరుగుతున్న యంత్రాలలోనూ ఎటువంటి చైతన్యం ఉందో తన జీవితంలోనూ అంతే చైతన్యం ఉంది. ఈ జీవితానికి పరమార్థమేమిటి?

క్షణం విశ్రాంతి లేదు అతనికి. ప్రొద్దున్నే ఆరున్నరకు ఇంటినుంచి బయలుదేరితే మళ్ళీ రాత్రి ఎనిమిది తొమ్మిదింటికి వస్తాడు. ఆదివారాలూ ఇదే వరస. అతని పిల్లలు పొద్దున్నే అతను ఇంటినుంచి బయలుదేరేసరికి ఇంకా లేవరు. రాత్రి అతను వచ్చేసరికి నిద్రపోయి ఉంటారు. వాళ్ళంతా అతన్ని ఆదివారం నాడు మాత్రమే చూస్తారు. చిన్నప్పుడు ఎన్నో పుస్తకాలు చదివేవాడు. ఇప్పుడు పుస్తకం మొహం చూసి ఏళ్ళు కావస్తోంది. ఎప్పుడైనా రాత్రిపడుకోబోతూ ఆంధ్రపత్రిక, వారపత్రిక, అన్నైనా పదవాక్యాలని నాలుగు, నిద్రకోసం చదవడం తప్ప ఇంకేంలేదు.

పూర్వం అతనిలో ఖచ్చితమైన సాహిత్యాభిరుచి ఉండేది. ఒకటో రెండో కథలు వ్రాశాడు. నవలలు చదవడం, వాటిలో పాత్రలను గురించి మిత్రులతో తీవ్రంగా చర్చించడం పరిపాటిగా ఉండేది. ఇప్పుడతని సాహిత్య వ్యాసంగం మెలకువకీ నిద్రకీ మధ్యనుండే వంతెన, సుషుప్త చైతన్యంగా మారింది. విసుగెత్తి పోయాడు జీవితంతో; ప్రతిప్పటేగాని మార్పు లేని, ప్రతిక్షణం కదులుతున్నా మొత్తం మీద ఏమీ కదలికలేని సముద్రంలో జలకణం వంటి జీవితంతో.

బస్సులో కూర్చొని ఆఫీసుకి వెళ్తూ ఉంటే వెనక్కు నిర్గమిస్తున్న రోడ్లు, దుకాణాలు, మనుష్యులు చూస్తున్నా గమనించనివి. ఒకనాడిలాగే బస్సులో ఆఫీసుకు వెళ్తూ ఉండగా తన ప్రక్కసీటులో కూర్చున్నాయన ఐదునిమిషాలు తనను పరకాయించి చూస్తూ ఉంటే—

'ఓహో! ప్రభాకరరావు! ఏమిటిలాగ రావడం?' అన్నాడు తానే ముందుగా గుర్తుపట్టి.

'ఓహో! మోహనరావు!' అన్నాడతడు ఆశ్చర్యంగా.

ఆశ్చర్యం, సంతోషం పెనవేశాయి ఇద్దర్నీ. ఎనిమిది తొమ్మిదేళ్ల తర్వాత అకస్మాత్తుగా కలుసుకొన్నారు మిత్రులు.

ప్రభాకరరావు కాలేజీలో స్నేహితుడు. వాల్తేరులో లెక్చరరుగా ఉన్నాడట. ఏదో పనిమీద బొంబాయి వచ్చాడట. మోహనరావు అతనికి తన ఎడ్రసు ఇచ్చి ఆదివారం పొద్దున్న తప్పక రమ్మనికోరాడు.

ఆదివారం పర్వదినంలాగ వచ్చింది. ప్రభాకరరావుతో చాలా సరదాగా గడిచింది ఆరోజు.

'మోహనరావ్! ఒక మంచిపాట పాడవోయ్. ఏదీ—కాలేజీలో నువ్వు తరచుగా పాడిన పాట 'కన్నీటి కెరటాల వెన్నెలేలా' అన్న కృష్ణశాస్త్రి గేయం పాడవోయ్' అని చనువుగా అడిగాడు ప్రభాకరరావు. ఆ మాటతో మోహనరావు మనస్సు చివుక్కుమంది. అతనికి పూర్వజన్మస్మృతి వచ్చినట్లయింది. ఇప్పుడు తాను పాడగలడా ఇంక? తన జీవిత సంగీతం ఎప్పుడో శ్రుతి తప్పి పోలేదా? అంతా మిథ్య. జీవితం ఒక వ్యర్థ ప్రయాస.

'పాటపాడే అలవాటు తప్పిపోయిందోయ్' అని మాత్రం అనగలిగాడు. సాయంకాలం ప్రభాకరరావు వెళ్లిపోయాడు. ప్రభాకరరావు రాకతో మోహనరావు మనస్సులో ఆవేదనకి ఒక స్పష్టరూపం వచ్చింది. 'బొంబాయిని వదిలి వెళ్లిపోవాలి, జీవితంలో మార్పును చూడాలి' అని అభిప్రాయం కలిగింది.


ఢిల్లీలో ఒక పెద్ద మందుల ఫేక్టరీ క్రొత్తగా పెట్టారు. దానికి అప్లికేషను పంపాడు. ఇంటర్వ్యూకి రమ్మన్నారు. ఆ ప్రయాణానికి ఏర్పాటు చేసుకొంటూ ఉండగా, ఇటీవల హైదరాబాదులో నెలకొల్పబడిన ఇంకొక మంచి ఫేక్టరీనుంచి కూడా ఇంటర్వ్యూకి రమ్మని వచ్చింది. ఇద్దరికీ ఇంటర్వ్యూకి వస్తున్నట్లు వ్రాశాడు.

ముందు ఢిల్లీ కంపెనీలో ఇంటర్వ్యూ. పదిహేనువందల జీతంమీద సెలక్టయాడు. ఆ ఆర్డరు తీసుకొని అక్కడ నుంచి హైదరాబాదుకు వెళ్లాడు. అక్కడ కూడా సెలక్టుచేస్తామన్నారుగాని పన్నెండు వందలే ఇస్తామని, ఏడాది అయాక మూడు వందలు ఎక్కువ చేస్తామని అన్నారు. మోహనరావు బేరమాడాడు. ఢిల్లీ కంపెనీ వాళ్ల ఆర్డరు చూపించాడు. అయినా వాళ్లు ఒప్పుకోలేదు. అతనివంటి క్వాలిఫికేషనూ అనుభవమూ ఉన్నతనే ఒకరు నిన్ననే ఇంటర్వ్యూకి వచ్చారనీ, ఈ జీతాన్ని అతడు అంగీకరించాడనీ చెప్పారు. వాళ్ల షరతులకే మోహనరావు ఒప్పుకొన్నాడు. వాళ్లు వెంటనే ఆర్డరు ఇయ్యలేదు. ఆ మరునాడు ఇంకొకరిని ఇంటర్వ్యూ చెయ్యవలసి ఉందనీ, ఆ తర్వాత తననే సెలక్టు చేసినట్లయితే వారం పదిరోజులలో పోస్టులో ఆర్డరు పంపుతామనీ అన్నారు.

మోహనరావు బొంబాయివచ్చేసి కంపెనీకి నెలరోజుల నోటీసుతో రిజిగ్నేషను ఇచ్చాడు. వారం రోజులలో హైదరాబాదు నుంచి కూడా తననే సెలక్టు చేస్తూ ఆర్డరు వచ్చింది.

ఇప్పుడు ఆలోచనలో పడ్డాడు. అటు ఢిల్లీయా ఇటు హైదరాబాదా వెళ్లడం? రెండూ మంచి కంపెనీలే. జీతం కొంచం ఢిల్లీలో ఎక్కువే అయినా హైదరాబాదు తనకి అన్నివిధాలా అనుకూలమైన ఊరు. అక్కడ తన భాష, తన ప్రజలు. అతనిలో తెలుగుదనం ఉప్పొంగింది.

'లీలా? హైదరాబాదు వెళ్దామా?



ఢిల్లీ వెళ్దామా?' అడిగాడు భార్యని. ఆమె కూడా తనతో ఏకీభవిస్తుందని అతనికి తెలుసును.

'హైదరాబాదే వెళ్దామండీ. మా అన్నయ్యా, చెల్లెలూ అక్కడే ఉన్నారు' అందామె. కాని పిల్లలు 'ఢిల్లీ వెళ్దాం, ఢిల్లీ వెళ్దాం' అనసాగారు; ఢిల్లీ ముఖ్య పట్టణం, అక్కడంతా మజాగా ఉంటుందని వాళ్ళ ఊహ. వాళ్ళ మాటలకి తానూ భార్యా నవ్వుకొన్నారు.

ఢిల్లీ కంపెనీకి రానని వ్రాసేశాడు. హైదరాబాదు వచ్చాడు. ఏడాది నడిచింది. హైదరాబాదులో బొంబాయిలోకన్నా కొంత మట్టుకు విశ్రాంతిగానే ఉంది. ఫ్యాక్టరీ పని సమానమే అయినా ఇతరత్రా తీరిక దొరుకుతోంది. పైగా ఊళ్ళో చాలామంది చుట్టాలు, స్నేహితులూను. జైల్లోంచి బయటపడ్డట్టుగా ఉందతనికి.

అంతలోనే ఏమరుపాటుగ ఉన్న లేడి మీద హఠాత్తుగా పులి దూకి పడ్డట్టుగా తెలంగాణా ఉద్యమం వచ్చి పడింది. లూటీలు, స్త్రీల మానభంగాలు, సజీవ దహనాలు—వీటితో తెలుగువారి సంస్కృతి గౌరవం కొల్లగొట్టబడి, దగ్ధమై, బూడిదయిన రోజులు విజృంభించాయి. సూర్యుడి ఉదయాస్తమయాలతో పాటు రోడ్డుమీద పోతున్న పౌరులకు, రోజా

ఉద్యోగం

రాళ్ళదెబ్బలు, పోలీసు లాఠీ ఛార్జీలు, కాల్పులుకూడా సహజమైపోయాయి జంట నగరాలలో. ఎక్కడ చూసినా బీభత్సం, ఉద్రేకం, వైషమ్యం.

'ఆంధ్ర! గోబేక్. ఆంధ్ర! గోబేక్. లాఠీగోలీ ఖాయేంగే, తెలంగాణా లాయేంగే.' అంటూ నినాదాలుచేస్తూ లారీలలో పోతున్న జనసందోహాలు. తెలుగువారిని తెలుగుదేశం విడిచి వెళ్ళిపొమ్మని, తెలుగుజాతిని విడిపొమ్మని ఇతర భాషలలో నినాదాలు చెయ్యబడుతున్న ఈ సన్నివేశం తెలుగుప్రజల చరిత్రలో చాలా విచిత్రమైనదని అతనికి తోచింది. తాలికోట యుద్ధం తర్వాత తెలుగు ప్రజలకీ తెలుగు సంస్కృతికీ చరిత్రలో జరిగిన ఘోర పరాజయం ఇదే నేమో! తాలికోట పరాజయం ఇతరుల వలన వచ్చినది. ఇది అలాటిది కాదు. తెలుగువారిని తెలుగువారే ద్రోహించుకొంటున్నారిప్పుడు... పైగా అన్యభాషలకోసమే, ఎవరిదో ఇచ్చుకుంటున్న కానుక' అని నినాదమేమిటి? ఢిల్లీనే పోవలసింది. తెలియకపోయి ఇక్కడికి వచ్చాం అని అతనూ అతని భార్యా చాలా విచారించారు.

అంతా భయంగా విషాదంగా ఉంది.


ఇదివరకు యథేచ్ఛగా వెళ్ళిన రోడ్లమీద ఇప్పుడు ఒదిగి ఒదిగి సందేహంగా భయంగా ఏదో పాపం చేస్తున్నట్లు జంకుతూ వెళ్ళవలసి వస్తోంది. రోజూ చూస్తున్న మనుష్యులే కాక చివరికి చుట్టూ ఉన్న ఇళ్ళు, గోడలు, చెట్లూ కూడా ఇప్పుడు తలచేసి శత్రుత్వంతో ఉరిమి చూస్తున్నట్టు అనిపించింది.

రోజూ వేల సంఖ్యలో కోస్తా తెలుగు ప్రజలు హైదరాబాదునుంచి ప్రాణాలు పిడికిటిలో పెట్టుకొని పారిపోతున్నారు. పురుషుల ప్రాణాలకూ, స్త్రీల ప్రాణ మానాలకూ కాపాడుకొందుకి భయభ్రాంతులై పారిపోతున్నారు.

'మీరిక్కడ ఉద్యోగం చెయ్యడానికి వీల్లేదు. ఉండడానికి వీల్లేదు. రెండు రోజుల్లో ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోండి. లేపోతే మిమ్మల్ని చంపేస్తాం.' అని ఒక ఉత్తరం అతనికి వచ్చింది. పక్కింటి గోపాలరావుతో మాట్లాడాడు. 'మాకూ వచ్చింది, ఈ ప్రాంతంలో ఆంధ్ర కుటుంబాలందరికి వచ్చింది. పోలీసులకి చెప్పాం. మరేం ఫరవాలేదు.' అని అతను ధైర్యం చెప్పాడు. మనిషికీ మనిషికీ మనసు కలియాలి తప్ప ఈ పోలీసులెన్నాళ్ళు రక్షిస్తారు? అని అనుకొన్నాడు మోహనరావు.

ఏరోజు కారోజు స్కూలుకుపోవడ ఫ్యాక్టరీకి వెళ్ళిరావడమే గండంగా ఉంటోంది. ప్రతిదినం ఉదయం సాయంకాలం వచ్చేవేళకు అతనికోసం ఇంట్లో నాలుగు జతల కళ్ళు ఆత్రంగా ఎదురు చూస్తూ ఉంటున్నాయి. వాటిలో ఒక జత కళ్ళు ప్రణయ సర్వస్వమై విశాలమైనవి. తక్కిన మూడు జతలూ బాల్యంచేత అమాయకమైనవి.

ఒక సాయంకాలం ఆరున్నర గంటలకు స్కూటరుమీద నారాయణగూడా లోంచి వస్తూ ఉండగా అల్లంత దూరంలో ఆందోళన జరుగుతూ ఉండడం



అతను చూడలేకపోడు. అయినా అంతకు ముందుగా కొద్దిదూరంలో సందులోకి తిరిగి పోవచ్చునని మ్యానేజరుని పోనిచ్చాడు. అంతలో ఒక రాయి ఫట్మని మొహంమీద తగిలింది. దిమ్మదిరిగి పోయాడు. వెనకాలే వస్తున్న లారీడ్రైవరు ఎంత ప్రయత్నించినా తప్పించలేక పోయాడు. లారీ ఢీకొని మోహనరావు అక్కడికక్కడే చచ్చిపోయాడు. ఆరోగ్యంతో మిసమిసలాడుతూ ఉండిన అతని ముఖం గుర్తుపట్టరాకుండా పచ్చడయి పోయింది పాపం! లారీడ్రైవరు చాలా విచారించాడు ప్రమాదాన్ని తప్పించలేక పోయినందుకు.

మోహనరావు మనస్సూ అలవాట్లూ చాలా సున్నితమైనవి. ఎవరితోనూ పరుషంగా మాట్లాడి ఎరగడు. మృదువైన స్వభావం, ఆరోగ్యవంతమైన శరీరం. కాని విధి మాత్రం అతన్ని ఎందుకో ద్వేషించి కసి తీర్చుకొంటున్నట్లు కఠినంగా చంపాడు.

అతని మృతి ప్రజలను అంతగా చకితులనూ విషాద భరితులనూ చెయ్యలేదు. నాడు, అందులోనూ హత్య సాధారణ సంఘటన అయిపోయిన అక్కడ యాక్సిడెంటువల్ల జరిగిన ఈ సామాన్య మృతిని ఎవరూ అంతగా పట్టించుకోలేదు.

ఆనాడు నగరంలో చాలాచోట్ల ఆందోళనలూ, ఖూనీలూ, పోలీసు కాల్పులూ జరగడంవల్ల వార్తాపత్రికలన్నీ ఆవార్తలతోనే నిండిపోయాయి. ఒక మూలని మోహనరావు చచ్చిపోయిన వార్త పడ్డింది. దానికేమాంతో నిమిత్తంలేని నాయకుల బలి కన్నా మాత్రం ఆవార్త అంధకారంలో అణిగిపోయింది.

ఆ సాయంకాలం ఆరున్నర గంటలకు హైదరాబాదు నగరంలో నారాయణగూడా రోడ్డుమీద లారీ క్రింద మోహనరావు ఉద్యోగాన్వేషణ ఆఖరి మలుపు తిరిగి అంతమొందింది. ●

వారఫలం

9-1-1970 శుక్రవారం మొదలు
15-1-1970 గురువారం వరకు

మేషం· వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం ఆఖరులో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. సంతానానికి సౌఖ్యసంతోషాల లభిస్తాయి.

వృషభం : వ్యాపారంలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు. మిత్రుల సహాయం లభిస్తుంది.

స్త్రీలకు—విలాస వస్తువులు కొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం : వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులు సహాయం చేస్తారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభించగలదు.

కర్కాటకం కొన్ని వ్యవహారాల్లో శ్రమ పడినా ప్రయోజనం ఉండదు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది. వారం ఆఖరులో వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం ఫలితం ఏమాట యెలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య . వ్యాపారంలో సాటివారితో పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాలలో చికాకులు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

తుల : వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. సాటివారితో వాదప్రతివాదాలు తగవు. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

వృశ్చికం సామాన్యమైన పనులకుకూడా విశేషమైన కృషి చేయవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాల తగవు. పుణ్యకార్యాలు చేస్తారు. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి ప్రోత్సాహకరంగా ఉంటుంది.

స్త్రీలకు—బంధువులకు సహాయం చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

ధనుస్సు వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. రాజకీయ వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

మకరం : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ప్రయాణాల ద్వారా కార్యసాధన చేయగలరు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందగలదు.


స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మీనం కొన్ని వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. మీ తాయాకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. మిత్రులను కల్సుకొంటారు.

—మహేష్ ●


ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!
□ వివిధోపయుక్తమైనది—ఒక ట్యూబును వివిధ అప్కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు నచ్చిన ఫినిష్‌లు—అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు—వస్తాయి.
□ వీటికి అప్కొలైట్ బేస్ పెయింట్లను వినియోగించండి: సింథటిక్ ఎనామెల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకోప్లాస్ట్ వాల్ ఫినిష్, సింథటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషెబుల్ డిస్టెంపర్,
□ కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్.
మేజిక్‌టచ్
కావలసిన రంగును తక్షణమే తెచ్చేది
Apcolite
majiktouch
ఎక్కడైన రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్
ఏషియన్ పెయింట్స్
SPE-AIYARS.A 192A TEL



జరిగిన కథ

సుధాకర్‌కి మునిసిపాలిటీలో జాబ్, ఆయన పెళ్ళి [illegible] ఉన్నారు. భార్య పోయింది. ఆ స్థానంలో లలిత వచ్చింది. రెండో పెళ్ళివాడు [illegible] అనే ఆలోచన [illegible] ప్రవహిస్తుంది. కాని, పెళ్ళయ్యాక ఆ [illegible] అంతా తొలగిపోయింది. సుధాకర్ [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] వాళ్ళింటికి [illegible]. ఎంతలాగా [illegible], ఆమె [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] అదే. సుధాకర్ [illegible] [illegible] [illegible] ఉన్నాడా [illegible] లలిత [illegible] [illegible] [illegible] కాలేదు.

8

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నాయి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలసి [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉన్నాయి [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] చూసుకుంటారు.

'[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]?' [illegible] [illegible] [illegible] [illegible].

అమ్మా నాన్నా ఎంతగా సంతోషిస్తారు? పెళ్ళయి వెళ్ళాక తరువాత మళ్ళీ [illegible] కాల తర్వాత తను యింటి పనిచేస్తూ [illegible] అందరికీ ఎంత ఆనందంగా వుంటుంది! తమ్ముళ్ళూ చెల్లెళ్ళూ తననెంత అపురూపంగా చూసుకుంటారు?

కాని— ఆయనకి చెప్పటం ఎలా?

రోజులాగే చీకటిపడిన తరువాత [illegible] వస్తాడు. తను [illegible] శాంతంగా [illegible] [illegible]. ఆశ్చర్యపోతాడేమో. విషయం చూసి నెమ్మదిగా తను చెప్పేస్తుంది! ఎంతగా పొంగిపోతాడో?

ఆవేళ అనవసరంగా [illegible] [illegible] తొందరపడి [illegible] ఎంతగానో బాధపడతారు. [illegible] [illegible]. ఉదయాన తనూ లేచే [illegible] [illegible]. ఇంక ముందెన్నడూ అలా ప్రవర్తించని [illegible] మళ్ళీ తాగనని తనమీదా పిల్లల మీదా ఒట్టేసి చెబుతాడు. మొదటేలా [illegible] [illegible] [illegible] [illegible] పోయింది [illegible], స్వయంగా [illegible] కొత్త [illegible] [illegible]. [illegible] అని [illegible] [illegible] [illegible] పెట్టకుండా చూసుకుంటూ త్వరలో [illegible] [illegible] [illegible]... హాయ్! ఎంత [illegible] [illegible] జీవితం!

ఎవరిదో చెయ్యి మీద పడటంతో ఉలిక్కిపడి చూసింది లలిత. ఎదురుగా నవ్వుతూ నీరజ నిలబడి వుంది.

'[illegible] [illegible] ఆలోచిస్తున్నావేమిటి [illegible]? ఆఫీసుకి [illegible]?' అని అడిగింది కుర్చీ [illegible].

'ఏమిటో [illegible] వుంది' అంటూ లేచింది లలిత.

'మా అత్తగారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఆఫీసుకి [illegible] [illegible]' అంటూ 'రండి అత్తయ్యా కూర్చోండి' అంటూ [illegible] [illegible] [illegible].

'[illegible] [illegible] [illegible]' [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. అయినా [illegible] [illegible] [illegible].

'[illegible] పిల్లలుగా [illegible]. [illegible] [illegible] కోసం [illegible] రెండు [illegible] [illegible] కొప్పడతారూ? [illegible] [illegible] [illegible] [illegible] ఎప్పుడయినా [illegible] [illegible] [illegible] ఊరుకోదు. [illegible] స్వయంగా చెప్పాడు నాతో' అంది నీరజ మెప్పుకోలుగా చూస్తూ.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] చూసిందామె [illegible].

నీరజ సుధాకర్ మేనమామ కూతురు. [illegible] రెండేళ్ళ [illegible]. [illegible]

జాబ్‌కి ట్రాన్స్‌ఫర్ అయ్యి కొత్తగా వచ్చారు. ఏమాత్రానికే పరిచయమున్నట్టుగా ఇప్పు తమ యింటికి రమ్మని పిలిచి వెళ్ళారు. సుధాకర్ అప్పుడప్పుడూ వెళుతూనే వుంటాడు. నాకు లలితనిమాత్రం ఎప్పుడూ తీసుకొని వెళ్ళలేదు. ఆ సంభాషణ విన్నంతా పూర్తి చేసుకుని లలిత వెళదా మన్నా ఏదో ఇంకా చెప్పి తప్పించు కున్నాడు. నీరజ చిన్నప్పట్నించీ ఎప్పు డైనా తీరిక వున్నప్పుడల్లా వెళుతూనే వుంటుంది. ఎంతో ఆప్యాయంగా తను వుగా మాట్లాడుతుంది. 'మున్ను మా యింటికి రానేలేదు' అంటూ దేనికని సమాధానం ఏం చెబితే బావుంటుంది అని ఆలోచిస్తోంది లలిత.

'మీ పెళ్ళి అయ్యి ఏనాడో అయ్యిం దేమో' ఎన్నాళ్ళైంది నవ్వుతూనే అడిగిందావిడ. 'ఆరు నెలలయ్యింది. మా అమ్మాయి ఆయన కూతురు పుట్టిన సుధాకర్ వివాహం ఈనాటిదే జరిగింది' అంటూ సమాధానం చేసి చెప్పుకుని 'ఏం చిన్నా ఏమీ లేదన్నా?' అంటూ నవ్వేదావిడ.

లలిత సిగ్గుపడుతూ నవ్వింది. నీరజ మాటలు మార్చేస్తూ అంది. 'నీ చిన్న పెళ్ళి కైతేమిటి జాగ్ లో రాసింది బాగుంది. చేస్తానన్నావు చుస్తాను అంతే'

పిల్లలు పుట్టాలని పెద్దవాళ్ళు అంటున్నా మరి తొందర లేదు. అందులో ఈ రోజుల్లో కొత్త జంటలు ఎక్కువకాలం ... ఉద్యోగాలు ... నీ లాంటి వాళ్ళు ... చెయ్యాలంటే ... అయినా.'

లలిత విస్మయంగా చూసింది. అప్పు డిగా ఉద్యోగాలు చేయనవసరం లేదు ... అవసరంగాని ... ఉద్యోగం చెయ్యాలని!

... చూసింది ... విడి. 'నీ సాక్ష్యం ... కష్టం...' అని అనుకున్నా.

'... ఉంది ... అంటూనే ... సుధాకర్...' ... అంది నీరజ.



లలిత

'అప్రమతే రెండో సంబంధం కాదూ? పిమిస్తారేన్లో పాపం. యిచ్చే తాహతువుంటే యిద్దరు పిల్లల తండ్రికి యిస్తూ యిస్తూ ఆడపిల్లనెలా యిస్తారే ఈ కాలంలో? మీ నాన్న ఏం చేస్తాడమ్మా? యింకా ఎంతమంది ఆడపిల్లలున్నా రేమిటే పెళ్ళికి?' సానుభూతిగా అడిగింది.

సిరిజ యిబ్బందిగా చూస్తూ మాట మార్చాలని నానా యాతనా పడుతోంది. అంతలో లలితకి కడుపులో దేవి నట్టయ్యింది. బాత్‌రూంలోకి గబగబా నడిచింది.

'వాంతి అయ్యిందా?' సిరిజ వెనుకే వచ్చి మంచినీళ్ళు అందించింది.

'నెనెళ్ళు కాబోలు. నీ అమ్మాయి ఎన్నో నెల?' ముసలావిడ నవ్వుతూ అడిగింది.

'మూడు అనుకుంటాను' సిగ్గుతో తల దించేసుకుంది లలిత.

సిరిజ ముఖంలో రంగులు మారాయి.

'కొందరికి నెల తప్పినప్పటినుండే ప్రారంభమవుతాయి నెనెళ్ళు. మా పెద్దమ్మాయి యింతే నానా యాతనా పడేది. ఏంతిన్నా యిమిడేది కాదు. పెద్ద పెద్ద డాక్టర్లకి చూపించి చాలా ఖరీదయిన మందులు వాడాం. అయిదునెలలు నచ్చే సరికి పిల్ల శుభ్రంగా బాగుపడింది. డబ్బు నీళ్ళలా ఖర్చుపెట్టినా ఫలితం దక్కింది. అబ్బో మా ఎదురింటి పిల్లకయితే ఎని మిది నెలలు వచ్చినా యింకా నెనెళ్ళే. చాలా బాధపడుతోంది పాపం...' మెడలో చంద్రహారం సవరించుకుంటూ చెప్పుకుపోతుంది ఆవిడ.

సిరజ ఏమీ మాట్లాడకుండా పరధ్యాన్నంగా కూర్చుంది. ముసలావిడే ఉత్సాహంగా తన పిల్లలూ మనుమలూ మనుమరాళ్ళ గురించి ఏ పిల్ల పురిటికి తనెంత ఖర్చుపెట్టిందీ చెప్పుకుపోతోంది.

'యిప్పుడే వస్తా' నంటూ వంటింట్లోకి వెళ్ళి షరబత్ చేయటానికి నిమ్మకాయలకోసం వెదుకుతోంది లలిత. గదిలోవున్న సామానుని పరీక్షగా చూస్తూ కూర్చున్న అత్తగారిని వదిలి నెమ్మదిగా సిరజ వంట గదిలోకి వచ్చింది.

ఏదో చెప్పాలని ప్రయత్నిస్తున్నదానిలా దేని కోసమో బాధపడుతున్నట్టు సందిగ్ధంగా చిన్నపోయిన్న సిరజ ముఖం చూసి ఆశ్చర్యపోయింది లలిత.

*　　　*　　　*

'ఏమండోయ్. ఏం చేస్తున్నారు? మీ కిష్టమని పకోడీలు చేసాను. మీ అమ్మ గారికంటే ముందు నేనే మూడు దఫాలు తెచ్చాను. యింతకీ మీ వాళ్ళకి ఉత్తరం వ్రాసారా యింకాలేదా?' చేతిలో ప్లేటు పట్టుకుని హడావుడిగా వచ్చింది శారద.



బాబ్జి ఆటలు మాని లేచి వచ్చాడు. పకోడీలమీదకి ఉరకబోతూంటే రెండు తీసి యిచ్చింది. 'మీ రిద్దరూ గొడవ చేయకండర్రా. మా యింటికి తీసికెళ్ళి మీకు పెడతానుగా. అమ్మని తీసేయండి. అదేమిటలా వున్నారు? అరే, మీ ముఖం అలాగుందే?' ఆశ్చర్యంగా అడిగింది.

'బాగా నిద్రపోయాను. అందుకని...' తన సమాధానం తనకే నచ్చలేదు.

'ఇంధుర్ని లేవరో నిద్రిస్తున్నట్టున్నారు' సంశయంగా చూసింది.

ఏం చెప్పాలో తోచక ఊరుకుంది లలిత. అనిదేదో బాధపడుతోందని గమనించి తర్వాత వస్తానంటూ వెళ్ళబోతూ పకోడీలు అన్నీ తినవలసిందేనంటూ పది సార్లు హెచ్చరించి 'మీకేం తినాలని పించినా నాతో చెప్పండి. మీ తోడ బుట్టినదాన్ని అనుకోండి. నా దగ్గర మొహమాటం పడవద్దంటూ' పిల్లల్ని లిద్దరినీ తీసుకుని వెళ్ళిపోయింది.

వెలగడ దిండులో ముఖం దించేసుకుంది లలిత. ఎంత ఏడ్చినా తీర్చటానికి కలుపు పెంచటం, అడవానికి తరగని అసలు అదే!

చీకటి పడుతుండగా వేళకి ఏడుస్తూ వచ్చాడు బాబ్జి. చొక్కాడు బయట ఎక్కడో పారవేసి వచ్చినట్టున్నాడు. షర్టు బాగా మాసింది. ఒళ్ళంతా దుమ్ము కొట్టుకొని వుంది. కంచుగంటలాంటి గొంతు ఎత్తి అరుపొక్కొక్క రాగాలు అందుకునేసరికి పరాకేసి వీపుమీద ఒక్కటేసింది లలిత. ఎప్పుడూ కొట్టి ఎరుగని కపిసం కోప్పడని అమ్మ చెయ్యి ఎత్తటం చూసి భయపడి మున్ని కూడా రాగం తీసింది.

కొట్టిన తన చేతిని చూసుకుంటూ అలాగే నిలబడిపోయింది. తనని చూసి ఎవరో హేళనగా నవ్వుతున్నట్టనిపించింది.

సుధాకర్ చాలా పొద్దుటికి వచ్చాడు. గుమ్మంలో అడుగు పెట్టగానే 'నాన్నా, నాన్నా, అమ్మ తమ్ముణ్ని కొట్టింది' అంటూ ఫిర్యాదు చేసింది మున్ని.

మొదట నమ్మలేదు. 'అమ్మా... కొట్టే' అంటూ వంటింటివైపు చూస్తూ గొంతు ఎత్తాడు బాబ్జి. సాయంకాలం

స్నానం అయినా చేయించకుండా మట్టి కొట్టుకున్న పిల్లలిద్దరివైపు క్షణంసేపు చూసాడు సుధాకర్.

'పిల్లల్ని బాదటం ఎప్పటినుంచీ మొదలుపెట్టావు?' వంటింటి గుమ్మంలో నిలబడి కటువుగా అడిగాడు.

లలిత మాట్లాడలేదు. కుతకుతా ఉడుకుతున్న అన్నం వెపు తదేకంగా చూస్తూ కూర్చుంది.

'అడిగేది నిన్నే.'

తలయెత్తి చూసింది.

'ఏమిటా పొగరు? నాకు సమాధానం కావాలి' తీవ్రంగా అడిగాడు.

'నా కిప్పుడు వాగే వోపిక లేదు' తల తిప్పేసుకుంది.

'నా యింట్లో ఉండాలంటే మాత్రం తిన్నగా జవాబివ్వు. ఏమిటా తలతిక్క వాగుడు?'

ఈ యింట్లోవుండి మాత్రం తను బావుకునే దేముంది? ఎవరికోసం ఎవరి ప్రేమాను రాగాలని చూసుకుని బతకాలి ఈ యింట్లో? ఆలోచనల సుధ్య వరానంగా వుండిపోయింది.

పిల్లలు ఆకలివేసి ఏడుస్తూంటే అన్నం పెట్టింది. సుధాకర్‌కి వడ్డిస్తే 'పచ్చడి మెతుకులా పెట్టేది' అని కంచం విసిరి షర్టు వేసుకుని బయటికి వెళ్ళి పోయాడు.

యింట్లో కూరగాయలేమీ లేవని అంతదూరం నడిచివెళ్ళి తెచ్చే వోపిక, వండే వోపిక తనకి లేవని చెప్పాలనిపించ లేదు లలితకి.

పాన్ నములుతూ సుధాకర్ వచ్చేసరికి ఎదురుచూస్తూ కూర్చుంది. సూట్‌కేస్ సర్ది ప్రక్కన పెట్టింది. అది చూస్తూనే అతని కనుబొమలు ముడి పడ్డాయి.

'నిత్యం పోట్లాడుకుంటూ ఒకరి నొకరం ద్వేషించుకుంటూ అసహ్యించు కుంటూ కలిసి బతికేకన్నా ఎవరివారి వాళ్ళు చూసుకుని కాస్త ప్రశాంతంగా బతకటం మంచిదని నా ఉద్దేశం' తాపీగా చెప్పాలనుకున్న లలిత ప్రయత్నం వ్యర్థమయ్యింది. జీవితంలో వొడిపోయి పరిస్థితుల కనుగుణంగా తనని సరిదిద్దు

కోరలేక ఓటమితో అవమానాభిమానాలతో కుమిలిపోతున్న వేదన తొంగి చూసిందా స్వరంలో.

'అవును మరి. ఏ గెజిటెడ్ ఆఫీసరునో చేసుకుని కార్లలో పట్టుచీరలలో తిరుగవలసిన దానివి. ఈ కొంపలో నా పాలిట పడ్డావు. నన్ను నా పిల్లల్ని ద్వేషిస్తూ అసహ్యిస్తూ కాకపోతే ప్రేమగా ఎలా కాపురం చేయగలవు?' వ్యంగ్యంగా అంటున్న భర్తని కోపం, బాధ సర్వం మరిచిపోయి ఆశ్చర్యంగా చూసింది.

ఏడాదిపాటు తనతో కాపురం చేసిన తరువాత ఆయన ఎలా అనగలిగారా మాట? పట్టుచీరయి కాదు ఒక వాయిలు గుడ్డ జాకెట్టుముక్క అయినా కొనివ్వలేదని మాటవరుసకయినా ఎప్పుడయినా అన్నదా తను? కారులలో ఎప్పుడు తిప్పలేదనే తను వెళ్ళిపోవాలనుకుంటోందా?

అంతస్తుని మరిచిపోయి స్వర్గానికి మించిన ఊహాలోకాల్లో ఏనాడూ విహరించలేదు. బంగారు కలలు కంటూ ఆకాశంలో ఆశా సౌధాలని నిర్మించుకోలేదు. యింకా వాటికోసం తను కలవరించి బాధపడుతుందా?

ఎంతో సహజమూ సామాన్యమూ అయిన కోరికలే తనపాలిట తీరని కోరికలై తన దురదృష్టాన్ని ఈ జీవితంలో తీరని లోటుని ఎత్తి చూపిస్తున్నాయి. స్త్రీ సహజమైన కోరికలకి దూరంగా—చాలా దూరంగా విసిరివేయబడిన తను, ఏ స్త్రీ కలలోనయినా ఊహించలేనటువంటి దురదృష్టవంతురాలు అని తెలిసి కూడా సహనంగా సహిస్తున్న తనకి లభించే సౌదర్యా సానుభూతి యిదా? యితనిని నమ్ముకునే కదూ తన సర్వస్వాన్ని అర్పించింది? ఈ వ్యక్తిని నమ్ముకునే కదూ తను బ్రతకవలసింది?

తడి ఆరిపోయిన కళ్ళలో శూన్యంగా అతని ముఖంలోకి చూసింది. ఆకళ్ళలో తప్పుచేసిన భావం లేదు. పశ్చాత్తాపం లేదు. భార్యమీద గౌరవం, అభిమానం అనురాగం సానుభూతి తాలూకు చిహ్నం అయినా కానరాలేదు.

లలిత

నిర్లక్ష్యంగా పేపరు అందుకుని పడక కుర్చీలో కూర్చున్నాడు సుధాకర్. కొన్ని క్షణాల తరువాత సూటుకేస్ పట్టుకుని దగ్గరగావచ్చి అతని ముఖంలోకి పరిశీలనగా చూసింది 'నేను వెళుతున్నాను.'

సమాధానం రాలేదు. నెమ్మదిగా ముందుకి అడుగువేసింది.

నిరాశావాది బ్రతుకులా చీకటి నలువైపులా అలుముకుని వుంది. అభాగ్యుడి ఆశలలా ఎక్కడో తారకలు మినుకు మినుకు మంటున్నాయి.

గడప దాటబోతున్న లలిత పాదాలు సన్నగా కంపించాయి. శాశ్వతంగా ఆ యిల్లు వదిలిపెట్టి వెళ్ళిపోతున్నట్టనిపించింది. 'తిరిగి ఈ గడపలో కాలు పెట్టడం చాలా కష్టం' అని ఎవరో హెచ్చరిస్తున్నట్టు వణికిపోయింది.

గడపదాటిన ఆడదానికి గౌరవం లేదు. భర్తని కాదని బయట పాదం మోపిన స్త్రీని కన్నవారు కూడా గౌరవించలేరు. సమాజం ఎత్తిచూపి వెటకారంచేసి ఏడిపిస్తుంది—ఎవరో అరుస్తున్నట్టు అనిపించింది.

సుఖం సంతోషం అన్నిటినీ ఆ యింట్లోనే విడిచి వెళ్ళిపోతుందేమో తను- ఆ భావం కదిలించింది. గడప దాటబోతూ ఆగి వెనుదిరిగి చూసింది. పేపరులో నుండి తల ఎత్తి చూస్తున్న సుధాకర్ భార్య తడబాటుని గమనించి ఎదోలా నవ్వుకున్నాడు.

ఆ నవ్వులో వున్న వ్యంగ్యం సూటిగా తగిలింది లలితకి. చటుక్కున ముఖం తిప్పుకుని గబగబా వీధిలోకి వచ్చింది.

* * *

పసిమి ఛాయలో పొడుగుకి తగిన లావుతో నుదుట ఎర్రగా మెరిసే కుంకుమ బొట్టుతో అనుభవాలని మించిన ఆలోచనంతో, ఎదుటివాళ్ళని అర్థం చేసుకోగల నేర్పు సానుభూతితో సదా చిరునవ్వుతో కనిపించే విమలాదేవిని తలుచుకోగానే లలిత మనస్సుకి కొంత శాంతి ఓదార్పు లభించాయి.

కన్న పెంచిన వారికంటే కట్టుకున్న భర్తకంటే ఎక్కువగా తనని అర్థం చేసుకున్న అప్పుడప్పుడు తగురీతిగా అనునయించి మంచి సలహా యివ్వకలిగిన ప్రియమైన స్నేహితురాలు విమల. ఎటువంటి పరిస్థితులలోనూ ఆవిడ నవ్వుతూ ఎదుటివాళ్ళని నవ్వించగలదు.

యిటువంటి పరిస్థితులలో పుట్టింటికి వెళ్ళి అందరినీ బాధపెట్టే వాళ్ళకో పెద్ద సమస్యలా గుదిబండలా నిలిచే బదులు తన ప్రాణస్నేహితురాలి ఇల్లని ఆదరణలో తన సమస్యని తనే పరిష్కరించుకుని తన దారి తనే వెతుక్కోవటం మంచిదనిపించింది లలితకి.

రిక్షా ఆగింది. అంతవరకూ తను మానావమానాలతో భయాలతో ఆందోళన చెందిన మనస్సు ఒక నిర్ణయానికి రావటంతో కాస్త ధైర్యం వచ్చింది. ట్యూబ్‌లైట్ల కాంతిలో మెరిసిపోతూ వచ్చేపోయే వాహనాలతో ప్రయాణీకుల హడావుడితో పిల్లల ఏడుపులు ముసలివారి కేకలతో సందడిగావుంది బస్‌స్టేషన్.

తెనాలికి టిక్కెట్టు తీసుకుని బస్‌లో కూర్చుంది. కొత్తగా పెళ్ళయిన దంపతులు కాబోలు ముందుసీట్లో కూర్చున్నారు. ఆ అమ్మాయి సిగ్గుపడుతూ తల వంచుకుని ముసిముసి నవ్వులు నవ్వుతూ ప్రక్కగా వింటోంది. అతను నవ్వుతూ భార్యకి మాత్రమే వినపడేలా దగ్గరగా వంగి చెబుతున్నాడు. బస్సులో చాలా మంది దృష్టి ఆ జంటమీదే వుంది.

సరిగ్గా సంవత్సరం క్రిందట తనూ ఆ నూతన వధువులానే సుసిగ్గు తెరల మధ్య ఆనందంగా నవ్వుతూ సుధాకర్ చెప్పిన ప్రేమమాటలు ఆసక్తిగా వింటూ మిగతా ప్రపంచాన్నే మరిచిపోయింది.

ఈరోజుకి సరిగ్గా సంవత్సరం! నిట్టూరుస్తూ తల ప్రక్కకి తిప్పుకుంది.

వివాహమనేది పవిత్రమైన బంధం. దంపతులు జీవిత పరమపదంలో అద్వైతం తను వివాహం జరిగేంతవరకూ గుర్తుంచుకుని ఆనందంగా గడిపేయాలని తనెప్పుడూ అనుకునేది.

రెండు జీవితాలని ఒకటిగా ముడివేసిన మధుర క్షణాలవి. కష్టమైనా సుఖమైనా కలిసి పంచుకుంటామని జీవితాంతంవరకూ ఒకరికొకరు తోడునీడగా

బ్రతుకుతామని అగ్నిసాక్షిగా నిర్మలమైన మనస్సులతో ప్రమాణంచేసి మనసా వాచా ఆచరించాలని నిశ్చయించుకునే పవిత్రమైన ఘడియలవి.

ఆడంబరంగా చేసుకోలేక పోయినా ఆనందంగా తమ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుందా మనుకుంది. ఆనాటి ఉదాత్తమైన స్మృతులతో మధురంగా గడిపి వేయాలనుకున్న తన ఆశ అడియాశ అయ్యింది. అతి సామాన్యమూ సహజమైన కోరికలే తనపాలిట తీరని కోరికలై తనని వేధిస్తున్నాయి.

తన మొదటి వివాహ వార్షికోత్సవం రోజునే నిరాశా నిస్పృహలతో బ్రతుకుపైన విరక్తితో వేదనా భరితమైన సంసారపు జీవితానికి దూరంగా పారిపోతుంది తను!

'నువ్వు ఎన్ని అయినా చెప్పు వదినా. చదువుకున్న పిల్ల కావాలని ఈ కాలపు పెళ్ళినాగన్నలు ఉబలాట పడతారే కానీ ఆ మురిపెం మూడునాళ్ళల్లో తీరుతుంది. మగవాడితో సమానంగా చదువుకున్న ఆడది మగవాడిమాటకి మనలా అణిగి మణిగి పడివుండలేదు. అవతల సర్దుకుని పోయే వాడయితే, ఫర్వాలేదు కానీ లేక పోతే ఆ యింట్లో రోజూ పేచీలూ పోట్లాటలే కదా? మా ప్రక్కింటివాళ్ళని చూడరాదూ? ఏదో చిన్న విషయానికే యిద్దరూ తీవ్రంగా వాదులాడుకుంటారు. అంతలోనే బయటకి వెళ్ళవలసివస్తే సింగారంగా అని స్కూటరెక్కి యిద్దరూ జోరుగా వెళతారు.'

'అదేమన్న మాటలే వదినా. చదువు కోకపోతే మాత్రం కాపురం అన్నాక కలతలు రాకుండానే వుంటాయా.'

అప్రయత్నంగా ప్రక్కవాళ్ళిద్దరి సంభాషణ వింటూ వుండిపోయింది లలిత.

'కలతలు రావనిగాదు కానీ మొగుడి మీద కోపంలో అలిగి పుట్టింటికి వెళ్ళినా తిరిగి దేవుడా నీవే దిక్కు అని తిరిగి రాకతప్పదు కదా ఆడదానికి. చదువు కున్న పిల్ల అయితే వాడితో కాపురం చేయలేను మొరాయించి చక్కా ఏ ఉద్యోగమో చూసుకుని బాదరబందీ లేకుండా బ్రతుకుతా నంటుంది. ఎవరో దేవా ఎందుకు పరస్వతిని చూడవాడూ? ఆదేం చేసింది? రెండేళ్ళ కాపురం చేసిందో లేదో. మొగుడుకీ పెళ్ళానికీ పడక సంసారం చేయకని ఉద్యోగం చేసుకుని బ్రతుకుతోందా లేదా? మొగుణ్ణి విడిచి పెట్టానే నలుగురూ ఏమనుకుంటారో అన్న భయం దిగులు వీసమైనా వున్నా యనుకున్నావా వదినా? మంచి మంచి చీరలూ, పొలుకడా పూలూ అదీ ఎంత ఠీవిగా బ్రతుకుతోం దనుకున్నావు? ఆడదనికి దానికే భయంలేనిది మగమహారాజు వాడికేం? యింకో ఆరునెలలు చూస్తాడు విడాకులు యిచ్చి రెండో పెళ్ళి చేసుకుంటాడు'

ఎందుకో ఉలిక్కి పడింది లలిత. 'రేపటినుండీ నీ గురించి యిలాగే చెప్పుకుంటారు' అని ఎవరో హెచ్చరిస్తున్నట్లనిపించింది.

'మా పేటకోడలు అరుణని చూడ రాదూ? యం. యస్సి పాసయ్యి లెక్చ రర్గా చేస్తోందా? దాని మొగుడు ఇంజ నీరు. పై సంపాదన రెండు చేతులా వుంటుంది. మనకి మల్లె బయటకి చెప్పుకోరు కానీ లోలోపల ఏదో బాధ పడుతూనే వుంటుంది ఆ పిల్ల. ఎన్నివిధాల అడిగినా ఒక్కమాట అయినా బయటకి రానీయదు. వాళ్ళ వంట మనిషి ఒకసారి చెప్పింది. ఎప్పుడూ యిద్దరూ వాదు లాడుకుంటూనే వుంటారట. ఒక్కోసారి నెల రోజులవరకూ మాటలుకూడా వుండవట. ఎవరి ఉద్యోగాలకి వాళ్ళు పోవటం యింట్లోవున్న ఆ కాసేపు ఎడముఖం పెడముఖం. ఎవరన్నా వెళ్ళినప్పుడు మాత్రం ఎంతో అన్యోన్యంగా వున్నట్లు కనిపిస్తారు.'

ప్రక్కనే కూర్చున్న లావుపాటి ఆవిడ మాటల్లో విద్యాధికులయిన ఆ దంపతుల సంసారాన్ని ఊహించుకుంటూ నిట్టూర్చింది లలిత.

నానాటికి చదువుకున్న స్త్రీలలో వెలితి అసంతృప్తి పెరిగిపోతోంది. దానికి కారణం వాళ్ళని వేధిస్తున్న సమస్య లేమిటో వారి బాధని అర్థం చేసుకోవా లని జీవిత భాగస్వామి అయిన భర్త అనుకోడు. సమాజంతో పాటు సాటి స్త్రీలూ విమర్శిస్తారే కానీ సానుభూతితో అర్థం చేసుకో ప్రయత్నించరు ఎవ్వరూ' స్త్రీ ఆలోచనాశక్తి పెరిగినంత ఉన్నతంగా పురుషుడు ఎదగటం లేదు. అతనిలో మగవాడిననే అహంతోపాటు ఆడది. అనే చులకనభావం పోవటం లేదు. అన్ని విధాల తనతో సమానమైనా యింటున్న స్త్రీని అతను మనస్ఫూర్తిగా గౌరవించ లేక పోతున్నాడు. ముందుకి పరిగెడుతున్న కాల వేగాన్ని అందుకోలేక పోతున్నాడు. కాలం తీసుకువస్తున్న మార్పుని, మానసికంగా స్త్రీలో వచ్చిన మార్పులని అతను అవగాహన చేసుకుని మారటానికి ప్రయత్నించలేక పోతు



త్నాడు. స్త్రీ భావనాసరళి ఆలోచనా స్రవంతి ముందుకి సాగిపోతోంటే పురుషుడు గతంలో స్త్రీ మూర్తినీ ఆమె ధర్మాలనీ సాంప్రదాయాలనీ మరిచిపోలేక పోతున్నాడు. అందుకే యిన్ని సమస్యలు!

'ఈ విశాల ప్రపంచంలో వున్న ప్రతి మనిషికీ ఏవో బాధలూ సమస్యలూ వుంటాయి లలితా. అర్థం చేసుకో కలిగితే ప్రతి వ్యక్తి జీవితమూ ఒక పెద్ద గాథ' విమలాదేవి మాటలు గుర్తుకి వచ్చాయి.

ఏమిటీ ప్రపంచం? మానవుడి జీవన రీతి ఎటువైపు పయనిస్తోంది? కోటీశ్వరుడయినా తిండికి గతిలేని వాడయినా ప్రతి వ్యక్తికీ ఏదో బాధ ఎన్నో సమస్యలు. తల్లి గర్భంనుండి బయటపడిన మరుక్షణమే కెవ్వుమనే పసిబిడ్డ శాశ్వతంగా కళ్ళుమూసే చివరిక్షణం వరకూ జీవితంతో పోరాడుతూనే వుంటాడు.

ఏమిటీ జీవితం! నిర్లిప్తతతో వేదాంతంలోకి జారిపోయింది వేదనా భరితమైన మనస్సు.

'జీవితంలో ఓటమిని పొందినప్పుడు, పరిస్థితులు అనుకూలించక నిరాశ నిస్పృహలే మిగిలినప్పుడు మనిషిని రక్షించేది వేదాంతమే లలితా! నవరస భరితమైన జీవితంలో ఆనందంలో పొంగిపోయే మనస్సు విషాదానికి కుమిలిపోతుంది. అనురాగాన్ని అందించిన హృదయం అసహ్యాన్ని క్రోధాన్ని అసూయనీ జయించలేదు. మనం చాలా మామూలు మనుషులం. కష్టాలని నైరాశ్యాన్ని నిబ్బరంగా ఎదుర్కోవటానికి ప్రయత్నించాలి. కానీ కుమిలిపోకూడదు.

తామరాకుమీద నీటిబొట్టు వంటిది జీవితం. అయినప్పుడు తాత్కాలికమైన ఈ కష్టసుఖాలని కూడా అల్పంగానే భావించాలి మనం. ఎటువంటి పరిస్థితులలోనూ తన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూ జీవితంలో ధైర్యంగా నిబ్బరంగా నిలబడకలిగిన విమలాదేవి మాటలవి.

ప్రక్కన కూర్చున్నావిడ పలకరింపుతో లలిత ఆలోచనలు ఆగిపోయాయి.

* * *

ఆరితా

'ఓ లలితా, నువ్వా?' ఎన్ని రోజులకి చూసాను?' రిక్షా దిగుతున్న లలిత దగ్గరికి చిన్న పిల్లలావచ్చి రెండు చేతులంతోనూ పట్టేసుకుంది విమలాదేవి ఎంతో ఆశ్చర్యపోతూ అంతకంటే ఎక్కువగా సంతోషపడిపోతూ.

కులాసాగా ఖబుర్లు చెబుతూ కాఫీ కలిపి యిచ్చింది. చకచకా వంటపనులు చేసుకుంటూనే తనతో ఖబుర్లు చెబుతూ పిల్లలని అల్లరిచేయకుండా మందలిస్తూ అష్టావధానం చేస్తున్న విమలాదేవిని చూస్తూ కూర్చుంది.

కొత్తగా చూస్తూ దూరంగా నిలబడిన ఆశనీ గీతనీ ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని 'నేను పిన్నినమ్మా. మరిచిపోయారా' అని అడిగింది. లేదన్నట్టు తల అడ్డంగా ఊపింది ఆశ. 'ఆంటీయా? నువ్వు?' అని అడిగింది గీత.

వాళ్ళిద్దరినీ చూస్తూంటే మున్నీ బాబ్జీ గుర్తుకి వచ్చారు లలితకి. ఈపాటికి లేచే వుంటారు. ఎంత అల్లరి చేస్తున్నారో! ఆయనెంత విసుక్కుంటున్నారో — క్షణంపాటు యింటిమీదకి పోయింది ధ్యాస.

'మా శ్రీవారు గడ్డం గీసుకుంటున్నారు. తర్వాత పలకరిస్తారట తీరికగా. ఈలోపల నువ్వు స్నానం చేసిరా లలితా. బద్దకం కాస్త ఎగిరిపోతుంది' వేడినీళ్ళు తోడివచ్చి నవ్వుతూ లలితని లేపింది విమలాదేవి.

ఒక ఉత్తరం ముక్క అయినా వ్రాయకుండా హఠాత్తుగా ఒంటరిగా వచ్చినందుకు కనీసం ఒక్కమాట అయినా అడగని విమలాదేవి సంస్కారానికి తేలికపడిన మనస్సుతో నిట్టూర్చింది లలిత.

అదే అమ్మా వాళ్ళయితే తనని చూడగానే సంతోషపడినా యింట్లోకి రాకుండానే ఎన్ని ప్రశ్నలు వేసేవారు? మీ ఆయన రాలేదేం? ముందు ఉత్తరం రాయకపోయావా? అనుకోకుండా బయలు దేరావా? అంటూ లక్ష ప్రశ్నలు ప్రక్కింటి పుల్లమ్మ ఎదురింటి ఎల్లమ్మ వరకూ అడిగేవారు. మీ ఆయనతో పోట్లాడి రాలేదు కదా అని ఎవరో ఒకరు అడిగేస్తేవారు కూడా తన ముఖం చూసి.

'చాలా రోజులకి కనిపించారు. కులాసానా?' అంటూ చిరునవ్వుతో పలకరించి 'అదేమిటి అంత చిక్కిపోయారు? మా ఆవిడ రోజు రోజుకీ లావైపోతోంది. కాస్త ఆ ఉపాయం ఏమిటో అడిగి చూడండి మీ ఫ్రెండ్‌ని' అంటూ నవ్వాడు ప్రభాకర్.

లలిత టిఫిన్ తీసుకోగానే గదిలో మంచం చూపించి 'మళ్ళీ నేను నిద్రలేపే వరకూ బాగా విశ్రాంతిగా పడుకో లలితా. రాత్రిఅంతా నిద్ర లేనట్టుంది' అంటూ మారు మాట్లాడటానికి అవకాశం యివ్వకుండా గది తలుపులు దగ్గరగావేసి వెళ్ళిపోయింది విమల.

శారీరకంగా మానసికంగా చాలా అలసిపోయిన లలిత ఆలోచనలమధ్య నిద్రాదేవత ఒడిలోకి జారిపోయింది. మెలుకువ వచ్చేసరికి ఎదురుగుండా కుర్చీలో విమలాదేవి ఏదో పత్రిక చూస్తోంది.

'చాలాసేపు నిద్ర పోయినట్టున్నాను' బద్ధకంగా లేచికూర్చుంది లలిత.

'కుంభకర్ణుడి చెల్లెలిలా నిద్ర పోయావు' అంటూ నవ్వి 'అన్నం వడ్డించనా?' అని అడిగింది.

'యింకా నయం అప్పుడే? పిల్లలేరి? మీరు సెలవు పెట్టారా?'

స్కూలు కెళ్ళారిద్దరూ ఆయనతో. సెలవు కాగితం పంపానులే. యింతకీ నువ్వెన్నాళ్ళు పెట్టావు?'

లలిత ముఖం వివర్ణమైంది. అసలే టెంపరరీ ఉద్యోగం. పైగా తను సెలవు కూడా పెట్టకుండా వచ్చేసింది. ఆలోచిస్తూ ఏం చెప్పాలా అని బాధపడుతున్న లలిత ముఖంలోకి పరిశీలనగా చూస్తూ 'తర్వాత మాట్లాడుకుందాంలే ముందు భోజనం చేద్దాంపద. ఒంటిగంట అయ్యింది' అంటూ బలవంతంగా లేపి కొసరి కొసరి వడ్డిస్తూ చాలా రోజుల తర్వాత కడుపునిండా తినిపించింది.

(ఇంకా ఉంది)

ప్రశ్నోత్తరం

....కె. రామలక్ష్మి....

ఎమ్. ఎఫ్. వి, ఖాజీపేట

లక్ష్మమ్మగారూ. మగ — ఆడపిల్లల స్నేహం ప్రేమకై దారితీయాలంటారా?

స్నేహంగా ఉండిపోయినా తప్పులేదు తమ్ముడూ, కాని ప్రేమకు దారి తీసినప్పుడు నిజాయితీ లోపించకూడదు.

వి. ఆర్. ఎస్, బిక్కవోలు (వ గో జి)

మీ ప్రేమ వివాహం ఏ యవనికం అయిందంటారా?

ఇప్పటిదాకా యీ సంసార నౌక సవ్యంగానే సాగిపోతోంది. (మనలో మాట — ప్రేమించి పెళ్ళాడిన వాళ్ళు సాధించదలుచుకుంటున్నారా? నొప్పి ప్రాణాలు తోడదలుచుకుంటున్నారా? ఏడుస్తుంటున్నారా? మీ పిచ్చిగాని!...)

డి. జె. ఆర్, వీరవరం

మీరిచ్చే జవాబులలో పాఠకుల పూర్తి పేరు తెలియజేయడం లేదు. అలా తెలియజేయకపోవడమే గాక పొడి అక్షరాలు ప్రచురించడం. మీరు కూడా పొడి అక్షరాలు ప్రచురిస్తే బాగుంటుందని మా కోరిక.

పేరు చెప్పినా ప్రమాదం లేదనుకుంటా, పేరు వ్రాసే దానికి అని వ్రాయం ఏది వదిలితే అది. ఒకవేళ వారికి కొంచెం తెలియ చెప్పాలన్న చోటా [మిగిలిన పాఠకులకు ఆ పేరు తెలిస్తే బాగుంటుందని!] మాత్రమే పేర్లు వ్రాస్తాను. ఇలా పొరపాటు వింటండి.

ఎస్. వి. ఆర్. ఆర్, కొల్లూరు

హాయిగా రచనాలోకంలో విహరిస్తున్న మీకు అసలు దేశంలో దరిద్రములు గుర్తుకు వస్తాయా?

నే రెక్కలొచ్చింది వచ్చానని మీ ఉద్దేశ్యం?

కె. కె. ఎమ్, కొవ్వూరు

మీ తొలిరచన ఏమిటి? అది ఏ దశలో ప్రచురితం అయింది.

నే వ్రాసిన తొలి రచనే పత్రికలో ప్రచురించడానికని రాశాను. దాని పేరు "మధ్యతరగతి ప్రేమతత్వం". తెలుగు స్వతంత్రలో వేసి బాగోలేదంటే, దాన్ని భర్తీ చేయవలసిన బాధ్యత నేర్పుగా నాపై పెట్టిన గోరాశాస్త్రిది — నాచే తొలి రచన చేయించిన ఘనత. అప్పట్నుంచి అవసరమైనప్పుడల్లా అనవాటవహా రాయడం మొదలు పెట్టాను. కాని గోరా శాస్త్రికి దేనిమీదైనా మోహమాటం ఉంటుంది. గాని రచన విషయంలో లేదు. అందుకే నన్ను తొలినాళ్ళ పెట్టు దిట్టుపై చేసి రచయితగా రూపొందించాడు. నాకు తోచి కదలి నిర్మొహమాటంగా చింపి పారేసేవాడు. [పోని అని బాగున్నది గొప్పగా 'బాగుందని' చెప్పేవాడు కాదు!] నిర్దయగా నే వ్రాసిన ప్రేమకథలూ, నిరసా కథలూ చింపేస్తే బాధ అనిపించినా — యిప్పుడు అర్థ

మవుతోంది. ఆ తర్ఫీదెంత అమూల్యమైనదో... నా రచనలో పెళ్ళి పాలు తక్కువ కావడానికి గోరా శాస్త్రిగారే కారకుడు. ఆయన చొప్పదంటు రాయడు. రాసిన వాటిని క్షమించడు — మహానుభావుడు!! మామంగా విశ్వేశ్వరుడి మీద వాయిస్తున్నాడేమో ఇప్పుడు — తెలియదు మరి!

సి. హెచ్. ఎస్, రాయకుదురు

ఏమండీ రామలక్ష్మిగారూ అందంగా ఉండటం గులాబీ లాంటి ప్రేమించుకుంటే యువతులు ఉన్నారా?

ఏమండీ చిత్రతల్లి! ఈ చర్మ సందేహం? కుంటి గులాబీలు ఉండవా ఏం?!

ఎం వి, మద్రాసు

మీకు చిత్రలేఖనం వచ్చా?

నా రాతే 'చిత్ర' లేఖనంలా ఉంటుందని కంపోజిటర్లు కొప్పడుతున్నారు!

పి ఎల్. ఏ, కింతుకూరు

మీరు కంమకూరు వచ్చినప్పుడు బర్మా లావిమాను ప్పటికే తీసుకున్నారా?

అనుభూతిక ఏంటా సాహిత్యపు గొదవలంతగా అర్థం చేసుకోలేను ... అనువాదమే అయితేనా తెలుగు సాహిత్యాన్ని ఉద్ధరిస్తుంది — కాదేమో.

కె పి, బందరు

బందరు దేనికి ప్రసిద్ధి? మీకు తెలుసా?

ఎందుకు తెలియదూ, లడ్డూలకి, ఫోనులకి. ఇంకా మిమ్మల్లాంటి కవులకి!

యాం. ఎస్. బళ్లారి

వివాహితురాలైన ప్రతి స్త్రీ తన పేరులో భర్తకు స్థానమిస్తారు. కాని మీరు...

పేరులో స్థానమిస్తే చాలా?!

జి. ఆర్. ఆర్, చెరుకుపల్లి

ఈ రోజుల్లో న్యాయంగా ఉంటే జీవించడమే కష్టమని ఇప్పుడే తెలుసుకున్నాను...

అన్యాయంగా బ్రతకమని ఎవరూ చెప్పరు గాని డిప్లొమేటిక్‌గా బ్రతుకు సాగించడం నేర్చుకోవడం ఎంతైనా అవసరం అని అంతా చెప్తారు. బదర్, న్యాయం, న్యాయం అంటూ మొండిగా ఎగబడి పోయి అందరినీ నొప్పించే బదులు, నేర్పుగా అదేపని చేయవచ్చుగా. ఎన్ని మంచి గుణాలున్నా, నేర్పు లేకపోతే వృధా.

పి. డి వి. ఆర్, శృంగవరపుకోట

...ఇక మీరు క్షమిస్తానంటే ... వాక్చక్యం నాకుంది; సంస్కారం నాకుంది, చదువు నాకుంది అంటూ ఓపెన్‌గా చెప్పకోవడం విజ్ఞుల సంస్కార వంతుల లక్షణం కాదని మాత్రం నా అభిప్రాయం.

రాజుగారి పెద్ద భార్య మంచిది. అంటే తక్షణం చిన్న భార్య చెడ్డదేనని నిర్ణయించేస్తారు.....అటువంటి ప్రమాదం ఉన్నప్పుడు ఉన్నగుణాలు చెప్పుకోవడం సంస్కార విహీనం అని ఏ విజ్ఞులంటారు?.... దాన్ని విజ్ఞులు స్వాతిశయం అంటారు.....నేకష్టపడి పెంచుకోపోయినా, సంస్కారం పుట్టుకతో వచ్చింది., నా కష్టం బ్రతకనేర్పింది. నిత్య జీవిత సమస్యలు నేర్పాయి. ఇక ఓ డిగ్రీ వమన్న అనుకున్నానుకుని చదువుతుంది అన్నావు — నిజం నిర్ణయించి చెప్పే కొందరు గర్వం అని, కొందరు స్వాభిమానం అని అంటారు. దానికి నే ఏం చేయగలం చెప్పండి?.

సి. హెచ్. ఎల్. ఆర్. భువనేశ్వర్

ప్రతి ఫలాపేక్ష లేకుండా పనులు చేయరని అన్నారు — అది నిజం కాదని అంటున్నాను. ప్రతిఫలాపేక్ష లేకుండా పనులు చేయడం అంటే నాకు చెడ్డ అసహ్యం.

మరి మీరు దేనికోసం ఉద్యోగం చేస్తున్నారు?!

ఎన్. ఎస్. సికింద్రాబాదు

'టిట్ ఫర్ టాట్' అను ఇంగ్లీషు సామెతకు తెలుగు సామెత ఏది?

"కుక్క కాటుకు చెప్పు దెబ్బ," 'కితకితలకి నాత' అని కూడా చెప్పుకోవచ్చు.

టి. వి. ఆర్, వారాసిగూడ

అక్కయ్యా నిత్యజీవితంలో మీరేం చేస్తూ ఉంటారు?

ఏముంది తమ్ముడూ, పెళ్ళైన, పిల్లల తల్లి అయిన ప్రతి స్త్రీ ఏం చేస్తూ ఉంటుంది వంట, వార్పు, బట్టలుతకడం, సాధించడం, కాల్చుకు తినడం.....

యస్. ఆర్. పి. ఆర్, పల్లిబగాయిపల్లె

ఆశలు ఆశయాలు స్త్రీ పురుషులలో ఎవరికి ఎక్కువగా ఉంటాయి?

ఆశలు స్త్రీలకి, ఆశయాలు పురుషులకి! ●

ఒక వారం విపరీతం

ఫాలాక్షుడు

చట్టానికి పరీక్ష

సింగపూర్‌కు చెందిన 17 ఏళ్ళయాన్‌వై టేన్ అనే వనిత లండన్‌లో చదువుకోడానికి వెళ్ళి ఒక బట్టల దుకాణంలోంచి తొమ్మిది స్టెర్లింగుల విలువగల [162 రూపాయలు] బట్టలు తస్కరించి పట్టుబడి, "వాట్ టేబ్జిడ్‌న్" అంటే బ్రిటన్‌లో చట్టము — లా అండ్ ఆర్డర్ ఎంత గొప్పదో తెలుసుకుందామని యీ పని చేశాను — బట్ — మోతాదు కొంచెం ఎక్కువయింది.....సే....అయామ్సారీ" అని నాలిక్కరుచు కుందట. చట్టం ఆమెని వారించి వదిలేసింది.

* * *

ఢిల్లీ భారత్‌నగర్ బ్రిడ్జి ప్రాంతంలో వసున్న వో బెడ్డింగు విప్పేసరికి అందులో 25 ఏళ్ళ వో పిల్ల శవం వుందట. శవం గొంతుచుట్టూతావున్న గాట్లవల్ల బహుశా వూపిరాడకుండా చేసి చంపి వుండి వుండచ్చని పోలీసులు తేల్చి, "ఎవరు చంపారు?" అనే వారు. ప్రశ్నకి సమాధానాన్ని వెతుకుతున్నారు.

నడివీధిలో రాక్షసకాండ

కుంబకోణ్‌కు చెందిన ఎరకురామపురంలో 28 ఏళ్ళ పెరియరామలింగం అనే అతనికి, అదే వూరుకు చెందిన కొంతమందికి ఏవో తగువులున్నాయట. దాంతో అతని విరోధులు కొందరు ఏకమై అతని ఇంటిమీద విరుచుకు పడ్డారట. రామలింగం బయపడి వో యింట్లో దూరి తలుపు వేసుకునేసరికి వాళ్ళు ఆ యింటికి నిప్పంటించారట. దాంతో రామలింగం తప్పనిసరిగా తలుపు తెరుచుకుని బయటికి దూకి వచ్చిందట. బయటికి వస్తున్న అతన్ని నుదురుమీద సెవున్నాయకర్ అనే అతను ఇనుప కమ్మీతో కొట్టాడట. పాండి, అనే అతను గుండెలమీద, వేలాయుధం అనే అతను పొట్టలోనూ, పొంగ్యాళి అనే అతను కాళ్ళమీద, గురుస్వామినాయకర్ కంఠం మీద, మాపిళ్ళైనాయకర్ నడుంమీద తమ తమ ఆయుధాలతో కొట్టేసరికి, అదే చోట రామలింగం కుప్పగా కూలిపడి, చనిపోయాడట. చట్టం వీరికి ఏ శిక్ష విధించింది. ఇంత రాక్షసకాండ చేసి, కురుక్షేత్రంలో కర్ణుణ్ణి చంపిన వారికన్నా క్రూరులైన వీరికి అంతకన్నా పెద్ద శిక్ష లేదా! లేదు.

కొడుక్కి విషం పెట్టిన తల్లి!

పెరియనాయకన్ పాలాయం పంచాయతీ యూనియన్ ఉపఅధికారిగా వుంటున్న రామస్వామి అనే అతను వున్నట్టుండి వాంతి చేసుకుని, విరుచుకు పడిపోయాడట. చికిత్సకోసం ఆసుపత్రిలో చేరిస్తే ఫలితం లేక చనిపోయాడట. ఇతని చావును అనుమానించి పోలీసు తనిఖ ఆధారంతో అతను తిన్న వుప్మాలో విషంవున్నట్లు తేలింది. తన కొడుకు రహస్య ప్రేమాయణంలో పడ్డ కారణంగా అతని తల్లే ఉప్మాలో విషం పెట్టి చంపిందట. వాట్ ...... అవును కన్న తల్లే యీ దారుణం చేసి చట్టానికి పట్టుబడింది.

జీతం — జీవితం

ఉత్తమపాలాయానికి చెందిన కంబం అనే వూరు పోలీసు చొక్కలింగం, కాళియప్పన్ అనే మరో పోలీసు వో ఖైదీని ఉత్తమపాలాయం కోర్టుకు తీసుకు వెళ్ళారట. కోర్టులో విచారణ జరుగుతుండగా, "వుండు ఇప్పుడేవస్తా" అనిచెప్పి చొక్కలింగం బాత్‌రూములోకి వెళ్ళాడట. కాస్సేపటికి ఆ బాత్‌రూములోంచి "ఢమేల్" మన్న శబ్దం వచ్చిందట. మేజిస్ట్రేటుతోసహా అందరూ అక్కడకు వెళ్ళి చూస్తే, బాత్‌రూములో చొక్కలింగం కత్తుపుమడుగులో పడి వున్నాడట. చేతిలోని ప్రభుత్వపు తుపాకితో కుత్తుకలో పెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడట. చాలి చాలని జీతంతో జీవితాన్ని నెట్టలేక యీ పని చేసుకున్నాడని తేల్చారు. కానీ అదేం సందర్భం!

సినిమాహాల్లో హత్య

ఢిల్లీ సబ్జిమండీ సినిమాహాలులో వున్నట్టుండి జనం హాహాకారాలు చేస్తూ శక్తికొద్దీ హాలులోంచి బయటికి దూకారట. హాలులో సినిమా చూస్తున్న



అవతార్‌సింగ్ అనే అతనిని అతని స్నేహితుడు పక్కనున సినిమాహాలులో పొడిచి చంపి పారిపోయాడట. పోలీసు గమ్మునవచ్చి అవతార్‌సింగ్ దేహాన్ని స్వాధీన పరుచుకుందట. అసలు అవతార్‌సింగ్‌కి అతని స్నేహితునికి, యిద్దరూ ఒకే అమ్మాయిని ప్రేమించడంతో తగువు వచ్చిందట. వీరిద్దరూ ఆటోరిక్షా డ్రయివర్లట.

బలిగొన్న బహుమతి

పోయిన క్రిస్టమస్ పండుగనాడు ఒకామె తన భర్తకు చక్కని పిస్టలు బహూకరించిందట. ఆయన ఆ పిస్టలుతో ఆమెను, 15 నెలల పసికందునుకూడా కాల్చిపారేశాడట మొన్న. [డిసెంబరు 15 తేదీన] ఇది సిడ్నీకి చెందిన గ్రీన్‌విచ్‌లో జరిగింది.

* * *

ఢిల్లీలో గోయల్ అనే ఆయన భార్యాసమేతంగా సినిమా నుంచి యింటికి వచ్చి, తాళంతీసి లోపలకు వెళ్ళాడట. వారితోపాటు జబర్దస్తీగా మరో వ్యక్తి — ముఖానికి ముఖం తెలీని వాడు జొరబడ్డాట. గోయల్ భార్య అదిమాసి చట్టున వెనక్కు తిరిగేసరికి ఆ వ్యక్తి ఆమెను కత్తితో మూడు పోట్లు పొడిచి పారిపోయాడట. ఆమెను ఆసుపత్రిలో చేర్చారు.

విద్యార్థుల — బస్సు కార్మికుల తగాదా

ఉజ్జయిన్‌విక్రమ్ విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు, బస్సుపని వారలకు జరిగిన రగడలో పోలీసుల హుషారు ఎక్కువైనందువల్ల 77 మంది తీవ్రంగా గాయపడ్డారట. కాలేజీ విద్యార్థులు తమ ఆవరణలోంచి ఆర్. టి. సి. బస్సుడిపోమీద రాళ్ళు వేశారట. ఆర్. టి. సి. పనివారు, పోలీసులు కలిసి కాలేజి ఆవరణలోకి ప్రవేశించి చేతికి అందినవారిని దర్శి వుతికి వదిలారట. విద్యార్థులేగాక, ఉపాధ్యాయులు కూడా దెబ్బలు తిన్నారని తేలింది. వార్తలు రాయడానికి వూడబోయిన వో పత్రికా విలేకరికికూడా దెబ్బలు తగిలాయట— తగలేస్తే!

* * *

బరోడాలో విద్యార్థులకూ ప్రభుత్వం బస్సుపని వారలకు వచ్చిన గొడవవల్ల విద్యార్థులు బస్సులమీద రాళ్ళురువ్వి, వో బస్సుకు నిప్పెట్టారట. దాంతో పోలీసులు కాల్పులు సాగించేసరికి 20 మంది విద్యార్థులు డజనుమంది పోలీసులూ గాయపడ్డారట.

* * *


ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు సజాకట్లు అవసరం లేకుండా చేయాలనే తమ కోర్కెను పెడచెవిని పెట్టినందువల్ల విద్యార్థులు రైలు పట్టాలమీదపడి ఫిష్‌ప్లేటులు తొలగించసాగారట. వారించబోయిన పోలీసుల మీద రాళ్ళు రువ్వారట. ఇది కేన్ననూరులో జరిగింది.

సెయింట్ నికొలాస్ కన్నీరు !

ఫ్లారిడాలో సెయింట్ నికోలాస్ చర్చిలో సెయింట్ నికోలాస్ పెయింటింగు కన్నీరు విడిచిందట. గాజుపెట్టెవంటి దాంట్లో బిగించి వున్న యీ పెయింటింగ్ లోపలకు నీరు వెళ్ళడానికి ఏ మాత్రం అస్కారంలేదని అధికారులు తెలియజేశారు. మొట్టమొదట ఈ నీటిని చూసిన వ్యడంగి, బొమ్మలో నీళ్ళెలావచ్చాయో తెలీక ఎండలో పెట్ట ప్రయత్నించాడట. ఎండలో పెట్టినా ఏమీ ప్రయోజనంలేకపోయిందట. అదే చర్చిలో మరో పెయింటింగుకూడా కన్నీరు విడిచిందట. సెయింట్ నికోలాస్ కన్నీరు కారుస్తున్నట్లు తేలినా, కన్నీటి కారణం మాత్రం తెలియలేదని, ఇది మానవులకు తెలేంత స్వల్ప విషయంకాదని ఆ చర్చి అధికారులు తెలియజేశారు. ఈ వింత చూడ్డానికి తండోపతండలుగా జనం వస్తున్నారట.

నిద్రపోతున్న భార్యని చంపిన భర్త

ఢిల్లీలో వర్షైన్‌దాస్ అనే 25 ఏళ్ళవ్యక్తి నిద్రపోతున్న తన భార్యను చంపేశాడట. బండరాయితో ఆమె తలమీద బాది హత్యచేశాడట. దీనికి కుటుంబ కలహాలు కారణాలని తేలింది. వర్షైన్‌దాస్ నాలుగేళ్ళ కూతురు తల్లిని కుడిపి, లేవలేకపోయేసరికి అమ్మమ్మ దగ్గరకెళ్ళి "అమ్మ నిద్ర ఎంతలేపినా లేవటంలేద"ని చెప్పిందట. తీరా వచ్చిచూస్తే— యికలేవలేని స్థితిలో శాశ్వతనిద్రలో వుందట వర్షైన్‌దాస్ భార్య. కపాలం పగిలి నెత్తురుతో తలగడా అంతా తడిసిపోయిందట.



అక్రమ సంబంధం విషప్రయోగం

తన భార్య సతీష్ అనే తన స్నేహితునితో అక్రమ సంబంధం పెట్టుకుందని ఢిల్లీలో ద్వారకపండిట్ అనే ఆయన తన సోదరుడు వినోద్‌పండిట్ సహాయంతో భార్యకు, భార్య ప్రియునికి విషం పెట్టాడట. చట్టం యీ అన్నాదమ్ములిద్దర్నీ అదీనంలోకి తీసుకుంది.

*   -   *

ఏదో ఒక సమస్యమీద పరిష్కారం కుదరక, ఆవిషయం స్వీకరుకు వదలక, ఆయన ఆగమన్నా, ఆగక, సత్యనారాయణసింగ్ అనేఅతను [మార్క్సిస్టు] లక్‌హన్ లాల్‌కపూర్ అనే అతనూ ముష్టాముష్టి తలపడ్డారట. స్వరాజ్యం వచ్చిన యిన్ని సంవత్సరాలలోనూ జరగని యీ ఒక్క సంఘటన కూడా పార్లమెంటులో జరిగిపోయింది— ఇక ఏ కొరతా లేదు. ఓం శాంతి శ్శాంతి శ్శాంతి:

నాల్గవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

నాల్గవ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఢిల్లీలో జరిగింది. ఈ ఉత్సవం ఎంతో అసంతృప్తిగా ముగిసింది అందుకు ఫలానా ఒక కారణమని చెప్పలేం! అసలు, ఏర్పాటుచేసిన పద్ధతే బాగులేదు. ఈ ఉత్సవానికి యజమాయిషీ సమాచారశాఖది. వారిదృష్టికి చలనచిత్ర పరిశ్రమ అగుపించనే లేదు! కారణం దేవుడికే తెలియాలి. బొంబాయినుంచి కొద్దిమంది మాత్రమే వచ్చారు. మద్రాసు నుంచి అసలు లేరనే చెప్పొచ్చు. దేశంలోని 65 శాతం చిత్రాలు మద్రాసులోనే తయారవుతున్నాయని పెద్దగా కబుర్లు మాత్రం వింటాం. అశోకా హోటల్‌లో ప్రారంభోత్సవానికి కలకత్తానుంచి ఎవరూ రానేలేదు.

మృణాళ్ సేన్‌గారి 'భువన్‌షోమ్'—ఉత్సవంలో మనదేశం తరఫున అధికారపూర్వకంగా పాల్గొన్న చిత్రం ఆ విషయం వారికి చాలా ఆలశ్యంగా చేరిందట! ఉత్సవం ఆరంభమైన వారం రోజుల తర్వాత ఆయన వచ్చారు వచ్చి, తన చిత్రానికి బహుమతి అందుకున్నారు—అలాగే సత్యజిత్‌రేగారు, తప్పనిసరిగా వచ్చి కుర్చీలో కూర్చున్నారు.

ఉత్సవంలో పాల్గొన్న చిత్రాల సంగతి సరేసరి. వాటిస్థాయి బాగా దిగజారి పోయింది. అరడజను 'ఫీచర్'చిత్రాలు, నలభై చిన్నవి చూపించారు ప్రపంచ చిత్రోత్సవంలో పాల్గొనడానికి వాటికెంత అర్హత వున్నదీ అనే విషయం విడిచి పెట్టెయ్యండి; అందులో ఏ వొక్కటీ చూడతగ్గ గొప్ప చిత్రం కాదు.

కార్య నిర్వాహకులు ఈ ఉత్సవాన్ని ఆడంబరంగా అట్టహాసంగా ఏర్పాటు చేయాలని ఉద్దేశపడ్డారు 58 దేశాలకి ఆహ్వానాలు పంపారు. 25 దేశాలు ఆ ఆహ్వానాన్ని గమనించనే లేదు! తక్కినవి నామకః తమకుతోచిన చిత్రాలను ఎన్నికచేసి పంపారు. అందుచేత వాటి స్థాయి మరీ పడిపోయింది

వాటిల్లోనుంచి ఉత్తమ చిత్రాన్ని ఎన్నికచేసి, దానికి స్వర్ణమయూరాన్ని బహూకరించాలి. అందుకు ఎనిమిదిదేశాల నుంచి తొమ్మిదిమంది న్యాయ నిర్ణేతలని ఏర్పాటుచేశారు. భారతదేశం తరఫున రాజకపూర్, ఆర్. కె. నారాయణ్ వ్యవహరించారు వారికి ఉత్తమ చిత్రాన్ని ఎన్నుకోవడం ఒకసమస్య అయిపోయింది. మొత్తం అరడజను చిత్రాల్లోనూ పోటీలో పాల్గొన్నవి మూడోవంతు మాత్రమే. బ్రిటన్ వారి 'ఇసడోరా' మంచి చిత్రం. కాని, అది పోటీలోలేదు! న్యాయ నిర్ణేతల దృష్టికి వచ్చిన చిత్రాలు: 'సులూహదవతా' (సిలోన్), 'ది ఓల్డ్ క్రాఫ్ట్స్‌మాన్ ఆఫ్‌ది జార్స్' (కొరియా), 'ది డామ్‌డ్' (ఇటలీ), 'స్టెయిర్‌కేస్' (అమెరికా) 'ఏ ఫన్నీ ఓల్డ్‌మాన్' (జెకోస్లొవేకియా), 'రెడ్ అండ్ గోల్డ్' (పోలండ్) భారతదేశం ఎంట్రీ 'భువన్ షోమ్' కూడా. ఇవన్నీ ఒకేస్థాయిలో వున్న చిత్రాలు. వున్నవాటిలో మేలయినవి అని కూడా చెప్పొచ్చు.

డామ్‌డ్

అందుచేత 'జూరీ'వారు ఇటలీకి చెందిన 'ది డామ్‌డ్' గొప్ప చిత్రం అనుకున్నారు విజ్ఞాన భవన్‌లో బహుమతి ప్రదానోత్సవం జరిగింది. సభలో రణగొణ ధ్వనులమధ్య రాజకపూర్ 'స్వర్ణమయూరం' కేటాయింపు విషయాన్ని వెల్లడి చేశారు (జూరీ సభ్యుల్లో కొందరు, 'డామ్‌డ్' చూసిన తర్వాతే టెలివిజన్‌లో మాట్లాడుతూ ఆ చిత్రం వుత్తమమైందిగా తాము అనుకోవడం లేదని అనడం ప్రజలకి తెలియక పోలేదు!)

ఈ చిత్రం యూరప్‌లోనే వివాదాత్మకమైందిగా తేలింది. లండన్‌లో తప్ప



'ది ఓల్డ్ క్రాఫ్ట్స్‌మాన్ ఆఫ్ ది జార్స్' (కొరియా)లో ఒక వన్నె వేశం.

మరెక్కడా దీనిని ప్రదర్శించడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు రాలేదు. హిట్లర్ కాలంలోని ఒక జర్మన్ కుటుంబం కథ ఇది. కుటుంబ సభ్యులమీద కథ నడుస్తుంది. వారిపై యుద్ధం ప్రభావము, అవినీతి, అధికారంలోని రాజకీయాలు మొదలైనవి ఇందులో ముఖ్యాంశాలు. వారికో చిన్న ఉక్కు ఫ్యాక్టరీ వుండేది. కుటుంబంలో వాళ్ళే దానిమీద అధికారంకోసం ఒకళ్ళనుమించి వొకళ్ళు ప్రాకులాడుతూ వుండేవాళ్ళు. చివరిగా, కుటుంబంలోని ముఖ్యవ్యక్తులు హిట్లర్ మనుషులచేతిలో చచ్చిపోతారు

ఇంతవరకు ఫరవాలేదు. భారతీయులని బాధించే విషయమొకటి ఇందులో వుంది. కన్నకొడుకే తల్లిని బలవంతం చెయ్యడం! ఆ తల్లి ఒక రాక్షసి లాంటిది. కొడుకుని ఎప్పుడూ నిర్లక్ష్యంగా చూస్తోంది. కొడుక్కి అదొక బందిఖానాలా కనిపించేది. అక్కడనుంచి విడివడేందుకు వేరే గత్యంతరంలేక, ఒకసారి తన ఆవేశాన్ని పట్టలేక ఆమెని బలవంతం చేసేస్తాడు! కొడుక్కి తల్లిని బలవంతం చెయ్యడానికి ఎలాంటి కారణాలు వున్నా, ఈ సన్నివేశం భారతీయులకి జుగుప్సాకరంగానే వుంటుంది. మొత్తంమీద ఈ చిత్రంలో నిజాయితీ వుంది. చెప్పదలచుకున్నది కొట్టినట్టు చెప్పిచూపించింది. హిట్లర్ దారుణచర్యలు చాలా భయంకరంగానూ, చెప్పతగ్గవిగానూ వున్నాయి ఈ చిత్రాన్ని విడిచిపెట్టడానికి వీల్లేదు. దాని గొప్పతనంతో ప్రమేయం లేకుండా బహుమతి ఇవ్వవలసిందే!



'ది డామ్డ్' (ఇటలీ)లో ఒక సన్నివేశం



'భువన్ షోమ్' (ఇండియా)లో ఒక సన్నివేశం

భువన్ షోమ్

ఇక్కడ ఎక్కువగా బాగున్నవని చెప్పుకునే చిత్రాల సంగతి చూద్దాం! అందులో 'భువన్ షోమ్' ఒకటి. ఈచిత్ర- మృణాల్‌సేన్‌కి మూడు సత్కారాల్ని చేకూర్చింది! భువన్‌షోమ్ అనే భూస్వామి కిరాతకం గురించిన కథ ఇది. చివరికి అతనికతనే పరివర్తన చెందుతాడు. అతని పరివర్తనకి ఒక అమాయకురాలైన పల్లెటూరిపిల్ల కారణమవుతుంది. ఈ అమ్మాయికి భర్త కాబోయే వాడు భువన్‌షోమ్ దగ్గర పనిచేస్తూ వుంటాడు. అతనికి సెలవు కావలసి వస్తుంది. భువన్ షోమ్ మంజూరు చెయ్యడు. అతనికి పెళ్లి విషయం తెలియదు. తెలిసిన తర్వాత సెలవు ఇచ్చేస్తాడు!

ఇందులో కథరూపేణా చూస్తే ఏం లేదు. మృణాల్‌సేన్ ఈ చిత్రాన్ని గుజరాత్‌లోని సౌరాష్ట్రంలో నిర్మించారు. 'ఫిల్మ్ ఫైనాన్స్ కార్పొరేషన్' సహాయపడింది. కథానాయకుడుగా ఉత్పలదత్ చాలా బాగా నటించాడు. ఉత్తమనటుడుగా అతన్ని నిర్ణయించాలని చాలమంది అభిప్రాయపడ్డారు. సుహాసినీములే సౌరాష్ట్ర పల్లెటూరి పిల్లగా చక్కని ప్రతిభ కనబరచినట్లు జూరీ పేర్కొన్నారు. భావనగర పరిసరాల ప్రకృతి రమణీయకత చిత్రాన్ని శోభాయమానం చేసింది.

అమెరికా వారి 'స్టైయిర్ కేస్' మగవాళ్ల ప్రేమ [హోమో సెక్స్యువల్] గురించినది. సమాజంలో సెక్సు పరిణామదశకి ఈ చిత్రం ఒక గీటురాయి. ఈ దురదృష్టవంతుల జీవితాల్ని ఈచిత్రం సోదాహరణం చేసింది. రెక్స్‌హారిసన్, రిచర్డ్ బర్టన్ ఇద్దరు ప్రేమికులుగా అద్భుతంగా నటించారు. ఇలాంటి చిత్రాలు పోటీకి అనుమతించ కూడదని నా భావం. చిత్రం ఎంత గొప్పగా వున్నప్పటికీ అమెరికాకే పరిమితమై వుంటే బాగుండేది. అక్కడ సగానికి సగం మంది ఇలాంటి సెక్స్ వ్యవహారాలు నడుపుతుంటారు. (రొనాల్డ్ సెగల్ చెప్పినదాన్నిబట్టి అక్కడ నూటికి నలుగురు మంది తప్పక 'హోమో' అయి వుంటారు. 46 మంది అటూ ఇటూ వుంటారట.] జూరీ మనసుల్లో ఇది బాగా పనిచేసి వుండొచ్చు. అందుకే ఈ చిత్రాన్ని గుర్తించలేదు. లేకపోతే హారిసన్, బర్టన్ ఎవరో ఒకరు ఉత్తమ నటుడుగా వచ్చి వుండేవారు.

సిలోన్ "గులు హదవత" [హృదయం వంటరితనం] మనసుకు హత్తుకుపోయే ప్రేమగాథ. దమయంతి అనే అమ్మాయి క్లాస్‌మేట్‌ని ప్రేమిస్తుంది. కాని అతన్ని పెళ్లి చేసుకోలేకపోతుంది. ఆ కుర్రాడు భగ్నప్రేమికుడై వ్యసనాలకు లోబడిపోతాడు. ఆ అమ్మాయికి తెలిసి అతన్ని వేడుకుని ఎవరినైనా పెళ్లి చేసుకుని సుఖపడమంటుంది. ఆమె సలహాను ఆమోదిస్తూ వుండగా చిత్రం ముగుస్తుంది.

ఆ అమ్మాయి అతన్ని ఎందుకు పెళ్లి చేసుకోకూడదు? చివర వరకూ ఇది సస్పెన్సు. తల్లిదండ్రులు ఆమెకు చిన్నప్పుడే ఒక సంబంధాన్ని నిశ్చయిస్తారు. తలిదండ్రుల ఆజ్ఞని శిరసావహిస్తుంది. ఇదీ కారణం. ఈ కథని పీరిస్ చక్కగా చిత్రీకరించారు. సిలోన్ ప్రకృతి సౌందర్యం చిత్రంలో ప్రతిబింబితమవుతుంది. కొన్ని కొన్ని సన్నివేశాలు అమోఘంగా వున్నాయి. అమ్మాయి అబ్బాయిచేత మాను పెట్టించుకోవాలను కుంటుంది. అబ్బాయి భయస్తుడు. పీరిస్ గారి హీరోయిన్ 'అపూర్ సంసార్' లోని షర్మిలాటాగోర్ అంతటి అందగత్తె. 'వేమ్మన్ లోని' షీలా అంతటి ముగ్ధ. 'ది గురు' లోని అపర్ణాసేన్ అంతటి విషాదముద్రని ఈమెలో చూస్తాం.

ఈ చిత్రానికి బహుమతి ఇవ్వక పోవడానికి కారణం ఒక్కటే కనిపిస్తుంది. 1965 లో మన దేశంలోనే ఆయనొక బహుమతి అందుకున్నారు.

కొరియా

కొరియన్ చిత్రం కూడా చాలా బాగుంది. ఇది ఒక కుమ్మరి వృద్ధుని కథ. అతని జీవితమంతా కుండల్ని చెయ్యడంతోనే సరిపోతుంది. అదే అతని ప్రపంచం, సర్వం. ఒక రోజు ప్రాణం లేకుండా వున్న ఒక మానవాకారాన్ని చూస్తాడు ఆమెకి శుశ్రూష చేస్తాడు. పెళ్లి చేసుకుంటాడు. కొడుకు పుడతాడు. జీవితం బాగా నడిచిపోతూ వుంటుంది.

ఆ వూరికి ఒక వ్యక్తి వస్తాడు ఉద్యోగం వెతు

[illegible]ంటూ. కుమ్మరి పెళ్ళిచేసుకున్న యువతి అతని ప్రేమికురాలే. ఆమె అతన్ని పూర్వమంచి పెళ్ళిచేసుకొమ్మని ప్రాధేయపడుతుంది. కాని ఆమె ఓడి పోతుంది. భర్తనీ బిడ్డనీ విడిచి అతనితో వెళ్ళి పోతుంది కుమ్మరి ఆత్మహత్య చేసుకుంటాడు. కొడుకు పెద్దవాడై తల్లిమీద ప్రతీకారం తీర్చు కోవాలనుకుంటాడు. కాని, కొడుకు కోసమే ఎదురు చూసే తల్లి అతని చేతుల్లోనే ప్రాణం విడుస్తుంది. ఇందులో కొరియా ప్రకృతి శోభని చక్కగా చూపించిన కెమెరామెన్‌ని మెచ్చుకు తీరాలి. కొరియా నుంచి మంచి చిత్రాలు రావచ్చుననడానికి ఇదొక ఉదాహరణ. కాని, సబ్ టైటిల్సూ, అందులో ఇంగ్లీషు భాష భయంకరంగా వున్నాయి. మొత్తం మీద ఇదొక జ్ఞాపకముంచుకోవలసిన చిత్రం.

బ్రిటన్ నుంచి నాల్గు చిత్రాలు వచ్చాయి. అన్నింటిలోకి 'ఇసడోర' మంచి చిత్రం. 1927లో చనిపోయిన నర్తకి ఇసడోరా డన్‌కన్ జీవితంమీద చిత్రీకరించిన చిత్రమిది. వెనిసా రెడ్‌గ్రేవ్ ముఖ్య పాత్రని పోషించింది. సగంవరకు ఆమె నటన అంత [illegible]ంగా లేదు. ఈ భాగమంతా నృత్యాలతోనే నిండిపోయింది. మిస్ రెడ్‌గ్రేవ్ చాలా సన్నం, వాజాకు మనిషి. ఆమె భుజాలు నగ్నంగా చూడాలంటే కొంచెం కష్టమే మరి! సగం తర్వాత ఆమె చాలా బాగా చేసింది. అందుకే ఈ సంవత్సర కేన్స్‌లో బహుమతి అందుకుని వుంటుంది. నిజానికి ఆమె ఈ వుత్సవాల్లో పాల్గొనవలసి వుంది. కాని ఏ కారణంచేతనో రాలేక పోయింది!

అమెరికా పంపించిన ఎంట్రీలో 'డాక్టర్ ఫాస్టస్' ఒకటి. ఇది క్రిస్టొఫర్ మార్లో నాటకం ఆధారంగా నిర్మించారు. మొదట, భార్యాభర్తలు ఎలిజబెత్ టేలర్, రిచర్డ్ బర్టన్ దీనిని ఆక్స్‌ఫర్డ్‌లో ప్రదర్శించారు. నాటకం యధాతథంగా రోమ్‌లో చిత్రీకరించారు. రిచర్డ్ బర్టన్ వాగ్ధాటి తప్పితే ఇందులో ప్రశంసించతగిన విశేషాలేవీ లేవు.

ఫ్రాన్సునుంచి వచ్చిన వాటిల్లో 'బెంజమిన్' ప్రత్యేకించి చెప్పతగిన చిత్రం. పోకిరీ పెద్దమనిషి దగ్గర విద్యనేర్చుకునే కుర్రాడి కథ ఇది. ఆ విద్య

...చలన చిత్రోత్సవం

ఎలాంటిదీ అంటే ముఖ్యంగా వ్యభిచారానికి సంబంధించింది. ఇలాంటి చిత్రంలో చాలమంది వనితలు, వారి అంగవిన్యాసాలూ అగుపడడం మామూలే! ఈ చిత్రాన్ని చూడ్డానికి ఎగబడిన జన సందోహం మూలంగా సినిమాహాలు అద్దాలు చిన్నాభిన్నమై పోయాయి!

రష్యావారి 'అన్నా కెరినినా' ఎంతో నిరుత్సాహాన్ని కలిగించింది. కథ టాల్‌స్టాయ్‌ది. సెట్టింగులు, మంచి ఫొటోగ్రఫీ అన్నీ వున్నాయి. కాని, కథానాయిక పాత్రకు తగినట్టు లేదు. అన్నా కెరినినా చాలా గొప్ప పాత్ర. ఆ పాత్రకి ఇందులో నటి చాలలేదు.

ఇక్కడ, ఈ చలన చిత్రోత్సవాన్ని ఏర్పాటు చేసిన విధాన్ని ముచ్చటించుకుందాం. అసలు ఇలాంటి చిత్రోత్సవాలు ఎందుకు? ఏర్పాటు చేసిన దేశంలోని చలన చిత్ర పరిశ్రమకి సంబంధించిన వ్యక్తులకి క్రియాత్మకంగాను, విజ్ఞానాత్మకంగాను కొంత లాభసాటిగా వుంటుందని. విదేశాల సాంకేతిక నిపుణుల్ని, నటీనటుల్ని తదితర ముఖ్యుల్ని కలుసుకుని తమ పరిశ్రమ అభివృద్ధికి యుక్తాధికంగా ఉపయోగపర్చుకుంటారని... కాని, ఈ ఉద్దేశ్యం పూర్తిగా విడిచి పెట్టేశారు. మన చిత్ర పరిశ్రమ ఏభై యేళ్ళనాటిది. 32 ఏళ్ళుగా చలన చిత్రోత్సవాల్లో మనం పాల్గొంటున్నాం. ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేసిన విధం చూస్తే మనం బొత్తిగా అనుభవ రహితులమనిపిస్తుంది. ప్రపంచంలో రెండవ స్థానం ఆక్రమించుకున్న పరిశ్రమగా గుర్తించబడిన మన దేశం ఇంత హాస్యాస్పదంగా వ్యవహరించవలసింది కాదు. మనకి ఈ రకం చలనచిత్రోత్సవాలు కనీసం రెండేళ్ళకయినా ఒకసారి కావాలి. కాని, వాటిని అధికారులు నిర్వహించ కూడదు. చలనచిత్ర పరిశ్రమలోని వ్యక్తులే ఈ వుత్సవాలని ఏర్పాటు చేయాలి.

—తిరుమల్ల వెంకటనారాయణ ●




'అఖండుడు'లో భారతి.

సినిమా

రెండు కుటుంబాల వింత ప్రవృత్తులు

దేశభక్తి ప్రపూరితమయిన కథాంశంతో గొప్పచిత్రమేటిస్తున్నవారి 'జై జవాన్'. దేశంకోసం ఏ త్యాగం చెయ్యాలికయినా సంసిద్ధమయిన ఒక కుటుంబం, దేశం ఏమయితే మనకేం, మనం బాగుంటేచాలు అని ఎంచిన మరో కుటుంబం—ఈ రెండు కుటుంబాల్లో తారసపడే వ్యక్తుల వింత ప్రవృత్తులు ఎలా వుండి, ఎట్టి పరిణామాలకు దారితీసెనో 'జై జవాన్' చిత్రం తెల్పుతుంది. యద్దనపూడి సులోచనా రాణి వ్రాసిన కథకు డి. వి. నరస రాజు మాటలను సమకూర్చగా పాటలను కొసరాజు, దాశరథి, నారాయణరెడ్డి వ్రాశారు. [illegible] రాజేశ్వరరావు



[illegible]

ఆత్మవిమర్శ అవసరం


ఇండియన్ మోషన్ పిక్చర్ ఎక్స్‌పోర్ట్ కార్పొరేషన్‌వారు ఇటీవల బొంబాయిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని శ్రీమతి గాంధీ నిర్మాతలంతా సంఘం పట్ల తమ బాధ్యతని సక్రమంగా నిర్వర్తించిన నాడు చలనచిత్ర జగత్తు యింకా ప్రకాశమానంగా ఉంటుందని అన్నారు. భారతీయ చిత్రాల స్థాయిని విమర్శిస్తూ అవి అవాస్తవికంగా ఉంటున్నాయని అన్నారు. నిర్మాతలు, నటీనటులు తాము నిర్దోషుల మవునా కాదా అన్న 'ఆత్మవిమర్శ' చేసుకోవాలన్నారు.

పెద్దఎత్తున జరుగుతున్న పన్నుల ఎగవేత, తారల ఆడంబర జీవితంపట్ల ప్రజలలో అసహనం ప్రబలి పోతున్నదనికూడా శ్రీమతి గాంధీ చెప్పారు. చిత్ర పరిశ్రమ 'స్వప్న జగత్తు' నించి మేల్కొని సంఘంపట్ల తన బాధ్యతని నిర్వర్తించాలని ఆమె అన్నారు.

—(ఓ. వి.)

సంగీతాన్ని కూర్చారు. ఛాయాగ్రహణాన్ని సెల్వరాజ్, ఆర్టును జి. వి. సుబ్బారావు, నృత్యాలను తంగప్ప, కూర్పును మణి నిర్వహించిన ఈ చిత్రానికి యోగానంద్ దర్శకుడు.


శ్రీదుక్కిపాటిమధుసూదనరావు నిర్మించిన ఈ చిత్రంలో నాగేశ్వరరావు ఆర్మీ ఆఫీసరుగా, దేశభక్తుడిగా ముఖ్యపాత్రను పోషించారు. ఇతర పాత్రల్లో గుమ్మడి, నాగభూషణం, పద్మనాభం, కృష్ణంరాజు, భానుప్రకాష్, భారతి, చంద్రకళ, మంజుల, సూర్యకాంతం, జి. వరలక్ష్మి కనిపిస్తారు. చిత్రంలోని అతి ప్రధానమయిన ఒకపాత్రను శిల్పి అనే ఆంగ్లో యిండియన్ అమ్మాయి నిర్వహించింది. ఈ చిత్రం నవయుగాద్వారా త్వరలో విడుదలవుతుంది.



'పచ్చని సంసారం'లో వాణిశ్రీ, కృష్ణ, గుమ్మడి.

శ్రీ కృష్ణుని అర్ధాంగి కావాలనుకున్న కన్యను కథానాయికగా ఊహించి రాసిన కావ్యం

'దుష్టశిక్షణ శిష్టరక్షణ' శ్రీమన్నారాయణుని లక్ష్యం. ఒక్కొక్క యుగంలో తారసిల్లే దుష్టశక్తులను శిక్షించడానికి శ్రీ మహావిష్ణువు ఒక్కొక్క అవతారాన్ని దాల్చినట్లు మన పురాణాలు చెపుతున్నాయి. దశావతారాల్లో శ్రీకృష్ణుడి అవతారం విచిత్రమయినది. సౌమ్యమయినది. కృష్ణుడి గూర్చి ఎన్నో కథలున్నాయి. ఆయన జీవితం సుకుమార శృంగారకేళీ విలాసానికే అంకితమా అనిపించే విధంగా ఆయన చర్యలు వెల్లడించాయి. నీలమేఘ శ్యాముని ఆరాధించి ఆయనకు అర్ధాంగి కావాలనుకున్న కన్యలు ఒక్కరా యిద్దరా? ఆ కన్యల కోవకు చెందినదే కథానాయిక. ఆమెను కథానాయికగా ఊహించి వ్రాసిన కమనీయ కావ్యమే ఎం. ఎస్. రెడ్డి నిర్మించనున్న 'శ్రీ కృష్ణవిజయం' చిత్రం.



'సంబరాల రాంబాబు'లో చలం, శారద.



'జై జవాన్'లో భారతి, నాగేశ్వరరావు.

సినిమా

కథలోని ప్రతిపాత్రా విశిష్టంగా మలచ బడింది.

కృష్ణుడిగా ఎన్. టి. రామారావు; వసుంధరగా జయలలిత, సత్యభామగా జమున, రుక్మిణిగా దేవిక, నారదుడిగా కాంతారావు, ప్రతినాయకునిగా ఎస్ వి. రంగారావు. నరకాసురునిగా సత్యనారాయణ, సాత్యకిగా రామకృష్ణ, కాలయమునిగా త్యాగరాజు, వసంతకునిగా అల్లు రామలింగయ్య యింతవరకు ఎన్నో

బద్దారు. అష్ట భార్యలుగా వెండి తెర ప్రముఖ నటీమణులను పెట్టదలచినట్లు, ఒక నృత్యాన్ని అఖిలభారత తార హేమ మాలినిచే చేయించాలనే వుద్దేశ్యం వున్నట్లు నిర్మాత వెల్లడించారు. ఈ రసమయ పౌరాణిక చిత్రానికి కామేశ్వర రావు నిర్దేశకత్వాన్ని, పింగళి సంభాషణ లని, పెండ్యాల సంగీత సారథ్యాన్ని, గోఖలే కళా విభాగాన్ని, సత్యనారాయణ ఛాయా గ్రహణాన్ని నిర్వహిస్తారని తెలి సింది.

అమ్మకి దూరమైనపాప

'అ' నుండి అమృత తుల్యమయిన 'అమ్మ' అనేపదం పుట్టింది. ప్రపంచంలో ఏ వస్తువుపైన ఎవ్వరికీ లేని 'ఆత్మీయత, గౌరవం, అభిమానం' అమ్మపై వుటుంది. అలాంటి స్వర్గ తుల్యమయిన అమ్మ అనురాగాన్ని అందు కునే అదృష్టం అందరికీ దొరకడం దుర్లభం. భగవంతుడు కొందరికి పుట్టగానే అమ్మలేకుండా చేస్తాడు. మరికొందరిని అమ్మనుండి దూరం చేసి తమాషా చూస్తాడు. అలా అమ్మకు దూరంచేసి తమాషాచూసిన జాబితాలో బేబిరాణికూడా ఒకర్తె. అందుకే అశుభం శుభం తెలియని అమాయకపు పసికందును ఆమె తల్లి నుండి దూరం చేసాడు. ఆ పాప 'అమ్మా అమ్మా' అని ఏడుస్తూ దారివెంటవస్తూ అటుయిటు పైకి క్రిందికి చూస్తూ వచ్చే సమయంలో గూటిలో వుంటిదానితో ముచ్చటలాడే గువ్వను చూస్తుంది. రోడ్డుకు ప్రక్కనవున్న వినాయకుడ్ని చూచి 'నీకుకూడా అమ్మ వుంది' మరి మా అమ్మ ఎక్కడ? అని మొరపెట్టు కుంది. పాపాయి మొరను భగవంతుడు ఆలకించాడా? వాళ్లఅమ్మను ఆమెకు చూపెట్టాడా? అన్న ప్రశ్నలకు సమాధానం నటివాసంతి నిర్మిస్తున్న 'భలే పాప' చిత్రం చెప్తుంది.

శ్రీ కల్పనాలయ బ్యానర్‌లో నిర్మింప బడుతున్న 'భలేపాప'కు వి. రామచంద్ర రావు దర్శకుడు; స్వామి ఛాయాగ్రాహ కుడు; కుమార్ కళాదర్శకుడు; సుదర్శనం సంగీత నిర్దేశకుడు. ఇప్పటికి నాలు రీళ్ల చిత్రం తయారయింది. శ్రీ ఫిలింప్

సినిమా డైరీ

● పి. ఎస్. ఆర్. పిక్చర్స్ "లక్ష్మీకటాక్షం" షూటింగు డిశంబరు 23 నుండి 31 వరకు వాహినిలో జరిగింది. ఎన్. టి. రామారావు, కె. ఆర్ విజయలు పాల్గొన్న పన్ని వేశాలను విఠలాచార్య చిత్రీకరించారు.


● ఉషశ్రీ పిక్చర్స్ "పసిడి మనసులు" వీనస్ స్టూడియోలో పదిరోజుల షూటింగును జరుపు కుంది. సుబ్రహ్మణ్యం దర్శకత్వంతో శోభన్‌బాబు, శారద, ఏడిద నాగేశ్వరరావు, పుష్పకుమారి పాల్గొన్నారు.

● "కథానాయిక మొల్ల" షూటింగు ప్రసాద్‌లో వారంరోజులు జరిగింది. పద్మనాభం నిర్దేశ కత్వంలో వాణిశ్రీ, గుమ్మడి, నాగభూషణం, గీతాంజలి, హేమలత, అల్లు రామలింగయ్య నటించారు.

● అనూరాధా ఆర్ట్సు పిక్చర్స్ నిర్మిసున్న క్రయిం చిత్రానికి "అనురాధ" అని పేరు పెట్టారు. డిశంబరు 14 నుండి 22 వరకు జరిగిన షెడ్యూలులో ఎస్వీరంగారావు, కృష్ణ, జి. వరలక్ష్మి, విజయనిర్మల పాల్గొన్నారు. ఎస్వీ ప్రభాకరరెడ్డి నిర్మిస్తున్న యీ చిత్రానికి పి. సి. రెడ్డి దర్శకుడు.

● భాస్కర్ పిక్చర్స్ నిర్మించిన "బందిపోటు భీమన్న" డిసెంబరు 25న విజయ కంబైన్స్ ద్వారా విడుదలయింది. మల్లికార్జునరావు దర్శకత్వం నిర్వహించిన యీ చిత్రానికి "చక్రం" తమిళ చిత్రం మాతృక.

● బాబూ మూవీస్ కంబైన్స్‌వారి "దర్పణ్" చిత్రానికి శ్రీ ఆదుర్తి దర్శకుడు. ఫిబ్రవరిలో, విడుదల కానున్న యీ చిత్రం యొక్క ఆంధ్ర హక్కులను [సర్కారు, రాయలసీమ జిల్లాలకు] శ్రీ నిమ్మగడ్డ వెంకటకృష్ణారావు ప్రభృతులు కలసి తీసికున్నారు



"తాళిబొట్టులో" విజయనిర్మల, కృష్ణ.

విడుదలచేసే ఈ చిత్రంలోని ప్రధాన పాత్రలను రంగారావు, హరనాథ్, పద్మనాభం, కృష్ణంరాజు, కె. వి. చలం, జ్యోతిలక్ష్మి, విజయలలిత మరియు జి. వరలక్ష్మి పోషిస్తున్నారు.

సినిమా

తండ్రి నిర్దోషి అని నిరూపించడానికి పూనుకున్న పిల్లలు

హీరో కృష్ణ సద్గుణుడు సన్మార్గుడు అని పేరు తెచ్చుకున్నాడు. ఆయన అర్ధాంగి విజయనిర్మల. వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె జననం. మంచివాడయిన కృష్ణపై హత్యానేరం మోపబడింది. కోర్టువారు కృష్ణకు జైలుశిక్ష విధించారు. తమ తండ్రికి హత్యకు సంబంధంలేదని తాతయ్య గుమ్మడిద్వారా తెలుసుకుని, పసిపిల్లలిద్దరూ తమ తండ్రి నిర్దోషి అని నిరూపించడానికి బయల్దేరారు. వాళ్లు ఎక్కడికి వెళ్లారు? ఏం చేసారు? 'మా నాన్న నిర్దోషి' అని నిరూపించారా? అనేది ప్రశ్నలకు మహాలక్ష్మి మూవీస్ వారి 'మా నాన్న నిర్దోషి' చిత్రం



'యమలోకపు గూఢచారి'లో కృష్ణకుమారి.

సమాధానమిస్తుంది. ఎస్ వి. ఎస్ రావ్ బ్రదర్స్ నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరిలో పూర్ణా పిక్చర్స్ద్వారా విడుదలవుతుంది.

'మా నాన్న నిర్దోషి' కథను టి. శారదాంబ వ్రాసింది. మాటలను పద్మరాజు వ్రాసారు. నందనరావు దర్శకత్వాన్ని, పెండ్యాల సంగీతాన్ని, స్వామి ఛాయాగ్రహణాన్ని, హనుమంతరావు ఎడిటింగును నిర్వహించిన ఈ చిత్రంలోని ముఖ్య పాత్రలను కృష్ణ, గుమ్మడి, నాగభూషణం రాజబాబు, విజయనిర్మల, విజయలలిత, రమాప్రభ, సూర్యకాంతం పోషించారు.

* * *



'చిట్టిచెల్లెలు'లో రామారావు, వాణిశ్రీ.

మీకు తెలుసా?

హాలీవుడ్‌లో 'జూలీ ఆండ్రూస్'కు వున్న డిమాండ్ మరెవ్వరికీ లేదట. అందరికన్నా ఎక్కువ డబ్బును తీసుకునేది కూడా ఆమేనట.

నటి షర్మిలాటాగూర్ ప్రస్తుతం క్రికెట్టు ఆటపై విపరీతమయిన మోజును పెంచుకున్నదట.

నటి మాలాసిన్హా, నటి వాణిశ్రీలు ఆప్తమిత్రులట.

నటి రుక్మిణి, నటి కె. ఆర్. విజయకు అమ్మమ్మగా (అవ్వ) ఒక తెలుగు చిత్రంలో నటిస్తుంది.

పదహారవ శతాబ్దంలో జాతి మత వర్గ భేదాలు నశించాలి. అనేడి నినాదాన్ని ఎలుగెత్తి చాటిన వనిత కథానాయిక మొల్ల. ఆమె ధైర్యానికి పెట్టింది పేరు. నిజానికి నిప్పు; భక్తికి మారుపేరు. ఈ కథను చిత్ర రూపంలో అశేష ఆంధ్రులకు చూపించే బాధ్యతను దర్శక నిర్మాత పద్మనాభం చేపట్టారు. శ్రీ పద్మనాభం నిర్దేశకత్వంలో భారీ ఎత్తున నిర్మించబడుతున్న ఈ చారిత్రాత్మక చిత్రంలో 'మొల్ల'గా వాణిశ్రీ, కేశన్నగా గుమ్మడి, రామాచారిగా నాగభూషణం, తిక్కన్నగా రాజబాబు, అవధానిగా అల్లు రామలింగయ్య, కృష్ణదేవరాయలుగా సత్యనారాయణ, రంగనాయకిగా గీతాంజలి, తెనాలి రామలింగడిగా పద్మనాభం నటిస్తున్నారు. ఇంటూరి కథకు బి. ఎల్. ఎన్. ఆచార్య మాటలను సమకూర్చారు. సంగీతాన్ని కోదండపాణి, ఛాయను సత్యనారాయణ, ఆర్టును అనంతరామ్, కూర్పును హరినారాయణ నిర్వహిస్తున్న ఈ చిత్రం అతి త్వరలో లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.

హైదరాబాదులో రామకృష్ణ థియేటర్ ప్రారంభోత్సవం

ప్రముఖ నటుడు శ్రీ ఎన్. టి. రామారావు హైదరాబాదులో నిర్మించిన రామకృష్ణ థియేటరుకు డిసెంబరు 18న ప్రారంభోత్సవం జరిగింది. డిసెంబరు 25 న ఉదయం 9 గంటలకు బి. ఆర్. చోప్రా నిర్మించిన 'ఇత్తెఫాక్' చిత్ర ప్రదర్శనతో థియేటరులో రెగ్యులర్ ఆటలు ప్రదర్శించబడగలవని శ్రీ రామారావు వెల్లడించారు. శ్రీ చోప్రాను శ్రీ రామారావుగారు స్వయంగా ఆహ్వానించడానికై డిసెంబరు 24 న హైదరాబాదుకు వెళ్ళారు.

కేంద్రప్రభుత్వం అవార్డులు

భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం విడుదలయ్యే చిత్రాల్లో వుత్తమంగా పరిగణించబడేవాటికి బహుమతులను యివ్వడం సాంప్రదాయం. ఈ యేడాది సత్యజిత్‌రాయ్ చిత్రానికి బంగారుపతకం, మళయాళ 'తులాభారం' చిత్రానికి రజిత పతకం నిర్ణయించబడ్డాయి. ప్రాంతీయ స్థాయిలో శ్రీ ఎన్. టి. రామారావు దర్శకత్వం నెరపి నిర్మించిన 'వరకట్నం' చిత్రానికి అవార్డు వచ్చింది. ఈ అవార్డు ఫంక్షన్ జనవరి 29న ఢిల్లీలో జరుగుతుందని తెలుస్తోంది.

అక్కినేని నాగేశ్వరరావు రజతోత్సవ సన్మానసభ

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు 25 సంవత్సరాలు నిండాయి. ఇపుడు 26 లోకి అడుగెట్టారు. ఈ 25 సంవత్సరాల్లో ఆయన సాధించిన విజయాలు, చేసిన సత్కార్యాలు చాలా వున్నాయి. నటుడిగా వున్నతుడై వ్యక్తిగా వుదారుడై ఆంధ్రప్రజల ఆదరాభిమానాన్ని విపరీతంగా చూరగొన్న నాగేశ్వరరావును ఘనంగా సన్మానించడానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయం. వీరి రజతోత్సవ సంరంభాన్ని ప్రసాద్ ఆర్టు పిక్చర్సు 'ఆదర్శ కుటుంబం' విడుదల ప్పుడు చెయ్యాలనుకున్నారు. కానీ తుఫాను బీభత్సంతో తల్లడిల్లిపోతున్న విషమ సమయంలో యిలాంటివి చెయ్యకూడదని భావించి, ఆ సన్మానానికి కేటాయించబడ్డ ద్రవ్యాన్ని తుఫాను బాధితులకిచ్చారు. ఆ తర్వాత తెలంగాణా వుద్యమం వుధృతంగా వుండింది. సత్కార్యం ఎక్కడ ఎప్పుడు చేసినా దానికి రాణింపు వస్తుంది. అందుకే నాగేశ్వరరావుగారి 'రజతోత్సవ సంరంభ సన్మాన సభను మద్రాసులోని అబట్స్‌బరీ భవనంలో జరపడానికి నిశ్చయించారు. జనవరి 26 న (రిపబ్లిక్‌డే) ఈ సన్మానం జరుగుతుందని తెలుస్తోంది.

—శ్రీనివాస్ ●

పుస్తకాలు

రెండు నవలలు

1. సిపాయి కూతురు.

శ్రీ కొవ్వలి లక్ష్మీనరసింహారావు రచన. 168 పేజీలు, వెల: రు. 2—00

ప్రచురణ: యం. శేషాచలం అండ్ కో., మద్రాసు సికింద్రాబాదు, మచిలీపట్నం.

కొవ్వలివారి నవల చారిత్రకం. చారిత్రకం అనగానే ఆధారాలు అడక్కండి. శాసనాలు చూపించమనకండి. అవన్నీ అవతలికి నెట్టి, అశేష జనసామాన్యానికి అత్యంత హితకరమైన ఈ చక్కటి జానపదగాథను చదవండి. సిపాయికూతురు పన్నా అనగానే చరిత్రలో మనం చదువుకున్న పన్నా, ఈమె ఒకటేనా అని సంశయం కూడదు. పన్నీరు లాంటి ఈ సిపాయికూతురు మనస్సు ఎలాంటిదో చదివి తెలుసుకోండి. సిపాయి కూతురిని ఒకరాజకుమారుడువలచాడంటే ఆశ్చర్యపడకండి. వీరులను మించిన వీరవనిత, శూరులను మించిన శూరబాల, శపథం పూనిన మంగమ్మ, దేశాన్ని గడగడలాడించి ఒక్క వూపు వూపిన సీతారామరాజు— వీళ్ళ గుణాలను పుణికి పుచ్చుకుని, మరొక్క ఆకు ఎకురావే చదివిందనిపించుకున్నది ఈ సిపాయికూతురు

జానపద సాహిత్యానికి జీవంపోసే పదజాలంతో, కంచుకల్యాణిలా టకటకమని దవుడు తీస్తుందీ చిన్నిపిల్ల. చిత్రసీమకె అనువయిన ఈ నవల ఈ విధంగా నయినా మనకు లభించటం మన అదృష్టం, ప్రకాశకులకు గొప్ప గౌరవం.

2. మఃఖితులు.

రచన: శ్రీ రంఘవేసోమరాజు 143 పేజీలు. వెల: రూ. 2—00.

కేమిలో షక్తి, కేమిలో పెరిగాడు భద్రం. పురుషులక్షణమంటారు కనక ఉద్యోగం చేశాడు. వూడిపోయె ఉద్యోగాన్ని పట్టుకు వూగిసలాడలేదు. ఇంకో ఉద్యోగం కోసం యత్నం చేయలేదు. ఎందుకని?— అతని లోకమే వేరు. ప్రకృతి, ప్రపంచం, హాపం, భావం, కుంచెలు, రంగులు— ఇవె అతని లోకం. అతనికి ఆకలి లేదు, దప్పిలేదు. మంచిలేదు, చెడ్డలేదు. ఎంతతోస్తె అంత. ఏది తోస్తె అది. కొందరు సన్నిహితులు అతన్ని 'హాస్యుల బ్రహ్మం'గా మాత్రం గుర్తించారు.

అప్పట్నుండి, భద్రం ఏవారీ! —

ప్రాప్యం అలని కీర్తికాంత వెలిసింది!! —

ఈ నవల చదువుతున్నంత సేపూ ఇది వచనమేనా?—అనిపిస్తుంది. కాదు కాదు, వచనంలాగా రాసిన కవిత కాబోలునని భ్రమ పుట్టిస్తుంది. అదీకాదు. అన్నింటితో కూర్చిన ఒక చిత్ర రచనామా అని భ్రాంతి కల్గిస్తుంది.

మూడుముళ్లూ (నవల)

రచన. శ్రీఅచ్యుతవల్లి, క్రౌన్ సైజు 215 పేజీలు, రు. 5—00 ప్రచురణ: నవజ్యోతి పబ్లికేషన్స్, ఎలూరురోడ్, విజయవాడ—2.

'ఇంకా భగవంతుడి దయరాలేదు, మా కోడలు పిల్లమీద. దాని కడుపున ఒక కాయకాస్తే చూసిపోవాలనుంది' అంటూ అత్తగారు ఇంటికి వచ్చిన ప్రతి బంధువుతోనూ చెబుతూవుంటే కామేశ్వరి గాజుకళ్ళతో వినేది. ఆ అవస్థలో ఆమె అచేతను రాలయ్యేది.

కారణం — ఆమెకింక అసలు పిల్లలు పుట్టరు. కానీ, ఈ సంగతి అత్తగారికేం తెలుసు?— అయినా సరే కామేశ్వరి విచారించలేదు. సంఘంలో పరువుగా బతకటం నేర్చుకుంది. డబ్బు విలువ తెలుసుకుంది. గవర్రాజుకి పాఠం చెప్పింది. చెల్లెలు సుభద్ర జీవితం నిలబెట్టింది. కామేశ్వరికిక కావలసింది ఏముంది?—

ఆడది, అందం, డబ్బు, దానవత్వం— వీటి మధ్య మానవుల స్వభావాలు ఎంత విచిత్ర పరిణామాలు పొందుతాయో చక్కగా నిరూపిస్తుందీ నవల. ఆడదాని మెడలో పడే 'మూడుముళ్ల' వెనుక ఇంతటి గాథ దాగి వుందా? అని మనల్ని ఆశ్చర్యపరుస్తుంది. పాత్రల స్వభావాలను తీర్చిదిద్దటంలో ఈ రచయిత్రి ఒక ప్రత్యేకతను అవలంభించారు.

లోగడ ఆంధ్రసచిత్రవారపత్రికను ఆదరించిన ఈ నవల పుస్తక రూపంలో రావటం హర్షించ తగి వుంది.

బారిష్టరుగారి బాతాఖానీ

రచన : శ్రీ మొక్కపాటి నరసింహశాస్త్రి. క్రౌన్ సైజు 192 పేజిలు. వెల: రు. 4.80 ప్రకాశకులు : మొక్కపాటివారు, పిఠాపురం, [తూర్పుగోదావరి జిల్లా.]

బారిష్టర్ పార్వతీశం 'అగ్సెంప్—వ్హెస్లెడ్ ప్రొఫెసర్' లాంటివాడు. మహా మేధావి. అతన్ని మించిన ఆకర్షణ అతని హాస్. అద్భుతమయిన హాస్యసంఘటనలతో కూడిన 'క్లాసిక్' బారిష్టరు జీవితం. అది ఆ లండన్ ప్రయాణంతోనే ఒక సమాప్తికి వచ్చేసింది, పరిపూర్ణత పొందింది. బాగా పండిన పండును ఇంకా ముగ్గేస్తే, ఎక్కువ చెడి కుళ్లిపోతుంది. పాళంచెడి వెగటెస్తుంది.

ఇప్పుడు పుస్తకంలో రచయిత పిన్ననాటి తమ మధురాను అనుభవాలను పందొమ్మిది శీర్షికలుగా ఉపన్యాస న్యాసాలను చిత్రించారు. 'పిక్విక్—పేపర్ల లాగా, సాక్షి జంఘాల శాస్త్రి లాగా దీనికో ఉదుగుడితో బాతాఖాని సంఘం. సంఘానికి, ముఖ్యుడు, బారిష్టరు. ప్రసంగించిన ఈ 19 విషయాంలో మెరుగు కోసం చేర్చిన టాపిక్కులు కొన్ని లేకపోలేదు— మంత్ర పుంగవుల తీరులు, ఆడవాళ్ల నేటి దుస్తుల ధారణలు, పేరు కోసం ఆరాటం, వంటివి. కాని, పాత చింతకాయ పచ్చడి హెచ్చు పాలుగా వుంది. అయితే— చదువరు లీ మాట అనుకోటానికి గోటివ్వకుండా, చివరని ఒక చిన్న 'తా.క.' చేర్చారు. దీనివల్ల ఒరిగేదేమీ లేదు.

బారిష్టరు కార్యశూరుడు కాని కబుర్రాయుడు కాదు. అటువంటి బారిష్టరుని బాతాఖానీలోకి లాగడం ఏం బాగాలేదు. ఈ 'బాతాఖానీ' గ్రంథాన్ని బారిష్టర్ ప్రవేయం లేకుండా ప్రచురిస్తే దాని విలువ ఏపాటి? అనే ప్రశ్న వేసుకుంటే—చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకున్నారన్న సామెత సార్థకమనిపించుకుంటుంది.

సమగ్రం, సంపూర్ణం అయిన 'బారిష్టరు పార్వతీశం— మొదటిభాగం అంతటితో నిలిచి పోవటమే దాని గొప్ప, అపురిత్యముప్ను. అదే ఒక బ్రహ్మాండమయిన జోక్. హాహాలంటే. బారిష్టరు జీవితాన్ని ఇంగ్లీషులోకి తెచ్చి, ఖండాంతర వ్యాప్తికి దోహదం చెయ్యటం శ్లాఘనీయమైన పని.

జగవీరపాండ్య కట్టబ్రహ్మన:

రచన : శ్రీ పులిచెర్ల సుబ్బారావు. క్రౌన్ ఆక్టో 100 పేజీలు. వెల: రు.2. ప్రతులకు రచయిత పేర 17 వ లైను, ఆరండల్పేట, గుంటూరు—2కి రాయాలి.

దక్షిణ భారతంలో స్వాతంత్ర్యవాయువులు ప్రచండంగా వీచే ప్రదేశం పాంచాలన్ కురిచ్చి. ఆ కురిచ్చి నేలినవారు తమిళనాడు స్వాతంత్ర్య సమర వీరులలో అగ్రగణ్యులు జగవీర పాండ్య కట్టబొమ్మ నాయకులు. ఈ వంశానికి మూలపురుషుడైన కట్టబొమ్మన్ 1100 లో ఆంధ్రదేశం నుండి వలస పోయి, కురిచ్చి కోటను కట్టాడు. ఆ వంశంలో 47 వ తరంవాడు కట్టబొమ్మ కరుత్తయ్య నాయకుడు— ఆంగ్లేయులను వీరోచితంగా ఎదిరించి 1799 లో ఉరి కంబానికి గురి అయిన మన కథానాయకుడు.

నాటికకు జీవమయిన సంభాషణల్లో బింకముంది, తగినంత పౌరుషముంది. కనుకనే నాటిక నడక సహజ సుందరంగా ఉంది. నాటికలో అత్యంత ప్రధానమయింది, ఆనాడు అధికారంలో వుంటున్న కుంఫిణీవారి సంపర్కం. అందువల్ల నాటికలో ఇంగ్లీషు మాటలు దొర్లక తప్పదు. అయినా, అవి ఎబ్బెట్టుగా తోచక, సంభాషణల్లో ఐక్యమైపోయాయి.

కాలక్రమాన అణగారిపోయి, విస్మృతిలో పడిపోయిన వీరగాథలను అప్పుడప్పుడు గుర్తుకు తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇందుకుగాను ఇటువంటి నాటికలను తరుచు ప్రదర్శించి ప్రబోధించడం పలు సాధనాలలో ఒకటి.

—శివకుమారి

అనుశీలన

సాహిత్యవిమర్శ. కర్త శ్రీ వడలి మందేశ్వరరావు, కవితాసమితి ప్రచురణ—31. క్రౌను 131పుటలు, వెల. 4 రూ. ప్రతులకు—సురుచి ప్రచురణలు, నవరుపేట. ఏలూరు—లేక బుక్ సెంటరు శాఖ, పట్నం—1.

పాశ్చాత్యసాహిత్య విమర్శ గ్రంథాల ప్రభావంతో మాతవ పక్కని రచించబడిన సాహిత్య పరిశీలన గ్రంథాలలో ఇది ఒకటి. రచయిత మొదట చెప్పిన రెండు మాటలే అయినా, వాటిలో పాఠకుడికీ, సాహిత్యలాక్షణికులైన ఆలంకారికులకీ, రచయితలకీ వ్యాదమున



పగటివేళ 8 సర్వీసులు,
రాత్రివేళ 7 సర్వీసులు

IATA

సంవత్సరాలు ప్రపంచ వైమానిక సహకారం.

ఎయిర్-ఇండియా

బి. ఒ. ఎ. సి. మరియు క్వాంటాస్‌వారి సౌజన్యంతో

[illegible] గట్టి హెచ్చరికలిచ్చారు. ముఖ్యంగా విమర్శకుడిని గురించినదే యీ పుస్తకం. విమర్శకుడికి భావుకతా, నిర్మమతా వుండాలని రచయిత చెప్పడం ఎంతో సబబుగా ఉన్నది.

ఇందులో 'చివరిమాట' కాక, మూడు ప్రకరణాలున్నాయి. మొదటిదానిలో విమర్శలోని కొన్ని విభాగాలు వివరించబడ్డాయి. విషయాన్ని బట్టి చూడగా——ఇది పాశ్చాత్య సాహిత్యసమీక్షా పద్ధతిని అనుసరించి నట్లు తోస్తున్నది.

రెండవ ప్రకరణం కవితో విమర్శకుడికి వుండే సంబంధం తెల్పబడింది. విమర్శకుడు సునిశితంగా పరిశీలించి కవి హృదయాన్ని చక్కగా స్పష్టపరిచేవాడుగా వుండాలంటూ 'ఆముక్తమాల్యద'లో మొదటనే వున్న గరుడస్తుతిని తీసుకుని ఎంతో ఉదాత్తంగా వివరించి, విమర్శకులకు మార్గం చూపారు. విమర్శకుడు కవిని వెన్నంటి వుండాలన్నారు.

మూడవ ప్రకరణంలో విమర్శకుడికి ఉండవలసిన లక్షణాలు చెప్పబడ్డాయి. ఆ లక్షణాలకు ఉదాహరణలను చూపితే ఇంకా ఉపయోగంగా ఉండేది.

కవి నిర్మించిన కావ్యానికీ, పాఠకుడికీ సంధానం చేకూర్చేవాడుగా విమర్శకుడుండాలని రచయిత చెప్పిన చివరిమాట అందరూ ఆమోదించవలసినది.

— అంగీరస

చితి చింత

[కవితా సంపుటి. శ్రీ వేగుంట మోహనప్రసాద్. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్. రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు. వెల: రు. 3.50]

తెలుగు వచన కవితా ప్రపంచంలో సరికొత్త ఊపుతో ప్రవేశించిన యువకవి కవితా సంపుటి యిది.

పలుచోట్ల ప్రశంసనీయమైన సంపుటిలో. అసామాన్యమైన మానసిక వేదనా, అతి సహజమైన పద్ధతి చేసిన ఘోష, గుండెలపై దెబ్బ కొట్టే భావాల్ని ఈ సంపుటిలో చూడవచ్చు.

భావవ్యక్తీకరణలో భాషలో అక్కడక్కడ విచిత్రత గోచరిస్తాయి. ఇవి ముందు ముందు పోవచ్చు.

కవి నిశిత దృష్టి, మానసిక సౌకుమార్యం పరిశీలించదగ్గవి.

భవిష్యత్వం ఈ కవి వల్ల కొంత ఎదురు చూడవచ్చు.

మెరుపుల మరకలు

[నవల: గోపీచంద్. నవజ్యోతి ప్రచురణలు. విజయవాడ—2. వెల: రు. 3.00].

స్త్రీని అర్థం చేసుకోటానికి పురుషుడు చేసే ప్రయత్నంలో ప్రకృతి పురుషుణ్ణి వెతుక్కోవటంతో పూర్తయింది నవల, ఇది ఒక అన్వేషణ.

తీగ బరువు మోయలేని కాండం లాగా స్త్రీ మహత్వం భరించలేని మగవాడు వొంగిపోతాడు. కొందరు పురుషుల ప్రవర్తన వింతగా వుంటుంది.

పుస్తకాలు

ఉషా రాణి లోకం దృష్టిలో వ్యభిచారిణి గానే పరిగణింపబడుతుంది. ఆమె మాత్రం అంగీకరించదు. ఆమె అంతర్యం నవగాహం.

చక్రవర్తి మగతనం మాటలా వున్నా మానసికంగా బలహీనుడు. రచయిత ఈ పాత్ర నిజంగా ఉన్నదే వుండవచ్చు.

రక్తమాంసాలతో ప్రకాశించేవి పాత్రలన్నీ.

కుంభాకారం ఉషారాణి ఆగ్రా నుంచి తిరిగి వస్తున్నప్పుడు లోపలో చిన్న హోటల్ గదిలోని చదవవలసిన ఘట్టం.

పుణ్యభూమి

[నవల. శ్రీ బలివాడ కాంతారావు. విమోచన ప్రచురణ. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్. వెల: రు. 3.00]

భారతదేశం పుణ్యభూమి.

ఎక్కడో పుట్టిన భారతీయుడు భారతదేశంలో ఏం చూడాలని కలలు కంటాడో చిత్రించే నవల పుణ్యభూమి.

పట్నణం పోలున్న తోట. పల్లె పట్టిన బాట పరికించి, చదువుకొన్న యువతి ప్రవర్తన, చదువు లేని స్త్రీ వర్తన, స్వతంత్ర భారతంలో ప్రాచీనత, మారని మానవుడి పాశవిక నైజం, బాగు పడలేక, బాగు చేయ నివ్వక శిథిలమవుతున్న వ్యవస్థ చిత్రించాలని రచయిత ప్రయత్నం.

స్వాతంత్ర్యానంతరం భారతదేశం పొందిన పురోగతి. అధోగతి బొమ్మ బొరుసులలా కనిపింపజేస్తుంది నవల.

యువకు ఉన్మేషించిన స్వప్నసుందరి స్వాతంత్ర్యమన్న.

మధ్యతరగతి మందహాసం

[కవితా సంపుటి. డా: సి. నారాయణరెడ్డి. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్. రాష్ట్రపతి రోడ్. సికింద్రాబాదు. వెల: రు. 3.50]

అనేక వచన కవితలు శ్రీ బాపు బొమ్మలతో అందంగా ముద్రింపబడ్డాయి.

నేటి వ్యవస్థపై కవి పొందిన అనుభూతికి ప్రతీకలు కవితలు. ప్రస్తుత రాజకీయరంగం నుంచి ఎండుగుల పారవశ్యం వరకు కవి స్పృశించిన వస్తువులివి, కవితలు.

మానవుడి అభ్యుదయంలో మైలురాళ్ళ వంటి సంఘటనలు, తత్కర్తలు అద్దంలో ప్రతిబింబాలలా అంది పుచ్చుకొన్నవీ కవితలు.

జీవితం మీద కవి వ్యాఖ్యానంతో తొంగి చూచిన క్రొత్త దృష్టికి కవితలు నిదర్శనాలు.

అందంగా శబ్దసుందరంగా భావసుందరంగా రసతుందిలంగా జాలువారే ఈ కవితలు చదువుకోవచ్చు.

— మనోరాణి

గాంధీ సాహిత్యం

గాంధీ సాహిత్య ప్రచురణాలయం. చిక్కడపల్లి, హైదరాబాదు—20 వారు గాంధీ జయంతి వుత్సవ సందర్భంగా గాంధీజీ మీద ప్రముఖ రచయితల తెలుగు అనువాదాలు ప్రచురించారు.

1. గాంధీ సందేశము— కె. సంతానం, వెల 1—25 పైసలు.
2. ఆధునిక ప్రపంచంలో గాంధీయ కార్య విధానం —ప్యారేలాల్ వెల 1—50 పైసలు.
3. దేవుడు గాంధీజీ—ఆశాదేవి ఆర్యనాయకం, వెల 90 పైసలు.
4. జాతి నిర్మాత గాంధీజీ— ప్యారేలాల్ వెల 1—60 పైసలు.
5. గాంధీతత్త్వం, గాంధీ దృక్పథం—కె. ఎం. మున్షి, వెల 80 పైసలు.
6. నీతిధర్మము—గాంధీజీ వెల 60 పైసలు.
7. సర్వదర్శి గాంధీ—ఆర్. ఆర్. దివాకర్, వెల రూపాయి.
8. బాపూజీ జీవితములోని కొన్ని సంఘటనలు—కాకా కాలేల్కర్, వెల మూడు రూపాయలు.
9. గాంధీ తత్త్వం—సి. రాజగోపాలాచారి, వెల 75 పైసలు.
10. నేనెరిగిన మహాత్మాగాంధీ—[illegible] గోపాలకృష్ణయ్య, వెల రెండు రూపాయలు.
11. శాంతినికేతన యాత్ర— ప్యారేలాల్, వెల 75 పైసలు.
12. కావ్యాంజలి—నాలుగు సంపుటాలుగా, రెండు సంపుటాలు. ఒక్కొక్కటి వెల ప్రతి ఏడు రూపాయలు. సాధారణ ప్రతి ఐదు రూపాయలు.

స్తుతిగీతములు

శ్రీ వావిలాల భక్తాంజనేయుని స్తుతిగీతములు. రచయితలు: శ్రీయుతులు కప్పె చిరంజీవి, [illegible] రాములు, శ్రీ భక్తాంజనేయ దేవస్థానము, ఖాదీ కార్యాలయం, వావిలాల కరీంనగర్ జిల్లా.

జ్వలితజ్వాల

నాటిక. రచన చింతపల్లి హనుమంతరావు. నాటక కళాపరిషత్‌లో ప్రథమ బహుమతి పొందింది. వెల 1—25 పైసలు. ఉదయ సాహితి పబ్లికేషన్స్, మహంతిపురం, విజయవాడ—1.

శ్రీ శతకంఠహనుమ స్తవం

రచయిత: శ్రీ కమసిరపు రామస్వామి మూర్తి. ప్రతులకు రచయిత పేర—ఇంజనీరింగ్ డిపార్టుమెంటు, హిందూస్థాన్ షిప్‌యార్డ్స్, గాంధీగ్రామ్, విశాఖపట్టణం—5.

ఏది ధర్మం? ఏది న్యాయం?

నాటకం. రచయిత శ్రీ జి. యస్. సత్యబాబు. వెల మూడు రూపాయలు. శ్రీ సత్యసాయి బాబా పేపర్ సేల్సు అండ్ పబ్లిషర్స్, స్టేషన్ రోడ్, తెనాలి—2.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


చలం సమర్పించు శ్రీ రమణ చిత్ర వారి
సంబరాల రాంబాబు
దర్శకత్వం: జి.వి.ఆర్. శేషగిరిరావు
నిర్మాత: టి. మోహన్ రావు
శ్రీ ఫిలిమ్స్
Kalaniketan